నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
బుధవారం నవంబర్ 13, 2024

దొంగల బీభత్సం

5తులాల బంగారం, రూ.5వేల నగదు అపహరణ



నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామంలో సోమవారం రాత్రి పొన్నం రాము అనే వ్యక్తి ఇంట్లో దొంగలు చొరబడి నానా బీభత్సం చేశారు. బీరువాను పగలగొట్టి అందులోని 5తులాల బంగారం, రూ.4వేలు నగదు ఎత్తుకెళ్లినట్లు బాధితుడి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఘటనపై విచారణ చేపట్టారు. రాత్రి సమయంలో కుటుంబ సభ్యులు ఇంట్లో ఉండగానే కిటికీల్లోంచి దూరి దొంగతనం చేయడం ఆసక్తికరంగా మారింది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు క్లూస్ టీంతో విచారణ చేపట్టారు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల ప్రచార కార్యదర్శిగా అర్షం కుమార్



నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పర్వతగిరి మండలం ప్రచార కార్యదర్శిగా పట్టణ కేంద్రానికి చెందిన అర్షం కుమార్‌ను నియమిస్తున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన అర్షం కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ మ్యానిఫెస్టో పెట్టిన విధంగా ప్రతి ఒక్క ఉద్యమకారున్ని గుర్తించాలన్నారు. 250గజాల భూమిని ప్రతి ఒక్క ఉద్యమకారునికి ఇస్తూ ప్రతినెల ఉద్యమకారులకు గౌరవ వేతనం చెల్లించాలని, ఉద్యమకారులకు ఉచిత బస్సు అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. మండల ప్రచార కార్యదర్శిగా అవకాశం ఇచ్చినందుకు రాష్ట్ర కమిటీ చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ రాష్ట్ర కమిటీ నాయకులు సాంబారావు , రాజాలు, యాదగిరి, జిల్లా కమిటీ మండల టఫ్ అధ్యక్షులు చల్లో వెంకన్న, కోశాధికారి గరుగు రాజు, సభ్యులకు గఫార్, కత్తుల శ్రీనివాస్, నాగరాజు, అబ్రపూరి రాంబాబు, చీమల సాంబరాజు కుమారస్వామి యాలాద్రి తదితరులకు ధన్యవాదాలు తెలిపారు.

పోగొట్టుకున్న పర్సు అప్పగింత



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని దౌలత్‌నగర్ గ్రామ పరిధిలోని సీతమన్ తండాకు చెందిన మాలోత్ వనిత మంగళ వారం మనీ పర్సు పొడగొట్టుకుంది. ఆ పర్సు దౌలత్‌నగర్ గ్రామానికి చెందిన బందెల వెంకన్న కిరాణ షాప్ దగ్గర కత్తుల ఐలయ్యకు దొరకగా ఆ పర్సు మాలోత్ వనితది అని తెలియగా వెంటనే వనితకు ఫోన్ చేసి తిరిగి అప్పజెప్పారు. పర్సులో రూ.లు4500 ఉన్నాయని చెప్పారు. దీంతో పర్సు అప్పగించిన ఐలయ్యను షాపు యజమాని వెంకన్న, గ్రామస్తులు అభినందించారు.

ఉచిత చేప పిల్లలు పంపిణీ



నవతెలంగాణ-పర్వతగిరి

మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఫిషరీస్ ఫీల్డ్ అధికారి హరీష్ అన్నారు. మండల కేంద్రంలోని పెద్ద చెరువు రిజర్వాయర్‌లో మంగళవారం 85 వేల చేప పిల్లలను చెరువులోకి వదిలారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ మత్స్యకారులకు ప్రభుత్వం ఉచిత చేప పిల్లలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అవకాశాన్ని మత్స్యకారులు సభ్యులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సదానంద, యశ్వంత్ మాజీ ఉపసర్పంచ్ రంగు జనార్ధన్‌గౌడ్, కాంగ్రెస్ అధ్యక్షుడు రామచందర్,సీనియర్ నాయకులు సునీల్‌రావు, గంగాధర్‌రావు, కంటెం సుధాకర్, కొండ వెంకటేశ్వర్లు, నీరటి వెంకటేశ్వర్లు, రావుల రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థికి ఎంబీబీఎస్ చదువు కోసం ఆర్థికసాయం



నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మండల కేంద్రంలో మహాఆది సేవాసమితి ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్ సీనపల్లి విజయ్ కుమార్, విక్రమ్ కుమార్ సౌజన్యంతో ఎంబిబిఎస్ విద్యార్థిని చదువు కోసం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రాయపర్తి మండలం బురన్‌పల్లి గ్రామానికి చెందిన బలే రమ్యకు టీఆర్ఆర్ మెడికల్ కాలేజీ హైదరాబాద్‌లో ఫ్రీ సీట్ రావడంతో దాతల సాయం కోసం ఎదురు చూస్తోంది.ఈ తరుణంలో రమ్యకు మహా ఆది సేవ సమితి అండగా నిలిచింది. నిరుపేద కుటుంబంలో పుట్టి ఉన్నత శిఖరాలను ఆదిరోహించాలనే పట్టుదల కలిగిన ప్రతి దళిత కుటుంబానికి మహా ఆది సేవాసమితి అండగా ఉంటుందని మహా ఆది సేవ సమితి నిర్వాహకులు డాక్టర్ విజయ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సీనపల్లి విక్రమ్ కుమార్, సీనియర్ జోగుల కుమారస్వామి, నరేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

ఇసుక అక్రమ రవాణా చేస్తున్న లారీ సీజ్



నవతెలంగాణ-నల్లబెల్లి

ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న లారీని మంగళ వారం ఉదయం పోలీసులు మండలంలోని రుద్రగూడెంలో పట్టుకున్నారు. మండలంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ ఏ రవీందర్, సిబ్బంది పీ వేణు, కే రమేష్‌కు ఇసుకను రేగొండ నుండి నర్సంపేటకు తరలిస్తున్న లారీ కనబడగా లారీని ఆపి డ్రైవర్‌ను ప్రశ్నించగా ఒడితల గ్రామానికి చెందిన డ్రైవర్ దేవరకొండ సందీప్ అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్నట్టు ఒప్పుకున్నారు. దీంతో లారీ డ్రైవర్‌తో పాటు ఓనర్ అంకం రాజేందర్‌పై కేసు నమోదు చేసి లారీని సీజ్ చేసినట్టు ఎస్సై ప్రశాంత్‌బాబు తెలిపారు.

ఐదు క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

అక్రమంగా నిల్వచేసిన గుట్కా తంబాకు పట్టివేత

ఇద్దరిపై కేసు నమోదు



నవతెలంగాణ-నెక్కొండ

వరంగల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు, నెక్కొండ పోలీసులు సంయుక్తంగా పక్కా సమాచారం మేరకు అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యం ఐదు క్వింటాల్లను స్వాధీనం చేసుకుని ఓ వ్యక్తిపై కేసు నమోదు చేశారు. మండలంలోని ధర్మతండాలో బాధవత్ రవి అక్రమంగా నిలువచేసిన ఐదు క్వింటాళ్ల బియ్యం స్వాధీనపరుచుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. బియ్యం విలువ అందాజా రూ.12500 ఉంటుందన్నారు.నెక్కొండ పోలీసులకు నమ్మదగిన సమాచారం మేరకు అక్రమంగా గుట్కా నిలువలను స్వాధీన పరుచుకుని ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.నెక్కొండలోని కర్నాటి వెంకటేశ్వర్లు అక్రమంగా నిలువచేసిన గుట్కా, తంబాకు ను స్వాధీన పరుచుకుని ఆ వ్యక్తి పై కేసు నమోదు చేశామన్నారు. గుట్కా, తంబాకు విలువ రూ.10,207 ఉంటుందన్నారు.

సర్వేలో వివరాలు పక్కాగా నమోదు చేయాలి

నవతెలంగాణ-నెక్కొండ

ఇంటింటా చేపడుతున్న సర్వేలో కుటుంబ సభ్యుల వివరాలను పూర్తి సమాచారంతో నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్త వహించాలని జిల్లా నోడల్ అధికారి, జెడ్పి సిఈఓ రామ్ రెడ్డి ఎన్యూమరేటర్లకు సూచించారు. మంగళవారం మండలంలోని అమీన్ పేట, అప్పలరావుపేట, వెంకటాపురం, తోపనపల్లి గ్రామాల్లోని సర్వేని సిపిఓ గోవిందరాజు, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ లతో కలిసి జెడ్పి సీఈవో, జిల్లా నోడల్ అధికారి పరిశీలించి పలు సూచనలు చేశారు.ప్రతి ఇంటిని సర్వే చేసి పూర్తి సమాచారంతో ఫారాలను పూర్తి చేయాలన్నారు.

సీసీఐ కొనుగోళ్లలో ఇబ్బందులు లేకుండా చూడాలి



నవతెలంగాణ-నెక్కొండ

రైతులు సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద పత్తి విక్రయించే రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సిసిఐ, జిన్నింగ్ మిల్లు యాజమాన్యం బాధ్యత వహించాలని నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో చిన్మాయ్ దేవి ట్రేడర్స్(దుర్గ కాటన్ ఇండస్ట్రీస్)లో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ చైర్మన్ హరీష్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఏమైనా సమస్యలు తలెత్తితే రైతులు మార్కెట్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో సీసీఐ అధికారి సుషీల్, మార్కెట్ డైరెక్టర్స్ దొడ్డ విజయ్, నర్సింహస్వామి, మార్కెట్ కార్యదర్శి కష్ణమీనస్‌రావు, మండల వ్యవసాయ అధికారి నాగరాజు, ఎస్సై మహేందర్, మార్కెట్ సిబ్బంది, జిన్నింగ్ మిల్ యాజమాన్యం జితేందర్ రెడ్డి పాల్గొన్నారు.

సర్వేతో ఏం లాభం

క్రిమిలేయర్ అమలు చేయనుందా..?

క్రిమిలేయర్ అమలు చేయనుందా..?

ఈ సర్వేలో ఉపాధి అవకాశాలు, విద్యావకాశాలపై సేకరిస్తున్న సమాచారాన్ని బట్టి రాష్ట్ర ప్రభుత్వం క్రిమిలేయర్‌ను తెరపైకి తీసుకువచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయని పలువురు ఉద్యోగులు, విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. మీ ఇంట్లో కుటుంబ సభ్యులు ఉద్యోగాన్ని రిజర్వేషన్ పొందారా ? ఏదైనా విద్యాసంస్థలో రిజర్వేషన్‌పై సీటును పొందారా ? అని ప్రశ్నలుండడం పట్ల సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

టీచర్లపై కర్ర పెత్తనం

సమయం స్వల్పం.. ఒత్తిడిలో ఎన్యుమరేటర్లు



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేపై క్షేత్రస్థాయిలో ప్రజలు పెదవి విరుస్తున్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేసి ఏం చేసింది..? వీళ్ల సర్వే చేసి ఏం చేస్తారు ? అని సర్వే చేస్తున్న అధికారులు, సిబ్బందిని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ సర్వేలో ఒక్కో మండలంలో ఒక్కో పరిస్థితి కనిపిస్తుంది. 8పేజీలలో 75 ప్రశ్నలతో కూడిన సర్వే బుక్‌లెట్‌ను పూర్తి చేయడానికి కనీసం 45నిమిషాల నుండి 1గంట సమయం పడుతుండడంతో టీచర్లు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పాఠశాలల్లో పాఠాలు చెప్పి భోజన విరామం అనంతరం సర్వే చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించడంతో ఎంత త్వరితగతిన సర్వే చేసినా రోజుకు 5కుటుంబాలకు మించి చేయలేకపోతున్నారు. దీంతో సర్వే చేస్తున్న సిబ్బంది అసహనానికి గురవుతున్న పరిస్థితి వుంది. ఆదివారం సైతం సర్వే చేయాలని అధికారులు ఒత్తిడి తీసుకురావడమే కాకుండా డీఈఓలు, ఇతర అధికారులు వివిధ మండలాల్లో సర్వే బృందాలను సందర్శించి సర్వే చేయని సిబ్బందికి షోకాజ్‌లు, మెమొలు జారీ చేయడం విమర్శలకు తావిచ్చింది. వరంగల్ నగరంలో పలు డివిజన్లలో వరంగల్ డిఇఓ జ్ఞానేశ్వర్ క్షేత్రస్థాయిలో ఆదివారం పర్యటించి సర్వే విధులను నిర్వహించని వారిపై చర్యలకు ఉపక్రమించడం పట్ల నిరసన వ్యక్తమవుతుంది. సమగ్ర కుటుంబసర్వేపై పూర్తిస్థాయిలో ప్రజలకు, సర్వే సిబ్బందికి అవగాహన కల్పించకుండానే సర్వే ప్రారంభించడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

సమయం స్వల్పం..

సమగ్ర కుటుంబసర్వేను గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చాలా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించి ఒకటి రెండ్రోజుల్లో సర్వేను పూర్తి చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం సర్వేపై లోతైన ప్రచారం చేయకుండానే ఆకస్మికంగా సర్వేకు దిగడంతో ప్రజల్లో స్పందన ఆశించినస్థాయిలో లేదు. పైపెచ్చు గతంలో కేసీఆర్ సర్వే చేసి ఏం ఒరుగపెట్టిండు.. ఇప్పుడు రేవంత్‌రెడ్డి సర్వే చేయించి ఏం ఒరుగపెడుతడు.. అని గ్రామస్తులు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. నవంబర్ 2వ తేదీన సమగ్ర కుటుంబ సర్వేను ప్రారంభించి స్టిక్కరింగ్ చేసిన సిబ్బంది సర్వేను ఈనెల 21వ తేదీన పూర్తి చేయాల్సి వుంది. 75 ప్రశ్నలను పూరించడానికి అత్యధికంగా 1 గంటల సమయం పడుతుండడంతో సకాలంలో సర్వే పూర్తయ్యే అవకాశం కనిపించడం లేదు. దీంతో సర్వేను పూర్తి చేయడానికి ఈనెల 30వ తేదీ వరకు పొడిగించే అవకాశం లేకపోలేదు.

టీచర్లపై కర్ర పెత్తనం..

సమగ్ర కుటుంబసర్వేలో టీచర్లను తీవ్ర ఒత్తిడి తీసుకువచ్చేలా అధికారులు వ్యవహరించడం పట్ల టీచర్లలో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతుంది. వేలేరు మండలంలో కమ్మరిపేటలో పంచాయతీ సిబ్బందికి కేవలం 6ఇండ్లనే సర్వేకు కేటాయించిన అధికారులు టీచర్లకు మాత్రం అదే గ్రామంలో ఒక్కో టీచర్‌కు 150ఇండ్లను కేటాయించడం ఏమిటి ? అని ప్రశ్నిస్తున్నారు.

ప్రభుత్వం పథకాల వినియోగంపై..

ప్రభుత్వ సంక్షేమ పథకాలను గతంలో వినియోగించుకున్నారా ? ప్రస్తుత పథకాలలో ఏమేం పథకాలను వినియోగించుకుంటున్నారనే అంశాలపై సైతం ప్రశ్నలున్నాయి. అదేవిధంగా ఆదాయ పన్ను చెల్లిస్తున్నారా ? ఆస్తులు ఎంత ? అప్పులు ఎన్ని.. ? దేని కోసం అప్పులు చేశారు ? వంటి అనేక ప్రశ్నలు ఈ సర్వేలో వున్నాయి. అదే విధంగా ప్లాట్లు, వ్యవసాయ భూములపై సైతం సమగ్ర సమాచారం సేకరించేలా ప్రశ్నలున్నాయి. ప్రజల దృష్టి మళ్లించేందుకే సర్వే చేస్తున్నారని ప్రచారం జరుగుతుంది.

సమయం చాలక ఇబ్బందులు..

టీచర్లు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి నుండి సాయంత్రం 5గంటల వరకు 4గంటలు సర్వే చేస్తే కేవలం 5ఇండ్లను మాత్రమే పూర్తి చేయగలుగుతున్నారు. ఇదిలావుంటే మధ్యాహ్నం తరువాత ఇండ్లను సందర్శిస్తే పనులకు వెళ్తుండడంతో కుటుంబసభ్యులు ఎవరూ అందుబాటులో వుండడం లేదు. ఒక్కో టీచర్‌కు రోజుకు 5 ఇండ్ల చొప్పున 9 రోజుల్లో కేవలం 45 ఇండ్లను మాత్రమే పూర్తి చేసే అవకాశముంది. క్షేత్రస్థాయిలో ఈ పరిస్థితిని పరిశీలిస్తే 30 రోజులు సర్వే చేస్తేనే 150 కుటుంబాలను పూర్తి చేసే అవకాశం కనిపిస్తుంది.

సమాచారం ఇవ్వకపోవడంతో..

గ్రామాల్లో ప్రజలకు సర్వే సిబ్బంది ఏ రోజు ఏయే ఇండ్లకు సర్వేకు వస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో సిబ్బంది వెళ్లినప్పుడు కుటుంబ యజమాని, సభ్యులుండడం లేదు. దీంతో సమయం వృధా అవుతుంది. తొలుత ప్రతి ఇంటికి స్టిక్కర్ వేసిన సందర్భంలోనే ఆ ఇంటిని ఏ తేదీన సందర్శిస్తారో రాస్తే ఆ కుటుంబసభ్యులు ఆ రోజు అందుబాటులో వుండేవారని, ఇందుకు భిన్నంగా చేస్తుండడంతో సర్వేలో తీవ్ర జాప్యం జరుగుతుంది. ఈ సమస్యలను సత్వరమే అధికారులు పరిష్కరించాలని సర్వే సిబ్బంది, ప్రజలు కోరుతున్నారు.

లక్ష్మీపురం మార్కెట్‌ను మోడల్‌గా తీర్చిదిద్దుతాం

- రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ నగరంలోని లక్ష్మీపురం కూరగాయల మార్కెట్ ను మోడల్ మార్కెట్ గా తీర్చి దిద్దుతామని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. మంగళవారం బల్దియ మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యలతో కలిసి మంత్రి కొండా సురేఖ లక్ష్మీపురంలోని కూరగాయల మార్కెట్‌ను సందర్శించి వ్యాపారులు, క్రయ, విక్రయదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అర్హులైన నిరుపేదలను ఆదుకోవాలని ఉద్దేశంతో మోడల్ మార్కెట్‌కు శంకుస్థాపనచేసి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు అధికారంలో ఉన్న నాయకుల ప్రాబల్యంతో అనర్హులు బినామీ పేర్లతో దుకాణాలు కేటాయించుకొని విక్రయదారుల నుండి దండాలు కొనసాగించారని అన్నారు. దుకాణాల కేటాయింపులో అవకతవకాలు జరిగాయని అర్హులకు అన్యాయం జరిగిందని దుకాణాల కేటాయింపులో జరిగిన అవగాతవకలుపై విచారణ జరిపించి నిజమైన అర్హులకు మాత్రమే పారదర్శకంగా దుకాణాలు కేటాయించాలే తగిన చర్యలు తీసుకోవాలనికలెక్టర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజిరెడ్డి, మార్కెటింగ్ శాఖ కార్యదర్శి నిర్మల, రెవెన్యూ మార్కెటింగ్ జి డబ్ల్యూ ఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్యాలు పెంచుకోవాలి : డీఐఈఓ

ఆన్‌జాబ్ ట్రైనింగ్ సెంటర్ల పర్యవేక్షణ



నవతెలంగాణ-వరంగల్

ఆన్ జాబ్ ట్రైనింగ్‌తో విద్యార్థులు ఆయా గ్రూపుల్లో వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని వరంగల్ జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ అన్నారు. ఆన్ జాబ్ ట్రైనింగ్‌లో భాగంగా విద్యార్థులు ఒక వైపు రోజూ కళాశాల చదువుతో పాటు పలు శిక్షణా సంస్థల్లో వృత్తి నైపుణ్యం పెంచుకోవడానికి ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు రెండు నెలల పాటు ఒకేషనల్ విద్యార్థులు కృషి చేయాలన్నారు. మంగళ వారం నర్సంపేట పట్టణంలోని ఎస్.ఆర్ ఒకేషనల్ కళాశాల, భద్రకాళి ఒకేషనల్ కళాశాల విద్యార్థుల శిక్షణా కేంద్రాలను సందర్శించారు. పలు ఆసుపత్రులు, ఓజేటీ కేంద్రాల్లో ఒకేషనల్ విద్యార్థుల హాజరు అభ్యసన పద్ధతులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులకు పలు సూచనలిచ్చారు. ఒకేషనల్ విద్యార్థులకు ఆన్ జాబ్ ట్రైనింగ్ తప్పనిసరి అని, విద్యార్థుల్లో పాఠ్యాంశాలతో పాటు వృత్తి నైపుణ్యం, సమస్య పరిష్కారం, కమ్యూనికేషన్ తదితర వివరాలను ప్రతీ విద్యార్థి డైరీ రూపంలో నమోదు చేసుకోవాలని అన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు ఓజేటీ శిక్షణలో తప్పక 90శాతం కలిగి ఉండేలా సంబంధిత అధ్యాపకులు తగు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఈ పర్యవేక్షణలో కళాశాల ప్రిన్సిపాళ్లు సనత్, మనోహర్, కార్యాలయ సిబ్బంది శేఖర్, కొలంబో పాల్గొన్నారు.

ఎన్ఏఎస్ పరీక్షకు సంసిద్ధంగా ఉంచాలి

జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఎం.సజన్ తేజ్



నవతెలంగాణ-పర్వతగిరి

ఎన్ఏఎస్ పరీక్షకు విద్యార్థులను సంసిద్ధంగా ఉంచాలని జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఎం.సజన్ తేజ్ సూచించారు. పర్వతగిరి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, మోడల్ స్కూల్‌ను మంగళవారం వరంగల్ జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఎం. సజన్ తేజ సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల బోధనను పరిశీలించి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఆయన ఉపాధ్యాయులతో మాట్లాడుతూ 3,6,9వ తరగతి విద్యార్థులకు నిర్వహించబడే (నేషనల్ అచీవ్మెంట్ టెస్ట్) మీద ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. డిసెంబర్‌లో నిర్వ హించ బోయే ఎన్ఏఎస్ పరీక్షకు విద్యార్థులను సంసిద్ధం చేసి ఫలితాల్లో వరంగల్ జిల్లాను అగ్ర స్థానంలో నిలిపేందుకు కషి చేయాలని అన్నారు. పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల ద్వారా చదువులో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారిని పరీక్షలకు సంసిద్ధులను చేయాలని అన్నారు. తరచూ గైరాజరయ్యే విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలకు క్రమం తప్పకుండా వచ్చేలా చూడాలని సూచించారు.

చెన్నారావుపేట : పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఉండ్రాతి సుజన్‌తేజ అన్నారు. మంగళవారం మండలం లోని మోడల్ స్కూల్, కె.జి.బి.వి.పాఠశాలను ఆయన సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల రిజిస్టర్స్, టీచర్ డైరీలు,విద్యార్థుల హాజరు రిజిస్టర్‌లను పరిశీలించారు.కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ మెట్టుపల్లి జ్యోతి,స్పెషల్ ఆఫీసర్ ఎం. జ్యోతి, ఉపాధ్యాయులు జ్యోతి, పల్లవి, సంధ్యారాణి, దేవిక, తేజస్విని,స్వప్న సుజాత,కవిత తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధి అందరి బాధ్యత

- ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి



నవతెలంగాణ-రాయపర్తి

గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి అందరి బాధ్యత అని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొండాపురం ప్రైమరీ పాఠశాలలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు, షూస్, టై, బెల్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో వసతులు కల్పించాలనేదే లక్ష్యం అని తెలిపారు. విద్యార్థులకు చేసే సహాయం చిన్నదైనా అత్యంత సంతప్తిని ఇస్తుందన్నారు. స్థానిక నాయకులు సైతం పాఠశాలల అభివద్ధికి, విద్యార్థుల వసతులు కల్పించేందుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునవత్ నర్సింహ నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, బిసి సెల్ మండల అధ్యక్షుడు చెవ్వ కాశి నాథం, ఎస్టీ సెల్ అధ్యక్షుడు జాజు నాయక్, సమాజీ సర్పంచ్ కొదటి దయాకర్‌రావు, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ కాలువ కబ్జాపై విచారణ



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని ఎస్సారెస్పీ డిబిఎం 484ఆర్ ఉపకాల్వను స్థానిక తహశీల్దార్ టి. వెంకటస్వామి మంగళ వారం పరిశీలించారు. పర్వతగిరి నుంచి కల్లెడ వరకు కాల్వ కబ్జాకు గురైందని కొందరు గ్రామస్తులు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేయడంతో మంగళవారం విచారణ చేపట్టారు. విచారణ సందర్భంగా కాలువ కబ్జాకు గురైనట్టు వెల్లడైందని, రెండు రోజుల్లో విచారణ నివేదికను ఉన్నతాధికారులకు అందించనున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ భారతి, కస్నా నాయక్, సర్వేయర్లు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి పైపులైన్‌కు మరమ్మతులు



నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి పట్టణ కేంద్రంలోని కుమ్మరి బజార్ బొడ్రాయి ఏరియాలో కంటెం ఏకాంతం ఇంటి ఏరియాలో కొద్ది రోజులుగా తాగునీటి సరఫరా పైపులలో చెట్ల ఏర్లు పెరిగి నీటి సరఫరాకు అంతరాయం కలగడంతో మంగళవారం తాగునీటి పైపులకు మరమ్మత్తులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, స్పెషల్ ఆఫీసర్ మాలోతు శంకర్ నాయక్, పంచాయతీ కార్యదర్శి రఘు, కారోబార్ కరుణాకర్, వెంకన్న, రవి, ప్రభాకర్, జి పి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంత్రి 'కొండా'నుకల్సిన ఏసీ జోనా



నవతెలంగాణ-వరంగల్

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ అడిషనల్ కమిషనర్‌గా నియమితులైన ఈసంపల్లి జోన్హా మంగళవారం అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖను ఓసిటీలోని క్యాంప్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి, మొక్కను అందించారు. ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్‌కు మంత్రి సురేఖ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యాచరణ మేరకు జీడబ్ల్యుఎంసీ ప్రాంతాల పురోగతికి చిత్తశుద్ధితో కృషి చేయాలని నూతన అడిషనల్ కమిషనర్‌కు మంత్రి సూచించారు.

నల్ల బ్యాడ్జీలతో రెవెన్యూ అధికారుల నిరసన

నవతెలంగాణ-నెక్కొండ

వికారాబాద్ జిల్లాలో సోమ వారం కలెక్టర్, తాసిల్దార్, రెవెన్యూ సిబ్బందిపై జరిగిన దాడిని ఖండిస్తూ నెక్కొండలో రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం అధికారులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. తాసిల్దార్ తహసిల్దార్ రాజ్ కుమార్, డిప్యూటీ తాసిల్దార్ రవి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ హంస నరేందర్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్లు రాజేష్, కాశీం, రమేష్, దుండి మధుకర్, వీరన్న, సుధాకర్ నిరసనలో పాల్గొన్నారు.

చెన్నారావుపేట : నల్ల బ్యాడ్జీలు ధరించి రెవెన్యూ ఉద్యోగులు నిరసనను తెలిపారు. విధి నిర్వహణలో వున్న వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్,కొడంగల్ డెవలప్ మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, తహశీల్దార్ ల పై జరిగిన దాడికి నిరసనగా తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో తహశీల్దార్ ఫణి కుమార్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి రెవెన్యూ ఉద్యోగులు నిరసనను వ్యక్తం చేశారు. కార్య క్రమంలో సీనియర్ సహాయకులు కొండమల్ల రవి, మండల గిర్దావర్ మహమ్మద్ రషీద్, అదనపు గిర్దావర్ భూక్య మమత, జూనియర్ సహాయకులు పాల్గొన్నారు.

నేడు కాళోజీ సోదరుల యాది సభ

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

కాళోజీ సోదరుల యాది సభను బుధవారం సాయంత్రం కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ అంపశయ్య నవీన్ అధ్యక్షతన హన్మకొండలోని వాగ్దేవి డిగ్రీ అండ్ పిజి కళాశాల సెమినార్ హాల్‌లో నిర్వహించనున్నట్లు కాళోజీ ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నాగిళ్ళ రామశాస్త్రి, వీఆర్ విద్యార్థి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కాళోజీ నారాయణరావు స్మారక పురస్కారం సుప్రసిద్ధదారు శిల్పి మర్రి గోపాల్‌రెడ్డికి, కాళోజీ రామేశ్వరరావు స్మారక పురస్కారం ప్రముఖ ఉర్దూ కవి, పాత్రికేయులు జనాబ్ వహిద్ గుల్షన్‌కు ప్రదానం చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. ఇదే రోజు ఉదయం నక్కలగుట్టలోని కాళోజీ విగ్రహం వద్ద కాళోజీ సోదరులకు నివాళి ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహ్మద్ బహదూర్ అలీ, డాక్టర్ నాళేశ్వరం శంకరం, ఎన్.వి.ఎన్ చారి, పొట్లపల్లి శ్రీనివాసరావు, పందిళ్ల అశోక్‌కుమార్, సిరాజుద్దీన్, డాక్టర్ ఆగపాటి రాజకుమార్ పాల్గొంటారని తెలిపారు.

సింగపురం ఇందిర జన్మదిన వేడుక

నవతెలంగాణ-వేలేరు



మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద మంగళవారం వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్ ఆయన తల్లితండ్రుల జ్ఞాపకార్థం డప్పు కళాకారులకు 20 డప్పులను అందచేసారు. అనంతరం స్థూపం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వ హించి స్టేషన్‌ఘనపూర్ ఇంచార్జ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్ల పంపిణీ చేశారు. బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్కిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, జుర్రు సంపత్, కారం శ్రీనివాస్‌రెడ్డి, జోడుముంతల సంపత్, ఆయా గ్రామాల అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కళాకారులు పాల్గొన్నారు.

శ్మశానవాటికలో స్వచ్ఛభారత్

నవతెలంగాణ-శాయంపేట



మండల కేంద్రంలోని శ్మశాన వాటికలో మంగళవారం పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ మల్టీపర్పస్ సిబ్బందితో పిచ్చి మొక్కలను, ముళ్లపొదలను తొలగించి స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టారు. శ్మశాన వాటిక ప్రాంగణంలో పిచ్చి మొక్కలు పెరగడం, ప్లాస్టిక్ గ్లాసులు, బాటిల్స్, మద్యం సీసాలు పడవేసి ఉండడంతో వాటిని సిబ్బందితో తొలగించారు. చెత్తాచెదారాన్ని కాల్చివేశారు. గ్రామస్తులు కూడా శ్మశానవాటిక పరిశుభ్రంగా ఉండడానికి సహకరించాలని, ప్లాస్టిక్ గ్లాసులు, మద్యం సీసాలు వేయవద్దని కార్యదర్శికోరారు. ఈ కార్యక్రమంలో విలేజ్ హెల్పర్ యాకయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

సమగ్ర సర్వే పకడ్బందీగా నిర్వహించాలి


నవతెలంగాణ-శాయంపేట



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన సర్వేను ఏన్యుమరేటర్లు పకడ్బందీగా చేపట్టాలని ఎంపీడీవో ఫణీచంద్ర, ఎంపీఓ రంజిత్ కుమార్ ఎంపీఎస్ఓ ప్రమోద్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని 24గ్రామాల్లో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను మంగళవారం మండలాధికారులు సందర్శించి సర్వే తీరును పరిశీలించారు. నింపిన ఫారాలను జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ పాల్గొన్నారు.

16న విదేశీ ఉద్యోగాలకు ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్

నవతెలంగాణ-సుబేదారి



తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్కామ్) ద్వారా జిల్లాలో నైపుణ్యం కలిగిన ప్రొఫెషనల్స్, యువ వర్కర్ల ఉద్యోగాల భర్తీకి ఈ నెల 16న ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం. మల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు 18నుంచి 45ఏండ్ల లోపు ఉండి, ఎస్సెస్సీ, ఇంటర్మీడియట్, ఐటీఐ, ఏదైనా డిగ్రీ, జీఎన్ఎం, నర్సింగ్ వంటి అర్హతలతో పాటు సంబంధిత పని అనుభవం ఉండాలని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఎల్కతుర్తిలోని రైతు వేదిక, ముల్కనూర్ రైతు వేదికలో హాజరై ఎన్‌రోల్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. 99487 62077, 79979 73323 నంబర్లో సంప్రదించాలని కోరారు.

బీసీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన రాజేష్ ఖన్నా

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



తెలంగాణ బీసీ కమిషన్ కార్యా లయంలో ఛైర్మన్‌ను తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా మంగళవారం మర్యాద పుర్వకంగా కలిసి గంగపుత్రులను ఎంబీసీల జాబితాలో చేర్చాలని వినతిపత్రం అందించారు. అనంతరం తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్‌ఖన్నా గంగపుత్ర మాట్లాడుతూ గత ప్రభుత్వం 36బీసీ కులాలను ఎంబీసీ జాబితాలో చేర్చుతూ ఉత్తర్వులు జారీ చేసిందని, సాంప్రదాయ మత్స్యకార గంగపుత్రులు కేవలం చేపల వేటే కుల వృత్తిగా జీవనం సాగిస్తూ పేదరికంలో ఉండి విద్య రాజకీయ ఆర్థిక సామజిక రంగలలో అత్యంత వెనుకబడి ఉన్నారన్నారు.

నేడు కేయూకు నేషనల్ ఎస్టీ కమిషన్ మెంబర్ రాక

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాకతీయ విశ్వ విద్యాలయంలో బుధవారం జరిగే కార్యక్రమంలో నేషనల్ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ పాల్గొంటారని కాకతీయ యూనివర్సిటీ గిరిజన విద్యార్థి సంఘం నేత వెంకట్‌నాయక్ తెలిపారు.కాకతీయ యూనివర్సిటీలో గిరిజన విద్యార్థులకు, అధ్యాపకులకు జరుగుతున్న అన్యాయం, నష్టాలపై, సమస్యలపై మెమోరాండాలను సమర్పించాలని సూచించారు. మొట్టమొదటిసారి కాకతీయ విశ్వవిద్యాలయానికి విచ్చేస్తున్న నేషనల్ ఎస్టీ కమిషన్ మెంబర్‌కు ఘన స్వాగతం పలికి సన్మానించాలని కోరారు. కార్యక్రమంలో వెంకట్ దేవేందర్‌నాయక్, రమేష్ నాయక్, సుమన్,సతీష్, రఘు, అశోక్, నరేష్, పవన్, నవీన్, చరణ్ రఘురాం పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ అక్రమాలపై విచారణ

నవతెలంగాణ-హసన్ పర్తి

హసన్‌పర్తి మండలం అనంతసాగర్ గ్రామ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్‌పై గత నెలలో ప్రజావాణిలో గ్రామస్తులు చేసిన ఫిర్యాదుపై మంగళవారం అధికారులు విచారణ చేపట్టారు. గత నెల 28న ప్రజావాణిలో ఫీల్డ్‌అసిస్టెంట్ అక్రమాలకు పాల్పడుతున్నాడని కూలీలు జాబ్ కార్డు అడిగితే అసభ్యంగా దుర్భాషలాడుతున్నాడని, సామాజిక ఆడిట్ సందర్భంగా ఎలాంటి చాటింపు లేకుండా గుర్తుచప్పుడు కాకుండా గ్రామ సభ నిర్వహించారని, గ్రామ సభలో అధికారులు తప్ప గ్రామస్తులు లేరని ఆడిట్లో అవినీతి జరిగిందని బట్టబయలైంది అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా విచారణ అధికారి డిఆర్డిఎ ఎంపీడీ శ్రీనివాస్ అనంతసాగర్ గ్రామపంచాయతీలో తనిఖీ నిర్వహించగా చనిపోయిన వారి పేరు మీద, ఉపాధి పనికిరాని వారి పేరున డబ్బులు చెల్లింపులు జరిగాయని విచారణలో తేలడంతో ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, ఏపీవో విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులు పాల్గొన్నారు.

వచ్చే నెల 22న ఐడియల్ హై స్కూల్ 50వార్షికోత్సవం

మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



డిసెంబర్ 22వ తేదీన జరిగే ఐడియల్ హై స్కూల్ 50వ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొనాలని కోరుతూ మంగళవారం వరంగల్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోమలక్ష్మి ఆధ్వర్యంలో మంత్రి క్యాంప్ కార్యాల యంలో తెలంగాణ రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ ధర్మదాయ శాఖల మంత్రి కొండా సురేఖ-మురళీధర్ రావును కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సయ్యద్ సర్ఫారాజ్ ఉద్దీన్, ప్రెసిడెంట్ సయ్యద్ సుజావుద్దీన్ ఫెరోజ్, ఉపాధ్యాయులు మామిడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఉన్నతీకరణ పనులు పూర్తి చేయాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

నవతెలంగాణ-సుబేదారి



అంగన్‌వాడీ ఉన్నతీకరణ పనులు అంగన్ వాడీల్లోని పెయింటింగ్, ఎలక్ట్రికల్, తాగునీరు, టాయిలెట్స్ సంబంధించిన పనులు త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంగన్‌వాడీల అభివృద్ధి పనులపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. అంగన్వాడీల పేర్లు రాసిన బోర్డులు బాగా కనిపించేట్టు ఏర్పాటు చేయాలని, టాయిలెట్స్ పిల్లలకు సౌకర్యవంతంగా ఉండేటట్లు ఏర్పాటు చేయాలన్నారు. అంగన్వాడీలకు మంజూరు చేసిన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టి పూర్తి చేయాలని సూచించారు. మంజూరైన పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని అన్నారు. అంగన్వాడీలకు ఉన్నతీకరణ పనులను గురించి అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఈ నెలాఖరులోగా పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డీడబ్ల్యుఓ జయంతి, పంచాయతీరాజ్ ఈఈ శంకరయ్య, టీజీ డబ్ల్యూ ఐడీసీడీఈ నరేందర్‌రెడ్డి, అంగన్వాడి సూపర్వైజర్లు, ఏఈలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నేడు దిశ కమిటీ సమావేశం

హనుమకొండ జిల్లా అభివద్ధి సహకార, మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో జరగనుందని కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. పార్లమెంట్ సభ్యులు, వరంగల్ భారత ప్రభుత్వ గ్రామీణాభివద్ధి మంత్రిత్వ శాఖ న్యూఢిల్లీ మార్గదర్శకాల ప్రకారం జిల్లా అభివద్ధి సహకార, మానిటరింగ్ కమిటీ దిశ సమావేశం నేటి ఉదయం 11.30లకు హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించబడుతుందని, కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనుల ప్రగతి నివేదికలను ఈ సమావేశంలో సమీక్షించనున్నారు.

అధికారులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

ఉద్యోగ సంఘాల జేఏసీ డిమాండ్

నవతెలంగాణ-సుబేదారి



విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డిపై దాడిని నిరసిస్తూ మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో ఉద్యోగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా టీఎన్‌జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ రైతుల ముసుగులో కొంత మంది పక్కాప్రణాళికతో చేసిన సంఘటనగా పేర్కొంటూ అత్యంత పాశవికంగా కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డిపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. ఈ కార్యరకమంలో జిల్లా అధికారుల సంఘం అధ్యక్షులు ఆకవరపు శ్రీనివాస కుమార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం బాధ్యులు మురళీధర్‌రెడ్డి, ట్రెస బాధ్యులు భాస్కర్, డిఆర్ఓ గణేష్, కలెక్టరేట్ ఏఓ గౌరీ శంకర్, టీఎస్‌జీవోస్ కార్యదర్శి బైరి సోమయ్య అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, కేంద్ర సంఘం నేతలు శ్యామ్ సుందర్, రామునాయక్, సారంగపాణి, మోయిజ్, లక్ష్మీప్రసాద్, గెజిటెడ్ అధికారుల సంఘం నేతలు మురళీధర్ రెడ్డి,డాక్టర్ ప్రవీణ్,అన్వర్, శ్రీనివాస్‌రెడ్డి, నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం నేతలు దాస్య నాయక్,రాజు, పెన్షనర్ల సంఘం నేతలు శంకర్, నారాయణచారి, ఉద్యోగ సంఘాల నేతలు రాజమౌళి, సురేష్, అశోక్, రాజీవ్, అనూప్, ప్రణయ్, శ్రీనివాస్, యమున, పావని, శ్రీలత, రాజమణి, రజిత, నాగరాణి, స్వాతి పాల్గొన్నారు.

ఐనవోలు : కొడంగల్‌లో వికారాబాద్ జిల్లా లగచెర్ల గ్రామంలో కలెక్టర్ ప్రతీక జైన్, స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, తహశీల్దారుపై జరిగిన దాడికి నిరసనగా మంగళవారం ఐనవోలు తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో తహశీల్దార్ కే.విక్రమ్ కుమార్ ఆధ్వర్యంలో బోజన విరామ సమయములో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సంఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ కే. అనిల్ కుమార్, మండల గిర్దావర్ ఆర్.రాణి, అదనపు గిర్దావర్ ఎం. మల్లయ్య, జూనియర్ సహాయకులు, బి. రమేష్, ఎండీ. మొహినొద్దీన్, జె.విజయ, బి. జయశ్రీ, ఎం. సాంబరాజు, ధరణి ఆపరేటర్, ఎం. సత్య పాల్గొన్నారు.

కమలాపూర్ : వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్‌లపై లెగిశెర్ల గ్రామస్తులు దాడి చేయడాన్ని జనతాదళ్ (సెక్యులర్) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి తీవ్రంగా ఖండించారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన వెంట మారముల కిరణ్ కుమార్, బీసీ సీనియర్ నాయకులు సంధ్యేల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబ సభ్యున్ని నమోదు చేయాలి

జిల్లా ప్రణాళిక అధికారి సత్యనారాయణరెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూరు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వేను అధికారులు ఖచ్చితమైన సమాచారం సేకరించి సర్వే నిర్వహించాలని హన్మకొండ జిల్లా ప్రణాళిక అధికారి బి సత్య నారాయణరెడ్డి సూచించారు. మంగళవారం ఆత్మకూరు మండలం నీరుకుళ్ల గ్రామంలోని సర్వే జరుగుతున్న తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఎన్యుమరేటర్లకు తగు సూచనలు చేశారు. ప్రతి కుటుంబంలోని ప్రతి సభ్యున్ని విధిగా నమోదు చేయాలని సూచించారు. ప్రజలకు అర్థం కాని ప్రశ్నోత్తరాలను వివరంగా వివరిస్తూ వారి ద్వారా సమాధానాలు సేకరించి సర్వే నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం శ్రీనివాస్‌రెడ్డి, సూపర్వైజర్ వసంతరాం, పంచాయతీ సెక్రెటరీ జితేందర్, ఎనిమరేటర్ అనురాధ పాల్గొన్నారు.

హసన్‌పర్తి : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రతి కుటుంబ వివరాలు తీసుకొని పొందు పర్చాలని హసన్‌పర్తి ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్ అన్నారు. హసన్‌పర్తి మండలం అనంతసాగర్‌లో మంగళవారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ తీరును ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. మండలంలో ప్రతి గ్రామంలో ఈ నెల 6 నుండి 8 వరకు ఇంటింటికి వెళ్లి స్టిక్కరింగ్ వేయడం పూర్తి కావడంతో రెండో దశ కుటుంబ సర్వే ఊపందుకుంది.కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి అనురాధ,ఏపిఓ విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

జాతీయస్థాయి క్రీడల్లో ఏకశిల ఆణిముత్యాలు

నవతెలంగాణ-ఐనవోలు



మండలంలోని ఖమ్మం హైవేలో గల ఏకశిల సీబీఎస్ఈ అండ్ స్టేట్ స్కూల్స్ విద్యార్థులు జాతీయ, రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన వివిధ పోటీలలో పాల్గొని విజయం సాధించారు. ఈ సందర్భంగా ఏకశిల విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి విజేతలను అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు విద్యార్థుల ఆల్ రౌండ్ డెవలప్మెంట్ లక్ష్యంగా ఏకశిల విద్యా సంస్థలు పని చేస్తున్నాయని తెలిపారు. అనంతరం స్టేట్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు నిర్వహించిన ఫుట్‌బాల్, హ్యాండ్‌బాల్, హాకీ, బేస్‌బాల్, బాల్ బ్యాడ్మింటన్, కరాటే, రెజ్లింగ్ క్రీడా విభాగాలలో రాష్ట్ర స్థాయిలో పాల్గొన్న, విజయం సాధించిన విద్యార్థులను గౌరు తిరుపతిరెడ్డి చేతుల మీదుగా జ్ఞాపికలతో పాటు సర్టిఫికెట్లతో సన్మానించారు. నెట్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఒలింపిక్ అసోషియేషన్, మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్, స్పోర్ట్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నెట్ బాల్ క్రీడలో జాతీయ స్థాయిలో ఎంపికైన 9వ. తరగతికి చెందిన జి. నాగరాజుని మెమొంటో, సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎండీ బాబా, వైస్ ప్రిన్సిపాల్ కూనూరు రవికిరణ్, స్టాఫ్ ఇన్ చార్జీలు, పి.ఇ.టి.లు నర్సయ్య, నరేశ్, రవీందర్, మనోజ్, రాజేష్, రజినీకర్, ప్రేమ్, సుభాష్, కళ్యాణి, రజిత, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



హెడ్‌కానిస్టేబుల్, కానిస్టేబుల్‌కు అతి ఉత్కృష్ట సేవా పతకం

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

పోలీస్ శాఖలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు కేంద్ర ప్రభుత్వం అందజేసే అతి ఉత్కృష్ట సేవా పతకానికి కేయూసి పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పని చేస్తున్న మల్లారెడ్డితో పాటు హనుమకొండ పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కే. మహేష్‌లు ఎంపికయ్యారు. అతి ఉత్కృష్ట సేవా పతకానికి ఎంపికైన మల్లారెడ్డి దామెర మండలం కొగిలివాయి గ్రామానికి చెందిన వారు కాగా, 1990లో పోలీస్ కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలో చేరి గూడూరు, కొత్తగూడ, సంగెం, సుబేదారి పోలీస్‌స్టేషన్‌లో పని చేయడం పోలీస్, జిల్లా అధికారుల నుండి పలు రివార్డులు, ప్రశంస పత్రాలతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం నుండి సేవ, ఉత్తమ సేవా పతకాలను మల్లారెడ్డి అందుకున్నాడు. హనుమకొండ జిల్లా, ఉప్పల్ కమలాపూర్ ప్రాంతానికి చెందిన మహేష్ 1996లో కానిస్టేబుల్‌గా పోలీస్‌శాఖలో చేరి సిసిఎస్, మిల్స్‌కాలనీ, జనగామ పోలీస్‌స్టేషన్‌లో విధులు సమర్థవంతంగా నిర్వహించి పోలీస్ అధికారుల నుండి రివార్డులతో పాటు జిల్లా కలెక్టర్ నుండి ప్రశంస పత్రాలను అందుకున్నాడు. ఈ పతకానికి ఎంపికైన మల్లారెడ్డి,మహేష్‌లను కమిషనర్ అంబర్‌కిషోర్‌ఝా అభినందించారు.

కరాటే పోటీల్లో పొన్న యశ్వంత్ ప్రతిభ

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

హనుమకొండ జిల్లా కేంద్రంలోని నయీంనగర్‌కు చెందిన పొన్న యశ్వంత్ కరాటే ప్రపంచ కప్ పోటీలల్లో బం గారు పతకాన్ని సాధించారు. ఆగస్టు నెలలో హను మకొండ ఇండోర్ స్టేడియంలో జరిగిన కరాటే పోటీల్లో గెలుపొంది ప్రపంచ కప్పు పోటీలకు ఎంపికై



ఇటీవల గోవాలోని మపుసా వేదికగా స్పోర్ట్స్ క్లబ్ ఇండోర్ స్టేడియంలో జరిగిన 24వ ఎఫ్ ఎస్ కె ఎ ప్రపంచ కప్ కరాటే ఛాంపియన్‌షిప్- 2024లో యశ్వంత్ తన ప్రతిభ కనబరిచారు. ప్రపంచ వ్యాప్తిగా 36 దేశాల నుండి క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొనగా యశ్వంత్ కరాటే కుముటె ఈవెంట్‌లో బంగారు పతకం, కటా ఈవెంట్‌లో రజత పతకాలను సాధించి తన సత్తాను చాటారు. అండర్-14 బాలుర మైనస్40 వెయిట్ కేటగిరిలో ఆఫ్ఘనిస్తాన్ జట్టుతో జరిగిన ఫైనల్ రౌండ్‌లో విజయం సాధించి విజేతగా నిలిచాడు. యశ్వంత్ సాధించిన విజయాల పట్ల తల్లిదండ్రులు పొన్న రజిత-రాకేష్, శిక్షకుడు భరత్, కాలనీవాసులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు.

పీజీ పరీక్షల్లో ఇద్దరు డిబార్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ విశ్వవిద్యాలయ దూర విద్య పీజీ పరీక్షల్లో ఇద్దరు విద్యార్థులు డిబార్ అయినట్టు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య డాక్టర్ ఎస్ నరసింహాచారి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యార్థులు వరంగల్ లాల్ బహదూర్ కాలేజీ పరీక్షా కేంద్రంలో డీబార్ అయినట్టు పేర్కొన్నారు.

తాళాలు వేసిన ఇండ్లలో చోరీ

నవతెలంగాణ-ఆత్మకూరు



మండలంలోని కటాక్షపూర్ గ్రామంలో సోమవారం రాత్రి దొంగలు మూడు ఇండ్లలో తాళాలు పగలగొట్టి దొంగతననికి పాల్పడ్డారు. గ్రామానికి చెందిన రఘుసాల రాజేశ్వర్‌రావు, నానబోయిన మల్లయ్య, నానబోయిన రాజయ్య ఇండ్లతో పాటు అదే గ్రామానికి చెందిన గాజుల సాంబయ్య వ్యవసాయ బావి వద్ద మోటర్‌ను ఎత్తుకెళ్లారు. సమాచారం అందుకున్న ఆత్మకూరు ఎస్సై పరమేశ్వర్ సిబ్బందితో వెళ్లి చోరీకి గురైన ఇండ్లను పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఆత్మకూరు మండల కేంద్రంలో రేగొండకు చెందిన సబ్బడి కరుణాకర్ అద్దె ఇంట్లో ఉంటున్న ఇంటిలో దొంగలు గడ్డపార సాయంతో తాళాన్ని పగలగొట్టి రూ.15వేల నగదును దొంగలించినట్లు కరుణాకర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

హసన్‌పర్తి : మండలంలోని ఎల్లాపూర్ గ్రామ శివారులోని బావుపేట క్రాస్ వద్ద సోమవారం రాత్రి తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగింది. వివరాలలోకి వెళితే హనుమకొండ జిల్లా ధర్మసార్ మండలం సోమదేవరపల్లి గ్రామానికి చెందిన పోలు రాజేష్ అనే వ్యక్తి బావుపేట క్రాస్ వద్ద ఓ ఇంట్లో కిరాయికి ఉంటున్నాడు. తన బామ్మర్ది చెయ్యి విరుగగా అతనిని చూడడానికి బావుపేట గ్రామానికి వెళ్లారు.తిరిగి మంగళవారం ఉదయం ఇంటికి రాగా తాళం పగలగొట్టి ఉంది. ఇంట్లో దొంగలు పడ్డారని తెలుసుకొని వెంటనే రాజేష్ పోలీసులకు సమాచారం అందించారు.హుటా హుటిన కాజీపేట్ ఏసీపీ తిరుమల్, హసన్‌పర్తి, ఎల్కతుర్తి సీఐ చేరాలు, రమేష్, సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకొని బాధితున్ని వివరాలు కోరగా రూ.10లక్షల నగదు, 3.5తులాల బంగారం దొంగలు అపహరించినట్టు బాధితుడు రాజేష్ తెలిపాడు. ఇన్వెస్టిగేషన్‌లో కాజీపేట్ ఏసీపీ తిరుమల్, హసన్ పర్తి, ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్‌లు చేరాలు, రమేష్, హసన్ పర్తి, ఎల్కతుర్తి ఎస్ఐ లు దేవేందర్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

ఉరేసుకుని విద్యార్థి ఆత్మహత్య

నవతెలంగాణ-ఎల్కతుర్తి



ఉరేసుకుని విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని సూరారం గ్రామంలో మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. ఎస్సై గోదరి రాజకుమార్, స్థానికుల కథనం ప్రకారం...అదే గ్రామానికి చెందిన గడ్డం శరణ్య (16) ఇంటర్మీడియట్ ఫస్టియర్, ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి ఉరివేసుకొని చనిపోయినట్లు పేర్కొన్నారు. ఆమె హనుమకొండలోని ప్రైవేట్ కాలేజీలో చదువుకుంటుంది. దీపావళి సెలవులకు వచ్చి కాలేజీకి వెళ్లలేదు. తండ్రి మల్లయ్య ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసుకుని తర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

దొడ్డు వడ్లుకూ రూ.500 బోనస్ చెల్లించాలి

టీఆర్‌ఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు హింగె భాస్కర్

నవతెలంగాణ-ఎల్కతుర్తి



రాష్ట్రంలో దొడ్డు వడ్లు పండించే రైతులకు కూడా రూ.500 బోనస్ చెల్లించాలని అని తెలంగాణ రైతు రక్షణ సమితి (టీఆర్‌ఆర్ఎస్) హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగె భాస్కర్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సన్నాలతో పాటు దొడ్డు రకం వడ్లు పండించే వారికి కూడా రాష్ట్ర ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. దొడ్డు వడ్లు పండించే వారు రైతులు కాదా అని ప్రశ్నించారు. పంట కోతలు ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా కొనుగోళ్లు పూర్తిస్థాయిలో జరగకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. వానాకాలంతో పాటు యాసంగి సీజన్‌కు సంబంధించిన పెట్టుబడి సాయం కింద 'రైతు భరోసా' అందజేసి ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో సీఐ పరిశీలన

నవతెలంగాణ-ఎల్కతుర్తి



మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు, కోతుల నడుమ, సూరారం, గ్రామాల్లోని ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ఎస్సై గోదరి రాజ్‌కుమార్ పరిశీలించారు. అనంతరం ఆయన రైతులతో మాట్లాడుతూ వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఐకెపి ఏపీఎం రవీందర్‌ను రైతులకు ఇబ్బంది కలగకుండా, ధాన్యం కొనుగోలు చేస్తూ వెంట వెంటనే లారీలను సమకూర్చాలన్నారు. లారీలు సమకూర్చడంలో ఇబ్బందులు ఎదురవుతే తమకు తెలుపాలన్నారు. ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ సోమునాయక్, విఠల్, సిబ్బంది బక్కయ్య, రాజు, తదితరులున్నారు.

సర్వేలో తురక కాశ కులాన్ని స్పష్టంగా నమోదు చేయించాలి

టికేఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్‌వలీ

నవతెలంగాణ-ఆత్మకూరు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 6 నుండి 20వరకు చేపడుతున్న కుల గణన సర్వేలో తుర్క కాశ కులస్తులందరూ కాలమ్ నెం.7 లో (బిసి-ఇ) తురక కాశ కులాన్ని ఎనిమరేటర్లతో స్పష్టంగా నమోదు చేయించుకోవాలని తురక కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్‌వలి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తురక కాశ కులస్తులు ఇంటి పేరుతో సంబంధం లేకుండా మతం-ముస్లిం, మాతభాష-ఉర్దూ, (బిసి-ఇ)లో కులం-తురక కాశ, వృత్తి-బండలు కొట్టే కార్మికులుగా స్పష్టంగా నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కుల గణనతోరిజర్వేషన్లు పెరిగే అవకాశం ఉంటుందని దీంతో అర్హులందరికీ రాజకీయ, ఉద్యోగ, ఉపాధి లభించే అవకాశాలుంటాయని పేర్కొన్నారు.

పంచ లింగాల శివాలయాన్ని దర్శికుంచుకున్న హైదరాబాద్ ఏసీపీ

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండల కేంద్రంలోని పంచ లింగాల శివాలయాన్ని మంగళవారం హైదరాబాద్ ఏసీపీ శ్రీనివాస్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వేద పండితులు రవీంద్రశర్మ పర్యవేక్షణలో అభిషేకాలు నిర్వహించారు. దేవాలయం పునర్నిర్మాణం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆలయానికి తనవంతు సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. అనంతరం ఏసీపీని ఆలయ కమిటీ చైర్మన్ వంగాల బుచ్చిరెడ్డి, కమిటీ సభ్యులు పొగాకుల ప్రభాకర్‌గౌడ్, టింగిల్‌కార్ సత్యనారాయణ, సాగర్, నాగబండి శివప్రసాద్, ఎర్ర తిరుపతిరెడ్డి, రేవూరి జయపాల్‌రెడ్డి, శంకర్‌ఆచార్య, రవీందర్ శాలువాతో సత్కరించారు.

మహిళల భద్రతే షీ టీం లక్ష్యం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



నవతెలంగాణ-భూపాలపల్లి

మహిళలు, యువతులు ఎలాంటి సమస్య లు ఉన్నా నిర్భయంగా పోలీసులను సంప్రదిం చొచ్చని మహిళల భద్రత కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో షి టీం, పోస్టర్లను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. మహిళలు సామాజిక మాధ్యమాల విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆకతాయిలు మహిళలను, విద్యార్థినిలను వేధింపులకు గురిచేస్తే చట్ట పరంగా కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈవ్‌టీజింగ్‌కు గురైతే షీటీం వెంటనే స్పందిస్తుందని, మహిళలు, విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తే షీటీం నంబరు 87126 58162 కు కాల్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ రమేష్, షీటీం ఎస్ఐ ఫజల్ ఖాన్, ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ దేవేంద్ర, డబ్ల్యూ పిసి శిరీష, కానిస్టేబుల్ ఇరాన్ పాల్గొన్నారు.

కన్నుల పండుగగా ధ్వజారోహణ

- పోటెత్తిన సందర్శకులు



నవతెలంగాణ- ములుగు

మండలంలోని మదనపల్లి గ్రామంలో అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం ధ్వజారోహణతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు కన్నుల పండుగగా సాగాయి. 16వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా పలు పూజా కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు. పలు ప్రాంతాల నుండి వచ్చిన సందర్శకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధ, గురువారాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని, నేడు జరిగే పూజా కార్యక్రమాలలో మంత్రులు ధనసరి అనసూయ(సీతక్క), కొండ సురేఖ, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ పూజా కార్యక్రమాల్లో పాల్గొంటారని మాజీ మంత్రి, ఆలయ ట్రస్టీ పోరిక జగన్‌నాయక్ తెలిపారు. పూజా కార్యక్రమంలో సందర్శకులు అధిక సంఖ్యలో పాలొనాలని కోరారు.

సామాన్యుడికి అండా సీపీఐ(ఎం) జెండా...



- పోడు రైతుల పై దాడులు సహించం
- వలస ఆదివాసీల హక్కులకై ఉద్యమిస్తాం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి
- పార్టీ మండల 6వ మహాసభ

నవతెలంగాణ-మంగపేట

హక్కులు అణగారిన చోట దిక్కై నిలబడే సీపీఐ(ఎం) జెండా మాత్రమే సామాన్యుడికి అండగా నిలుస్తుందని సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం భవనంలో పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మండల కార్యదర్శి ఎస్ఎస్ ప్రసాద్ అధ్యక్షతన పార్టీ మండల 6వ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ సెంటర్‌లోని పార్టీ జెండాను ప్రసాద్ ఎగురవేశారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వ్యవసాయ సహకార సంఘం భవనంలో మండల మహాసభ సమావేశం ఏర్పాటు చేసి అమరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం తుమ్మల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో పేదవాడి సమస్యల పరిష్కారం కోసం పనిచేసే ఏకైక పార్టీ సీపీఐ(ఎం) మాత్రమేనని అన్నారు. 20 సంవత్సరాల క్రితం మండలానికి వచ్చి జీవిస్తున్న వలస ఆదివాసీలకు ప్రభుత్వం ఎలాంటి హక్కులను మౌలిక వసతులను కల్పించకపోవడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. పోడు భూములకు హక్కులు కల్పిస్తామని చెప్పే ప్రభుత్వాలు ఆచరణలో అమలు చేయకపోవడం వలన ఫారెస్ట్ అధికారుల దాడులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన పోడు రైతులపై దాడులకు పాల్పడితే సహించబోమన్నారు.



అడవిలో పుట్టి అడవిలో పెరిగిన ఆదివాసీలను అడవి నుండి తరిమివేయాలనుకోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. అడవి పుత్రులకు మౌలిక వసతులు కల్పించవలసిన ప్రభుత్వాలు వారికి కనీస అవసరాలైన నీరు ఆహారం కూడా అందించలేక పోతున్నాయని మండిపడ్డారు. ఆచరణకు యోగ్యం కానీ హామీలను ప్రజలపై గుప్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేస్తే, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మత రాజకీయాలను చేస్తూ దేశాభివృద్ధిని కుంటుపడేస్తుందని అన్నారు. సమస్య తమ పార్టీ దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తుందని అన్నారు. అవసరమనుకుంటే అలుపెరుగని పోరాటాలు చేస్తుందని తెలిపారు.

సీపీఐ(ఎం) మండల కమిటీ ఎన్నిక

మండల మహాసభ సందర్భంగా పార్టీ మండల శాఖను జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డి కార్యవర్గ సభ్యులు బి రెడ్డి సాంబశివరెడ్డి, దావుద్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా జాగటి చిన్నా, కార్యవర్గ సభ్యులుగా ఎల్పీ ముత్యాలు, ఎస్ఎస్ ప్రసాద్, జగన్ మోహన్ రెడ్డి, జనశేఖర్ పూణే నాగేష్, కురసం చిరంజీవి, పూనెం రాంబాబు, ఎస్‌కె




రసూల్, ఉడుగుల ఎల్లయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీకి ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ పార్టీ నిర్ణయాలకు అనుకూలంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తామని తెలిపారు.



సమగ్ర సర్వే పకడ్బందీగా చేపట్టాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-చిట్యాల

ప్రభుత్వం ప్రవేశపెట్టిన సమగ్ర సర్వేను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం మండలంలోని నైన్ పాక గ్రామంలోని బీసీ కాలనీలో చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర సర్వే ప్రక్రియను ఆయన పరిశీంచారు. సర్వే వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వే ఫారంను పరిశీలించారు. ఎలాంటి పొరపాటుకు తావులేకుండా కుటుంబాల సమగ్ర సమాచారం నమోదులు చేయాలని సూచించారు. గ్రామ పరిధిలో 790గృహాలున్నాయని, వీటిని 5 ఎన్యూమరేషన్ బ్లాకులుగా విభజించి సర్వే చేసేందుకు ఐదుగురు సిబ్బందిని నియమించినట్లు పేర్కొన్నారు. ప్రతి రోజు కనీసం 20 ఇండ్లకు తగ్గకుండా సర్వే చేయాలని అన్నారు. సర్వే డేటా ఎంట్రీ కోసం ఆపరేటర్లను నియమించాలని సూచించారు. సర్వే ప్రక్రియ పట్ల కార్యదర్శి విష్ణు వర్ధన్‌ను అభినందించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, తహసీల్దార్ హేమ, ఎంపీడీవో జయశ్రీ, ఎంపీఓ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం విక్రయాల్లో నాణ్యత పాటించాలి

అడిషనల్ కలెక్టర్ ఆశోక్ కుమార్



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

రైతులు ధాన్యం విక్రయాల్లో నాణ్యత పాటించాలని అడిషనల్ కలెక్టర్ అశోక్‌కుమార్ సూచించారు. మంగళవారం మండలంలోని ఇస్సిపేట, మొగుళ్ళపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ రైతులకు అందిస్తున్న సదుపాయాలు, పిఏసీఎస్ గోదాంను తనిఖీ చేశారు. గన్నీ సంచులను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల సమస్యలు తెలుసుకొని వాటికి తగిన పరిష్కారాలు చూపేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని, సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు విక్రయాలు చేయొద్దని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో మం చినీరు, నీడ కొరకు టెంట్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డీఎం రాములు, డీసీఓ వాలియా నాయక్, తహసీల్దార్ సునీత, ఆర్ఐ సురేందర్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బొగ్గులవాగు ప్రాజెక్టును డ్యామ్ సేఫ్టీ బృ ందం పరిశీలన

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఎడ్లపల్లి బొగ్గులవాగు ప్రాజెక్టును డ్యామ్ సేఫ్టీ బృందం మంగళవారం పరిశీలించింది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీతో పాటు రాష్ట్ర సాంకేతిక ఇంజనీరింగ్ నిపుణులు పాల్గొని మత్తడి, తూము, కరకట్టను పరిశీలించారు. ప్రాజెక్టు సమస్యలను గుర్తించి, నివేదిక తయారు చేశారు. సదరు నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నారు. దీనిద్వారా ప్రాజెక్టు మరమ్మతులకు అవసరమయ్యే నిధులను విడుదల చేయనున్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. డీఎస్‌ఆర్పై సభ్యులు చైర్మన్, డ్యామ్ సేఫ్టీ ఎక్స్‌పర్ట్ బీ పాండ్యా, రిటైర్డ్ సీడబ్ల్యూపీఆర్పీ డ్యామ్ సేఫ్టీ ఎక్స్పర్ట్ విజయ్ ట్రీమ్బంక్, రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్, ఐ అండ్ సీఏడీ హైడ్రాలిక్ డిపార్ట్ మెంట్ పి.రామరాజు, రిటైర్డ్ డైరెక్టర్ జనరల్, జీఎస్ఐ జియాలజిస్ట్ రాజు, రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ సత్యనారాయణ, రాష్ట్ర డ్యామ్ సేఫ్టీ సభ్యులు చీఫ్ ఇంజనీర్ (ఓఅండ్రం), క్యూసీ, ఎస్ఓఎస్ఓ, నాగేంద్రరావు, చీఫ్ ఇంజనీర్ టి.ప్రమీల, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయలక్ష్మి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ సం ధ్యారాణి, కృష్ణకుమార్, ఇరిగేషన్ సీఈ సుధాకర్ రెడ్డి, ఈఈ యాదగిరి, డీఈ సతీష్, ఏఈఈలు పాల్గొన్నారు.

పనులను తక్షణమే ప్రారంభించేలా చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



నవతెలంగాణ-భూపాలపల్లి

కాళేశ్వర ముక్తేశ్వర దేవస్థానం అభివృద్ధికి చేపట్టిన పనుల టెండర్ల ప్రక్రియ పూర్తయిన పనులను తక్షణమే ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక ఐడీఓసీ కార్యాలయంలో కాళేశ్వరం దేవాలయ అభివృద్ధి పనుల పురోగతిపై దేవస్థానం, రెవెన్యూ, పంచాయతీరాజ్, విద్యుత్, జాతీయ రహదారులు తదితర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. డ్రైనేజ్ పనులు పూర్తి చేయుటకు టెండర్ల ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. కాళేశ్వరం బస్టాండ్ నుండి గోదావరి నది వద్దకు వెళ్ళు రహదారిలో ప్రమాదకరంగా స్పీడ్ బ్రేకర్స్ ఉన్నాయని, సౌకర్యవంతంగా మార్చాలని ఆదేశించారు. గోదావరి ప్రధాన ఘాట్ వద్ద మహిళలు దుస్తులు మార్చుకునే గదులు శాశ్వత ప్రాతిపదిక నిర్మించుటకు అంచనాలు తయారు చేయాలన్నారు.మెయిన్ ఘాట్ వద్ద సిసి రోడ్డు నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని ఆదేశించారు. 100 గదుల సత్రం, అన్నదాన సత్రం పనులు పూర్తి చేయుటకు టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. టాయిలెట్ బ్లాక్స్ పనులు పూర్తి చేయుటకు నిధులు మంజూరు చేశామని, పనులు ప్రారంభించాలన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో కాలేశ్వరం టోల్ గేట్ ఏర్పాటు చేసి, వచ్చే ఆదాయంతో గోదావరి నది ఘాటు వద్ద, స్నాన ఘట్టాలు, ఘాటు వద్ద పరిశుభ్రత పనులకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గోదావరి నది వద్ద సైన్ బోర్డులు, లైటింగ్ తాగునీరు సరఫరా, పార్కింగ్ స్థల సేకరణ చేయాలని తెలిపారు. సులబ్ నుండి వెలువడే మురుగునీరు గోదావరిలో కలవకుండా పనులను చేపట్టాలని ఆదేశించారు. గోదావరి నది మెట్ల వద్ద శాశ్వత షవర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మెయిన్ ఘాట్ వద్ద శాశ్వత ప్రాధిపదికన టాయిలెట్ బ్లాక్స్ నిర్మించుటకు ప్రణాళికలు, అంచనాలు తయారు చేయాలని పేర్కొన్నారు. మెయిన్ ఘాటు వద్ద ఏర్పాటు చేసిన రెండు మంచినీటి ట్యాంకులు వద్ద డ్రైనేజ్ లైన్ ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. గోదావరి నది వద్ద వాహనాలు నిలిపేందుకు శాశ్వత పార్కింగ్ కొరకు స్థల ఏర్పాటు చేయాలన్నారు. మెయిన్ ఘాట్ నుండి విఐపి ఘాట్ వరకు గోదావరి నది ఒడ్డున అదనపు ఘాట్ నిర్మించుటకు స్థల సేకరణ చేయాలని ఆదేశించారు. మహదేవపూర్ కాళేశ్వరం క్రాస్ రోడ్ పై గతంలో ఉన్న దేవస్థానం ఆర్చి గేటును కాలేశ్వరం ప్రాజెక్టు మోటార్లు తీసుకొచ్చే సందర్భంలో తొలగించినందున తిరిగి నూతన ఆర్చ్ నిర్మించే పనులు మొదలు పెట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విజయలక్ష్మి, దేవస్థానం, పంచాయతీరాజ్, విద్యుత్, రెవెన్యూ శాఖ, తదితర అధికారులు పాల్గొన్నారు.



మినీ మేడారం విజయవంతానికి కృషి

- ఐటీడీఏ పీవో చిత్రమిశ్ర

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

మినీ మేడారం జాతర విజయవంతం చేయుటకు కృషి చేస్తానని ఐటీడీఏ పీఓ చిత్రమిశ్ర తెలిపారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో మంగళవారం ఆదివాసీ సంఘాల నాయకులతో పీఓ సమావేశమయ్యారు. ఆదివాసీ సంఘాల నాయకులు పిఓకు పలు విషయాలు వివరించారు. ఆదివాసి గ్రామాలలో నిర్వహించే పిల్ల జాతర్లకు రోడ్లు, విద్యుతు, మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. ఆదివాసీ సంస్కృతి ప్రతిబింబించేలా తోరణాలు ఏర్పాటు చేయాలన్నారు. ఐటీడీఏ పరిధిలోని 60 ఇలవేల్పులకు గుడి నిర్మాణాలు గద్దెలు పూజలకు సంబంధించిన ఖర్చులను కేటాయించాలన్నారు. ఐటీడీఏ పాలకమండలి సమావేశంలో ఆదివాసీల వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేసే విధంగా అంశాలను చేర్పించాలన్నారు. దేవాదుల నుండి ములుగు జిల్లా పరిధి చెరువులలో నీట నిలువ చేయించి వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ పోచం, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ వీరభద్రం, ఎస్ఓ రాజకుమార్ సురేష్ బాబు, ఎస్‌డిసిడిటి అనిల్ దేశ కోఆర్డినేటర్ కొమరం ప్రభాకర్, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు పోడెమ్ రత్నం మహిపతి, అరుణ్‌కుమార్, మడి సాయి బాబు పోడెం బాబు దుబ్బా సుధాకర్ కొత్త సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో ఉన్నత స్థానాలకు ఎదగాలి

రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొని విజయం సాధించిన గిరిజన విద్యార్థి క్రీడాకారులను ఐటిడిఏ పిఓ చిత్రమిశ్ర మంగళవారం అభినందించారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 5 నుండి 7 వరకు ఉట్నూర్ ఐటిడిఏ కొమురం భీం కాంప్లెక్స్‌లో ఆశ్రమ పాఠశాలలు వసతి ఇజౌహాల బాలబాలికల రాష్ట్ర స్థాయి క్రీడలు నిర్వహించారు. ఐటీడీఏ పరిధి ఉమ్మడి వరంగల్ కరీంనగర్ జిల్లాల నుండి విద్యార్థులు పాల్గొని అథ్లెటిక్స్ గేమ్స్‌లో ప్రథమ, ద్వితీయ స్థానాలతో పాటు మెడల్స్ ట్రోఫీలు అందుకున్నారు. రాష్ట్రస్థాయిలో ఓవరాల్ ఛాంపియన్‌లో తృతీయ స్థానంలో నిలిచారు. ఇందులో ప్రతిభ కనబరిచిన సుమారు 45 మంది బాల బాలికలు వచ్చే నెలలో జరిగే ఇంటర్ సొసైటీ లీగ్ టోర్నమెంట్లో పాల్గొననున్నారు. కాగా ఐటీడీఏ కార్యాలయంలో విద్యార్థులతో ఐటీడీఏ పీవోతో పాటు డిప్యూటీ డైరెక్టర్ పోచం శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఉపాధ్యాయులు యాలం ఆదినారాయణ

మమ్మల్ని ఆదుకోవాలి : బిల్ట్ కార్మికులు



నవతెలంగాణ-మంగపేట

నష్ట పోయిన తమను తెలంగాణ ప్రభుత్వం ఆదుకుని మా జీవితాల్లో వెలుగులు నింపాలని బిల్ట్ కార్మికులు కోరారు. మంగళవారం మండలంలోని కమలాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మా ట్లాడారు. బిల్ట్ పునరుద్ధరణకు 4 వేలకోట్లు కేటాయించి నందుకు తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కర్మాగారం మూత పడుతున్న క్రమంలో 350 కోట్లను బీఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించిందని గుర్తు చేశారు. కాగా ప్రభుత్వం మారిపోవడంతో ఆ నిధులు కార్మికుల చెంతకు చేరలేదని అన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల భవిష్యత్ ను ఈ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని రూ.4వేల కోట్లతో పునరుద్ధరణ పనులు చేపడతామని చెప్పడం సంతోషంగా ఉందన్నారు. బిల్ట్ యాజమాన్యం కార్మిక నాయకుల చేతులలో నష్ట పోయిన కార్మికుల గురించి సైతం ప్రభుత్వం ఒక్కసారి ఆలోచన్ చేయాలని కోరారు. చేసేందుకు పనిలేక చేయడానికి ఓపిక లేక కుటుంబాలను పోషించుకోలేని దీన స్థితిలో ఉన్న తమను ఆదుకోవాలని కోరారు. కార్మికులకు రావాల్సిన జీతాలను జేఏసి నాయకులు ఫిన్ క్విస్ట్, బిల్ట్ యాజమాన్యంలు కుమ్మక్కై ముంచారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు అన్యాయం జరిగిందని కోర్టులో పోరాటానికి వెళ్ళినా డబ్బు ఎర జూపి లాయర్లను సైతం పక్క దారి పట్టించి కార్మికులకు న్యాయం జరగకుండా అడ్డు పడుతున్నారని ఆరోపించారు. కార్మికులను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు. ఈ సమావేశంలో కార్మికులు గూడ యాదగిరి, నడిపెల్లి రాజారావు, ఎండీ సర్దార్, గొట్టం కుమారస్వామి, బదావత్ నర్సయ్య పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ- తాడ్వాయి

మండల కేంద్రంలోని ఆర్టీసీ గ్రౌండ్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయశాఖ అధికారి తేజోవతి మంగళవారం ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు తీసు కున్నట్లు ఆమె తెలిపారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలన్నారు. ఏ వన్ గ్రేడ్ వరి ధాన్యానికి క్వింటాకు రూ.2,320, సీ గ్రేడ్ ధాన్యానికి రూ.2300 మద్దతు ధర నిర్ణయించినట్లు తెలిపారు. మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, నిర్వాహకులు (కల్లం ఇంచార్జ్) చర్ప రవి, ఏఈఓ లు దుర్గాప్రసాద్, జీవన్ రెడ్డి, రాజ్ కుమార్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి భర్త పురం నరేష్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ పాక సాంబయ్య, బండారి చంద్రయ్య, సలెందర్, రైతులు భద్రయ్య, మోగిలి, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జిల్లా చైర్మన్ రవిచందర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ జన్మదిన వేడుకలను మంగళవారం ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఘనంగా నిర్వహిం చారు. అనంతరం ఆయనను సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఉన్నతస్థాయికి ఎదిగి జిల్లా ప్రజలకు, యువతకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు,యూత్ నాయకులు,మైనారిటీ నాయకులు, పిఏసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కలెక్టర్, అధికారులపై దాడి పనికిమాలిన చర్య

- కలెక్టరేట్ పరిపాలన అధికారి ఖాజా మొహినుద్దీన్

నవతెలంగాణ-భూపాలపల్లి

వికారాబాద్ జిల్లా, లగచర్లలో ఔషధ పరిశ్రమ ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , ఇతర అధికారులపై దాడి చేయడం పనికిమాలిన చర్య అని కలెక్టరేట్ పరిపాలన అధికారి ఖాజా మోహినుద్దీన్ అన్నారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్, అధికారులపై జరిగిన దాడికి నిరసనగా మంగళవారం ఐడిఓసి కార్యాలయం ముందు రెవెన్యూ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భ:గా ఆయన మాట్లాడుతూ కలెక్టర్లు కానీ అధికారులు కాని ప్రభుత్వం అమలు చేయనున్న పథకాల విధి విధానాలు, మార్గదర్శకాల మేరకు పని చేసే ఉద్యోగులు అన్నారు. జనం లేరని ఎక్కడో ఉన్నారని చెప్తే వెళ్లిన కలెక్టర్, సిబ్బంది పై దాడి చేయడం దారుణమన్నారు. వివిధ అభివ ద్ధి కార్యక్రమాలకు, ప్రాజెక్టులు, పరిశ్రమల నిర్మాణానికి ప్రభుత్వం భూ సేకరణ చట్టం ద్వారా ప్రజల నుండి భూములను సేకరణ చేస్తుందని తెలిపారు. ఔషధ పరిశ్రమ ఏర్పాటుకు వెళ్లిన జిల్లా కలెక్టర్, ఇతర అధికారులపై దాడికి పాల్పడిన వారిపై పోలీస్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్ లో మళ్ళీ ఇలాంటి సంఘటనలు జరుగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, అధికారులకు రక్షణ కల్పించాలని సూచించారు. రెవెన్యూ ఉద్యోగుల సంగం అధ్యక్షుడు రామ్ మోహన్, షఫీ, రజాక్, తహసీల్దార్. మురళి, ఈడిఎం శ్రీకాంత్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంగం అధ్యక్షులు బండారి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

దుండగులను వెంటనే అరెస్టు చేయాలి

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి

వికారాబాద్ జిల్లాలో జిల్లా కలెక్టర్ మరియు రెవెన్యూ సిబ్బందిపై జరిగిన దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని తహశీల్దార్ సునీత అన్నారు. దాడికి నిరసనగా మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో తహశీల్దార్ సునీత ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. తహసీల్దార్ మాట్లాడుతూ ఔషధ పరిశ్రమ ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్ళిన అధికారులపై దాడి చేయడం హేయమైన చర్య అని దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గిర్దవర్ సురేందర్ రెడ్డి, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన

నవతెలంగాణ-మహదేవపూర్

వికారాబాద్ జిల్లా కలెక్టర్, రెవెన్యూ సిబ్బంది పై జరిగిన దాడిని నిరసిస్తూ మహదేవ్‌పూర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం రెవెన్యూ మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది నల్లా బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేస్తారు. భవిషత్తులో ఇలాంటి సంగటన పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తహసీల్దార్ ప్రలాద్ రాథోడ్, డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ, రెవెన్యూ, తహసీల్దార్, ఎంపీడీవో కార్యాల సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూ సిబ్బంది నిరసన

నవతెలంగాణ-గణపురం


విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్ ఐఏఎస్ ఇతర అధికారులపై జరిపిన దాడికి నిరసనగా మంగళవారం మండల రెవెన్యూ సిబ్బంది నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. దోషులు ఎంతటి వారైనప్పటికీ చట్ట పరిధిలో శిక్షలు విధించాలని కోరారు. చట్టాన్ని చేతిలో తీసుకొని అధికారుల మీద దాడులు చేయడం హేయమైన చర్య అని, ఉద్యోగ సమాజం తీవ్రంగా ఖండిస్తుందని తహసీల్దార్ సత్యనారాయణ స్వామి తెలిపారు.

వికారాబాద్ కలెక్టర్‌పై జరిగిన దాడిని ఖండిస్తున్నాం

నవతెలంగాణ- ములుగు

విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్‌ని కొంతమంది రైతుల పేరు మీద జరిపిన దాడికి, కొడంగల్ డెవల ప్మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంకటరెడ్డిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని టీఎన్జీవోస్ ములుగు జిల్లా కమిటీ అధ్యక్షులు పోలురాజు, కార్యదర్శి మేడి చైతన్య అన్నారు. మంగళవారం వారు విలేకర్లతో మాట్లాడారు. దోషులు ఎంతటి వారైనప్పటికీ చట్ట పరిధిలో శిక్షలు విధించాలని కోరారు. ప్రజాసేవలో ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని అన్నారు. కోశాధికారి భూక్య లాల్ నాయక్, టీఎన్జీవో నాయకులు కూడా ఘటనను ఖండించారు.

కాటాపూర్ పీహెచ్‌సీని డీఎంహెచ్‌ఓ సందర్శన



నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని కాటాపూర్ పీహెచ్‌సీని డీఎంహెచ్ఓ గోపాల రావు మంగళవారం సం దర్శించారు. ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్ టెక్నీషియన్ రూమును రికార్డులను పరిశీలించారు. ఆరోగ్య కేం ద్రానికి జ్వరంతో వచ్చిన ప్రతి వ్యక్తికి మలేరియా డెంగ్యూ ఆర్డిటి పరీక్షలు తప్పనిసరిగా చేయాలని తెలిపారు. ఫార్మసీ స్టోర్ (మందుల గది) సం దర్శించి మందుల వివరాలు తెలుసుకున్నారు. ముందస్తుగానే మందులకు ఇం డెంట్ పెట్టి తీసుకోవాలని సూచించారు. రోగుల వార్డును సందర్శించి, వైద్య సేవ లపై రోగులను అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీ డాక్టర్ రంజిత్ చేసిన సేవలకు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పీహెచ్‌సీ సిబ్బందితో సమీక్ష సమావేశమై మాట్లాడారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పనితీరును ఆరోగ్య కార్యకర్తల ద్వారా అడిగి తెలుసుకుని 100శాతం లక్ష్యాన్ని సాధించాలని అన్నారు. లేదంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా మాత శిశు సంరక్షణ, పోషణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రంజిత్, ఆరోగ్య విస్తరణాధికారి సమ్మయ్య, పబ్లిక్ హెల్త్ నర్స్ రాంబాయి, ఫార్మసిస్ట్, స్టాఫ్ నర్స్ సంతోషి, ఆరోగ్య కార్యకర్తలు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రైస్ మిల్లుల సమస్యలను మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్తా...

సమస్య పరిష్కారానికి కృషి
కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్




నవతెలంగాణ -ములుగు

రైస్ మిల్లుల సమస్యలను మంత్రి సీతక్క దృష్టికి తీసుకు వెళ్తానని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ తెలిపారు.మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో రైస్ మిల్లర్ల సమస్యల గురించి ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి పైడాకుల అశోక్ హాజరైౖ రైస్ మిల్లర్ల సమస్యలను మంత్రి సీతక్క దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని రైస్ మిల్లర్లు తరుగు లేకుండా కొనుగోలు చేయాలని, అలాగే రైతులకు అండగా నిలబడి రైతులకు ఎటువంటి ఆటంకాలను కలిగించకుండా రైస్ మిల్లర్లు అందరూ సహకరించాలని కోరారు. జిల్లా అధికారులు కూడా మిల్లులు ట్యాగ్ చేసి ధాన్యాన్ని తరలించే చర్యలు చేపట్టాలని కోరారు. సమావేశం అనంతరం రైస్ మిల్లర్ల సంఘం సభ్యులు అందరూ అశోక్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి చాంద్ పాషా, ములుగు జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జనగామ పట్టణ కార్యదర్శిగా జోగు ప్రకాష్ ఎన్నిక



నవతెలంగాణ-జనగామ

సీపీఐ(ఎం) జనగామ పట్టణ కార్యదర్శిగా రెండవసారి జోగు ప్రకాష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జనగామ పట్టణంలో నిర్వహించిన సీపీఐ(ఎం) పట్టణ మహాసభలో పట్టణ కమిటీని నూతనంగా ఎన్నుకున్నారు. ఈమహాసభలో రెండవసారి జోగు ప్రకాష్‌ను పట్టణ కార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల పలువురు సీపీఐ(ఎం) శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా జోగు ప్రకాష్ మాట్లాడుతూ జిల్లా కార్యదర్శి కనకారెడ్డి సలహాలు, సూచనలతో పేద ప్రజల పక్షాన ఎన్నో పోరాటాలు చేస్తూ, పట్టణంలోని అనేకులను బలపరుస్తూ ముందుకు వెళ్లటకు రెండవసారి పట్టణ కార్యదర్శిగా సేవ చేయడానికి ఎన్నికచేసినందుకు పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి సీపీఐ(ఎం) శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు.

సాంస్కృతిక సారధి కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం

లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వ జిల్లా గవర్నర్ కన్న పరశురాములు



నవతెలంగాణ-జనగామ:

మనిషికి హాని కలిగించే డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాల జోలికి పోకుండా యువకులలో అవగాహన కల్పిస్తున్న తెలంగాణ సాంస్కృతిక సారధీ కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని సామాజిక సేవాసారథి, లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు అన్నారు. డ్రగ్స్ మహమ్మారీ, సైబర్ నేరాలపై సాంస్కృతిక సారధి కళాకారుల అవగాహన ప్రదర్శనలలో భాగంగా జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ఆదేశాల మేరకు, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పల్లవి మార్గదర్శనంలో మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కన్నా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కళాశాల ప్రిన్సిపాల్ పావని అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో కన్నా మాట్లాడుతు ఇంటర్ చదివే వయసు మన భవిష్యత్ జీవితానికి పునాది స్థానమని, ఈవయసులో మంచి మార్గాన్ని ఎంచుకున్న వారు ఉత్తమ పౌరులుగా రాణిస్తారన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు అవగాహన కల్పిస్తూ పల్లెల్లో, పట్టణాల్లో విస్తరిస్తున్న గంజాయి, తంబాకు, గుట్కా, డ్రగ్స్ మహమ్మారిని అరికట్టాలని, యువత చెడు అలవాట్లకు బానిస కావొద్దని, సైబర్‌క్రైమ్స్‌పై అప్రమత్తంగా ఉండాలని, యువతీయువకులకు తమ ఆట పాటల ప్రదర్శనలతో అలరింప చేశారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న కళాకారుల సంఘ నాయకులు గట్టగల్ల సంజీవ, జనగామ శంకర్‌లు మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి మహమ్మారి బారిన పడి, యువకులు మోసపోవద్దని సూచించారు. విద్యార్థినివిద్యార్థులకు అవగాహన కల్పించడంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఆటపాటలతో విద్యార్థిని విద్యార్థులను ఆహ్లాద పరచిన కళాకారులను లెక్చరర్లు రవి ప్రసాద్, వరూధినిలు అభినందించారు. ఈకార్యక్రమంలో కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు గట్టగల్ల సంజీవ, పిన్నింటి రత్నం, బానోత్ గణేష్ జనగామ శంకర్, పన్నీరు శ్రీనివాస్, కారుపోతుల సోమయ్య, కేమిడి కనకరాజు, బిజ్జూరి చంద్రశేఖర్, అనపర్తి స్వప్న, రంజాన్‌బీ, సల్ల మమత, తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ సాగుపై రైతులు దృష్టి పెట్టాలి

మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి

కంపెనీ ఫర్నీచర్‌కు రూ.10 వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-లింగాలఘనపురం



కలుషితమవుతున్న పరిస్థితుల్లో రైతులు సేంద్రియ వ్యవసాయ సాగుపై దృష్టి పెట్టాలని మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి అన్నారు. మంగళ వారం మండలంలోని కల్లెం గ్రామంలో ఏర్పాటు చేసిన నాబార్డు సహకారం సంస్థ అయిన "ఆదర్శ ఎనేబావి రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ విత్తనాలు, సేంద్రియ ఎరువులు" కార్యాలయానికి ఫర్నీచర్ కావాలని వారి కోరిక మేరకు కాంగ్రెస్ నేత మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి రూ.పదివేల ఆర్థికసాయాన్ని సంఘం నేతలకు మంగళవారం అందజేశారు. ఈసందర్భంగా సంఘం రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ సెంద్రీయ ఎరువులతో పంటలు పండించే విధంగా మీసంఘం రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని కోరారు. పండించిన పంటకు గిట్టుబాటు అయ్యేలా రైతులకు మీసహకారం అందించాలని, ఎప్పటికపుడు మీకార్యాలయం నందు రైతులను చైతన్యపరిచి సేంద్రియ పంటల సాగు వైపు సంఘటితం చేయాలన్నారు. మీసంస్థకు తనవంతు పూర్తి సహకారం అందిస్తామన్నారు. వారితో పాటుగా మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ కొల్లూరి శివ కుమార్, బొల్లంపల్లి నాగేందర్, దేవస్థానం చైర్మన్లు మూర్తి, మార్కెట్ డైరెక్టర్ నీలం మోహన్ , సంఘం చైర్మన్ పరకాల కృష్ణ, డైరెక్టర్‌లు అండెం రాంరెడ్డి, ఇట్టబోయిన మహేందర్, ఆకుల రవి తదితరులు ఉన్నారు.

ఇంటింటి సర్వేకు అందరూ సహకరించాలి

నవతెలంగాణ-బచ్చన్నపేట



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి రామారావునాయక్‌లు తెలిపారు. మంగళవారం మండలంలోని పోచన్నపేట గ్రామంలో ఎన్యూ మేటర్స్ చేస్తున్న ఇంటింటి సర్వే ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, పలు వివరాల సర్వే కోసం వచ్చే ఏన్యుమరేటర్లకు ప్రజలు వాస్తవ వివరాలతో సమాచారాన్ని అందించాలని సూచించారు. గ్రామంలో సర్వేలో జర్నలిస్టు మేకల శ్రీనివాస్‌రెడ్డి కుటుంబ వివరాల సర్వే ఫారం నింపే విధానంలోను జర్నలిస్ట్ అని రాయాలని ఏన్యుమరెటర్లకు క్లుప్తంగా సూచించారు . ఎన్యూమరెటర్‌లు సర్వేను సకాలంలో పూర్తి చేసి ప్రజల అపోహలను తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రకాష్ రావు, ఎంపీడీవో మల్లికార్జున్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, హెచ్ఎం కృష్ణంరాజు, జీపీ సిబ్బంది యూసుఫ్, ఎన్యూమరేటర్లు, అంగన్‌వాడీలు ఉపాధ్యాయులు, వీవోఏలు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా అశోక్

ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా శేషగిరిరావులు ఎన్నిక

నవతెలంగాణ-పాలకుర్తి

టీపీటీఎఫ్ జిల్లా ఉపా ధ్యక్షునిగా ఇమ్మడి అశోక్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా ఎస్.శేషగిరిరావలను ఎన్నుకు న్నారని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.శ్రీనివాస్ తెలిపారు. సోమవారం టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎస్. శేషగిరిరావులు మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వేకు ఉపాధ్యాయులను కేటాయించే సందర్భంగా నిబంధనలు పాటించకుండా కొన్ని పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుడిని మినహాయించి మిగతా ఉపాధ్యాయులందరికీ డ్యూటీలు వేయడం, కొన్ని పాఠశాలల్లో ఒక్క ఉపాధ్యాయునికి కూడా విధులు కేటాయించక పోవడం వల్ల పాఠశాల నిర్వహణ ఇబ్బందిగా మారిందన్నారు. దీనివలన విద్యార్థుల బోధన అభ్యసన ప్రక్రియ ఇబ్బందిగా మారిందన్నారు. సర్వేలో నియమించబడిన ఉపాధ్యాయులు సాయంత్రం 7 గంటల వరకు సెలవు దినాలలో విధులు నిర్వహించడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మధ్యాహ్నం వేళలో ఉపాధ్యాయులు సర్వేకు వెళ్ళిన సందర్భంలో ప్రజలు పనులకు వెళ్లడం వల్ల సర్వే సకాలంలో పూర్తి కావడం లేదని. ఉదయం వేళలో సర్వే నిర్వహించేందుకు అవకాశం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించాలన్నారు.

కలెక్టర్‌ను ఆహ్వానించిన పాలకుర్తి శ్రీసోమేశ్వరలక్ష్మినరసింహస్వామి దేవస్థాన అర్చకులు

కార్తీకమాసోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత..

నవతెలంగాణ-జనగామకలెక్టరేట్



జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గ పరిధిలో గల శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అర్చకులు, అధికారులు మంగళవారం కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్‌ను కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో కలిసి ఆహ్వానించారు. దేవస్థానంలో ఈనెల 15న కార్తీక పౌర్ణమి సందర్భంగా సాయంత్రం 5 గంటలకు అఖండ జ్యోతి దర్శనం, గిరి ప్రదక్షిణ, లక్ష దీపోత్సవం నిర్వహిస్తున్నామని వారు కలెక్టర్‌కు వివరించారు. ఆలయ అర్చకులు డీవీఆర్ శర్మ, సూపరింటెండెంట్ వెంకటయ్య కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, కార్తీక మాసోత్సవ ఆహ్వాన పత్రికను అందించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తదితరులు ఉన్నారు.

జనగామ పట్టణంలో.. పరిశ్రమలను ఏర్పాటు చేయాలి..



పట్టణాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ.అబ్బాస్

నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణంలో పరిశ్రమలను నెలకొల్పి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ.అబ్బాస్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని నెహ్రూ పార్క్ సెంటర్‌లో సోమవారం రాత్రి పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించిన సీపీఐ(ఎం) భారీ బహిరంగ సభలో ముఖ్యఅతిథిగా ఎండీ.అబ్బాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జనగామ జిల్లా ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు కావస్తున్నా జిల్లా కేంద్రంలో పరిశ్రమలు లేక స్థానిక యువత, నిరుద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారి కుటుంబాలు అర్ధాకళితో అలమటిస్తున్నాయని, జిల్లా కేంద్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి పరిశ్రమలు నెలకొల్పాలని డిమాండ్ చేశారు. జిల్లాలో చదువుకున్న నిరుద్యోగులు, యువతకు ఉపాధి మార్గాలు లేక రోజువారిగా పని కోసం రైలు మార్గం ద్వారా హైదరాబాద్ లాంటి పెద్ద పట్టణాలకు వెళ్లి కూలి చేసుకొని మళ్లీ తిరిగి ఇంటికి వస్తున్నారన్నారు. వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై ఉన్న జనగామను ఇండస్ట్రీ కారిడార్‌గా ఏర్పాటు చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఇండస్ట్రీ కారిడార్ ఏర్పాటు చేయడం ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. దీని ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం అయితాయని తెలిపారు. లేకుంటే యువతకు ఉపాధి అవకాశాలు లేక వ్యసనాలకు బానిసై చెడు మార్గాలు పట్టే ప్రమాదాలు ఏర్పడుతున్నాయన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు కాలేదన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాలు పెంచకుండా నెలల తరబడి రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం పోసి ఎదురుచూస్తున్నారన్నారు. వెంటనే రైతులు పండించిన వరి ధాన్యానికి కొనుగోలు చేసి మద్దతు ధర కల్పించి రూ.500 బోనస్‌తో వెంటనే మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే రైస్‌మిల్లుల వద్ద మూడు నుండి నాలుగు కిలోల ధాన్యాన్ని కటింగ్ చేస్తున్నారని, ఎలాంటి కటింగ్ లేకుండా మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అహల్య రాపర్తి రాజు, సాంబరాజు, యాదగిరి జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, సుంచు విజేందర్, సీనియర్ నాయకులు ఎండి.దస్తగిరి, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, పందిళ్ళ కళ్యాణి, మంగ బీరయ్య, బాల్నె వెంకట మల్లయ్య, పల్లెర్ల లలిత, బొట్ల శ్రావణ్, పాముకుంట్ల చందు, పాము శ్రీకాంత్, పగిడిపల్లి బాలమణి, గుండె మల్లేష్, బూడి దంజమ్మ చీర రజిత, ఎర్ర అనిత, ఎర్ర రజిత, భూనాద్రి వెంకటేష్, ధరావత్ మహేందర్, కచ్చగళ్ళ వెంకటేష్, పి.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమిస్తూనే సీపీఐ(ఎం)ను అగ్రభాగాన నిలుపుదాం..

హామీలు విస్మరిస్తే పోరాటాలు తప్పవు..

సీసీఐ ద్వారానే పత్తి కొనుగోళ్లు నిర్వహించాలి

ఎనిమిదవ మండల మహాసభలో

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్





కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హామీలు విస్మరిస్తే పోరాటాలు తప్పవని, బూర్జువా వ్యవస్థలో స్వేచ్ఛా, శక్తి ఉండదని, గ్రామాల్లో సీపీఐ(ఎం)పార్టీ, ప్రజా సంఘాల బలోపేతానికి కార్యకర్తలు కంకణబద్దులు కావాలని, రాబోయే కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, స్థానిక సమస్యలపై ఉద్యమిస్తోనే, సీపీఐ(ఎం) పార్టీని అగ్రభాగాన నిలపాలని జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) 8వ మండల మహాసభ మంగళవారం మండలంలోని రంగరాయిగూడెం గ్రామంలో సీతారాంఏచూరినగర్‌లో జరిగింది. ఈమహాసభకు అధ్యక్ష వర్గంగా కుర్ర ఉప్పలయ్య, భాస్కర్‌లు వ్యవహరించారు. తొలుత మహాసభల ప్రారంభ సూచికంగా పార్టీ సీనియర్ నాయకులు నెలమంచ వెంకట్‌రెడ్డి సీపీఐ(ఎం) పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన మహాసభకు ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పాల్గొని మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం ఉద్రేకపూరిత ప్రసంగాలు చేస్తున్నదని విమర్శించారు. కులాలు, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తోందన్నారు. మతోన్మాద విధానాలను అవలంభిస్తూ దేశాన్ని విచ్ఛిన్నం చేస్తుందని, దేశాన్ని పాలిస్తున్న బీజేపీ ప్రజలకు చేసిన అభివృద్ధిని చెప్పుకోవాలే కాని విద్వేషపు మాటలు దేశ ప్రగతికి ఏమాత్రం మంచిది కాదన్నారు. దేశ జనాభాలో సగానికి పైగా వెనుకబడిన తరగతుల, ఆర్థిక సామాజిక స్థితిగతుల గూర్చి సరైన సమాచారం కేంద్రం వద్ద లేదన్నారు. సీపీఐ(ఎం) పార్టీగా దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి, వెనుకబడిన తరగతుల సమగ్ర సమాచారాన్ని సేకరించి, వారి అభివృద్ధికి తగుచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోడీ దేశసంపదను అంబాని, అదాని వంటి కార్పోరేట్ శక్తులకు కట్టబెడుతూ ప్రజాసమస్యలను విస్మరించారన్నారు. హిందూరాజ్యం అంటూ హిందువులను రెచ్చగొడుతూ మనుధర్మ శాస్త్రంతో రాచరికపు పాలనను తీసుకొచ్చేందుకు కుట్ర చేస్తుందన్నారు. బీజేపీ ఎన్నికల్లో ఇచ్చిన ఏఒక్క వాగ్దానాన్ని అమలు చేయకుండా మతం పేరుతో దుర్మార్గపు పాలన కొనసాగిస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సారథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి పాలన పట్ల తీవ్ర అసంతృప్తి పెరుగుతుందన్నారు. హైడ్రా పేరుతో పేదలు కట్టుకున్న ఇండ్లను ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే బలవంతంగా తొలగించడం సమంజసం కాదన్నారు. రైతులకు రుణమాఫీని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కేవలం 18 వేల కోట్ల రూపాయలు మాత్రమే రుణమాఫీ చేసి చేతులు దులుపుకుందన్నారు. డబ్బుల కొరత, సాంకేతిక కారణాల పేరుతో రుణమాఫీ చెల్లింపులు తీవ్ర జాప్యం చేస్తుందని, నేటికీ రైతు భరోసా ఊసే లేదని వాపోయారు. ఎలాంటి షరతులు లేకుండా పూర్తిస్థాయిలో రూ. 2లక్షల ఇచ్చిన హామీమేరకు రుణమాఫీ చేయాల్సిందేనన్నారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను పెంచకుండా, రైతులు కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యం తూకం వేయకుండా తేమ పేరుతో కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. రైస్ మిల్లుల వద్ద మూడు నుంచి నాలుగు కిలోల ధాన్యాన్ని కటింగ్ చేసే పద్ధతిని మానుకోవాలని, లేనిపక్షంలో సీపీఐ(ఎం) పార్టీ రైతులను ఏకం చేసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. కమ్యూనిస్టు సిద్ధాంతం ప్రకారం మార్క్సిజం, లెనినిజం, అంగీకరించినవాడే నిజమైన కమ్యూనిస్టు అన్నారు. సమాజంలో ఆధిపత్యం, దోపిడి, పీడన ఉన్నంతకాలం కమ్యూనిస్టు సిద్ధాంతం సజీవంగా ఉంటుందన్నారు. కమ్యూనిస్టు లేకుండా దేశానికి భవిష్యత్తు లేదన్నారు. అధికార పార్టీలు చేసే భ్రమలు, వాగ్దానాలతో ప్రజలు బలపరిచిన సమయం వచ్చినప్పుడు కమ్యూనిస్టుల సారథ్యంలో సమస్యలపై నిలదీస్తున్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టు బలం పెరుగుతుందన్నారు. పక్కనే గల శ్రీలంకలో కమ్యూనిస్టు పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. మతం పేరుతో రాజకీయాలు చేస్తున్న బీజేపీ ప్రభుత్వపు మతోన్మాద రాజకీయాలను ప్రజలు తిప్పికొట్టాలని, లేదంటే దేశానికి ప్రమాదం జరుగుతుందన్నారు. అమరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమంలో త్యాగాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈమహాసభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, ఇర్రి అహల్య, మండల కార్యదర్శి మునిగెల రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కొడెపాక యాకయ్య, మండల కమిటీ సభ్యులు దైద రాములమ్మ, కత్తుల రాజు, మంద మహేందర్, పొలాసు పరమేష్, సిద్దుల సుదర్శన్, ఇదునూరి యాకయ్య, రంగరాయగూడెం గ్రామ కార్యదర్శి మునిగె నర్సింహులు, అక్కపల్లి గూడెం గ్రామ కార్యదర్శి యార మోహన్, సముద్రాల గ్రామ కార్యదర్శి కత్తుల రాజు, శివునిపల్లి గ్రామ కార్యదర్శి రాంబాబు, శాఖ కార్యదర్శులు పిట్టల నరేందర్, నేలమంచ రాంరెడ్డి, వంగపండ్ల సోమయ్య, రామగోని సతీష్, పొలాసు కిష్టయ్య, తోడంగల ఐలయ్య, లింగనబోయిన రాజు, దాసరి కొమురయ్య, చట్ల రాజు, దైద కుమార్, అనుముల ఎల్లయ్య, యార కొమురెల్లి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పక్షపాతి ప్రభుత్వం

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-జఫర్‌గఢ్





పేద ప్రజల పక్షాన నిలిచే ప్రభుత్వం, ప్రజా పక్షపాతి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండలానికి సంబం ధించిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు 30 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు రూ.30లక్షల 3వేల 490 విలువగల చెక్కులను, 34మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు రూ.10 లక్షల 56వేల విలువగల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా నిలవడమే కాదు వారి అభివృద్దే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. త్వరలోనే రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయన్నారు. రాజకీయాలకతీతంగా నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా పాలన లక్ష్యమని తెలిపారు. రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్నా పేద ప్రజల సంక్షేమానికి ఆటంకం కలగకూడదనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజులలో అర్హులైన ప్రతీఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు, మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, తహసీల్దార్ శంకరయ్య, ఎంపీడీవో సుమన్, మార్కెట్ డైరెక్టర్లు భూక్య సురేష్, ఇల్లందుల బాబు, ఆయేషా బేగం, పార్టీ కార్యకర్తలు నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఘనంగా కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-జనగామకలెక్టరేట్



జనగామ డీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కొమ్మూరి ప్రతాప రెడ్డి తనయుడు, యువ నాయకులు ప్రశాంత్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు మంగళవారం డీసీసీ ఆఫీస్‌లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో యువత, ప్రజలతో కలిసిపోయిన విధానాన్ని, కష్టపడిన తీరును గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో మంచి నాయకుడిగా ఎదిగి జనగామ ప్రజలకు అండగా ఉండాలని, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు చేకూరాలని కోరుకున్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్, జనగామ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, కౌన్సిలర్ గాదపాక రామచంద్రం, నర్మెట్ట మండల అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీనారాయణ, మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు బడికి ఇందిరా కిష్టస్వామి, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ బోట్ల నరసింహారావు, సోషల్ మీడియా జనగామ జిల్లా కన్వీనర్ దాసరి క్రాంతి, ఈదులకంటి వెంకట్‌రెడ్డి, వికలాంగుల సంఘం అధ్యక్షులు మేకల సమ్మయ్య, కిసాన్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మోటే శ్రీనివాస్, అర్షద్ రహమాన్, బంగి భాస్కర్, కట్ట కృష్ణ, మోర్తాల ప్రభాకర్, ఆముదాల మల్లారెడ్డి, చిక్కుడు వెంకటేశ్, జనగామ పట్టణ మైనార్టీ అధ్యక్షులు మొహమ్మద్ ఇస్మాల్, జాయింట్ సెక్రెటరీ జబ్బర్, యాదగిరి, విజయ్ యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రకాష్, ప్రభాకర్, రఘు, అరవింద్, ప్రవర్దన్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీకి చెత్త మీద శ్రద్ధ లేదు..!





బతుకమ్మ కుంటలో.. శుభ్రం చేసి నిరసన తెలిపిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-జనగామ

జనగామ మున్సిపాలిటీ అధికారులకు, పాలక మండలికి డ్రైనేజీ, చెత్త, పారిశుధ్యంపై శ్రద్ధ లేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. మంగళవారం సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం 6:30 గంటల నుండి 8 గంటల వరకు సీపీఐ(ఎం) కార్యకర్తలు బతుకమ్మ కుంట దుర్గమ్మ గుడి ఆవరణలో ఎక్కడికక్కడ పేరుకుపోయిన విస్తారాకులు, పాత బట్టలు, చెత్త చెదారం, తాగుబోతులు తాగి పడేసిన బ్రాండీ, లిక్కర్, బీరు సీసాలను ఏరివేశారు. అనంతరం వాటిని టాటా ఏసీ నిండా నింపి మున్సిపల్ కార్యాలయానికి తీసుకువెళ్లి కార్యాలయం ముందు చెత్త బండిని నిలబెట్టి నిరసన తెలిపారు. అనంతరం చెత్తను డంపింగ్ యార్డ్‌కు తరలించారు. అక్కడికి చేరుకున్న మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లకు శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ గోపయ్యకు జనగామ పట్టణంలో పేరుకుపోయిన చెత్త నిల్వల గురించి తెలిపి అసహనం వ్యక్తం చేశారు. అనంతరం సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మోకు కనకారెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని బతుకమ్మ కుంట పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచి వాకర్స్‌కు, దుర్గమ్మ గుడికి వచ్చే భక్తులకు ఆహ్లాదకరం, ఆనందకరంగా ఉండే విధంగా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జనగామ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అందుకోసం మున్సిపల్ శానిటేషన్ కార్మికులను, సిబ్బందిని పెంచి పట్టణ పౌరులకు మెరుగైన పౌర సేవలందించాలన్నారు. చెత్త నిల్వల వల్ల దోమలు, ఈగలు పెరుగుతున్నాయని, దోమల బారినబడి డెంగీ జబ్బులు వచ్చి చనిపోయిన వారు అనేకమంది ఉన్నారని, రోగాల బారిన పడి ఆస్పత్రుల పాలై లక్షలాది రూపాయలు ఖర్చు చేసుకొని ఆర్థికంగా నష్టపోయిన వారు కోకొల్లలు అని తెలిపారు. వారం రోజులలో జనగామ పట్టణాన్ని చెత్తరహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని లేకుంటే సీపీఐ(ఎం) పార్టీ కార్యకర్తలు ప్రజలను సమీకరించి ప్రత్యక్ష కార్యాచరణ చేపట్టి సేకరించిన చెత్తను మొత్తం మున్సిపాలిటీ ఎదుట ఉంచుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, సీనియర్ నాయకులు ఎండి దస్తగిరి, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, పాము శ్రీకాంత్, పందిళ్ళ కళ్యాణి, పల్లెర్ల లలిత, పగిడిపల్లి బాలమణి, సీపీఐ(ఎం) శాఖా కార్యదర్శులు కచ్చ గళ్ళ వెంకటేష్, ధరావత్ మహేందర్‌నాయక్, జి.సుధాకర్, భూనాద్రి వెంకటేష్, ఎండి.మైబెల్లి తదితరులు పాల్గొన్నారు.

భిక్షపతికి సీపీఐ(ఎం) నాయకుల పరామర్శ..

నవతెలంగాణ-బచ్చన్నపేట:



బచ్చన్నపేట మండలం పుల్లగూడెం గ్రామంలో సోమవారం జరిగిన ఊర కుక్కల దాడిలో మేకపిల్లలు చనిపోయిన కుటుంబం యజమాని మేడమైన భిక్షపతిని సీపీఐ(ఎం) బృందం పరామర్శించి ఆయన కుటుంబానికి భరోసానిచ్చారు. ఈసందర్భంగా మండల కమిటీ సభ్యులు తాడం రాములు మాట్లాడుతూ ఊర కుక్కలు, కోతుల దాడులను అరికట్టాలని, గ్రామ సెక్రెటరీ స్పెషల్ ఆఫీసర్ దీనిపై స్పందించి చర్య తీసుకోవాలన్నారు. లేదంటే సీపీఐ(ఎం)పార్టీగా ప్రజలను సమీకరించి పంచాయతీ బోర్డుపై ధర్నా చేస్తామని హెచ్చరిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మన్నె కల్పన అమ్మరాజు నర్సింహులు, ముచ్చెనపల్లి కుమార్, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరకు జన్మదిన శుభాకాంక్షలు తెలిసిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-లింగాలఘనపురం

హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, పీసీసీ ప్రధాన కార్యదర్శి, సింగపురం ఇందిరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మంగళవారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో మండల ఇన్‌ఛార్జ్ బూడిది సదానందం, ధీకొండ రాజు, బీసీ సెల్ మం డల అధ్యక్షుడు బండ రమేష్, మంతపురం ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



ప్రధాన సలహాదారు నరేందర్‌రెడ్డిని కలిసిన పోరెడ్డి మల్లారెడ్డి

నవతెలంగాణ-లింగాలఘనపురం

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రధాన సలహాదారులు వేంనరేందర్ రెడ్డిని హైదరాబాద్‌లోని వారి నివాసంలో మంగళవారం మర్యాదపూర్వకంగా లింగాలగణపురం స్థానిక నేత, కాంటెస్టెడ్ జడ్పీటీసీ పోరెడ్డి మల్లారెడ్డి కలిశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మహబూబాబాద్
బుధవారం నవంబర్ 13, 2024
www.navatelangana.com

నేటి సీపీఐ(ఎం) మండల మహాసభను జయప్రదం చేయండి

మండల కార్యదర్శి మలేడి కోటయ్య



నవతెలంగాణ-కురవి

సీపీఐ(ఎం) కురవి మండల 8వ మహాసభ బుధవారం రాజోలు గ్రామంలో నిర్వహిస్తున్నట్లు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మలేడి కోటయ్య తెలిపారు. మహాసభ చల్లగోల్ల లక్ష్మినగర్‌లో పిట్టల దర్గయ్య ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈమహాసభలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు పాల్గొంటారని తెలిపారు. ఈమహాసభలకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి సుమారు 150 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. గత మూడు సంవత్సరాల కాలంలో సీపీఐ(ఎం) నిర్వహించిన పోరాటాలు, ఉద్యమాలను సమీక్ష చేసుకొని రాబోయే కాలంలో పార్టీ మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి పోరాటాలను నిర్వహిస్తుందన్నారు. అలాగే మండలంలో సీపీఐ(ఎం) ముందుకు పోవడానికి కార్యాచరణను రూపొందిస్తుందని ఆయన తెలిపారు. ఈమహాసభల సందర్భంగా జరిగే ప్రారంభ సభను జయప్రదం చేయాలని కోటయ్య కోరారు.

టీఎస్ యూటీఎఫ్ మహబూబాబాద్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మహబూబాబాద్

టీఎస్ యూటీఎఫ్ మహబూబాబాద్ మండల నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు ఎ.మురళీకృష్ణ ప్రకటించారు. మహబూబాబాద్ మండల అధ్యక్షునిగా మేకల కుమార్, ప్రధాన కార్యదర్శిగా కె.రాజశేఖర్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఉపాధ్యక్షులుగా కోటూరు శ్రీనివాస్, మహిళా ఉపాధ్యక్షురాలుగా బి.సౌభాగ్య కోశాధికారిగా సోమేశ్వరరావు, ఆడిటర్‌గా ఎండి.షబ్బీర్, కార్యదర్శులుగా భరత్ కుమార్, జి.రామ్ సిహెచ్. కృష్ణయ్య, బి.వెంకన్న, ఎస్.నాగేశ్వరరావు, ఇ.సునీత, తాటికొండ వీరబ్రహ్మంలను ఎన్నుకున్నారు. ఈమండల మహాసభలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కే.యాకూబ్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు బాణోతు హరి నాయక్, సీనియర్ కార్యకర్తలు ఇమామ్, సంజీవ, మైసయ్య, ఎస్.రాణి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంటీవో లోన్స్‌ని సీకేసీసీ లోన్స్‌కు మార్చాలి

డీసీసీబీ చైర్మన్‌కు వినతి..



నవతెలంగాణ-బయ్యారం:

ఖమ్మం జిల్లా సెంట్రల్ బ్యాంకులో డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర్ రావును మంగళవారం బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి కలిసి ఎంటీవో లోన్స్, సీకేసీసీ లోన్‌కి మార్చుటకు రుణం మంజూరు చేయాలని వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా వారితో మాట్లాడుతూ గతంలో ఓవర్ డ్యూ అయినా లోన్లను సీకేసీసీ లోన్ కిందకు అర్హులైన సభ్యులను మార్చుటకు కొంత రుణం మంజూరు చేశారు కాని ఆ సమయంలో రైతులెవరూ ముందుకు రాలేదని ప్రస్తుతం బయ్యారం సంఘంలో డైరీ లోన్స్ 44 మంది రైతులకు రూ.47,31,410/- ఓవర్ డ్యూ అప్పు ఉందని, టూ వీలర్ లోన్స్ 94 మంది రైతులకు రూ.72,94,157/- ఓవర్ డ్యూ అప్పు ఉందని, ఎల్‌టీ లోన్స్ 23 మంది రైతులకు రూ.14,47,661/- ఓవర్ డ్యూ అన్నీ లోన్స్ కలిపి మొత్తం అప్పు రూ.1,34,73,228/- ఓవర్ డ్యూ ఉన్నందున రైతులు తిరిగి వారి లోన్లను సీకేసీసీ లోన్లకు మార్చుకొనుటకు ముందుకు వస్తున్నారు కాబట్టి సెంట్రల్ బ్యాంకు నుండి కొంత రుణం మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘం సీఈవో పాల్గొన్నారు.

మధ్య దళారీలకు ధాన్యం అమ్మవద్దు..

కాంగ్రెస్ యువనేత నూకల అభినవ్‌రెడ్డి



నవతెలంగాణ- మరిపెడ

మరిపెడ మండలంలోని పురుషోత్తమాయగూడెంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ సమైక్య సంఘం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ డోర్నకల్ నియోజకవర్గ యువనేత నూకల అభినవ్ రెడ్డి మంగళవారం ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల మేలు కోరే ప్రభుత్వమన్నారు. గ్రామాల్లో దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతుల మేలు కోసమే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని, ఈకేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఏవో వీరాసింగ్, ఎపిఎం రాములు, మాజీ సర్పంచ్ పటేల్ దుర్గయ్య, రాము, రామ్మూర్తి, శ్రీనివాసచారి, రాములు, ఏఈఓ, సీసీ చందు నాయక్, తదితరులు ఉన్నారు.

డీడీని సరెండర్ చేయాలని పీవోకు వినతి



నవతెలంగాణ-కొత్తగూడ

మహబూబాబాద్ జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సైదా మాలోతు తన విధులను నిర్వర్తించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తూ అందుబాటులో ఉండకుండా ఫిర్యాదు దారులకు నిరుపయోగంగా ఉంటున్నారని, కార్యాలయం పరిధిలో గల పాఠశాలలు హాస్టల్స్‌ను సందర్శించడం లేకపోవడంతో వాటి యొక్క పని తీరులో ఎలాంటి మార్పులు రాకపోగా విద్యాభివృద్ధి కుంటుబడుతుందని, ఆయనను హెడ్ ఆఫీస్‌కు బదిలీ చేసి జిల్లా కార్యాలయానికి చిత్తశుద్ధితో పని చేసే అధికారిని నియమించి గిరిజన సంక్షేమాన్ని మరింత మెరుగుపరచాలని తుడుందెబ్బ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా పీవో సానుకూలంగా స్పందించి సమస్యను పరిశీలన చేసి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కో-కన్వీనర్‌లు ఆగబోయిన రవి, పడిగే నాగేశ్వర్‌రావు, సిద్దబోయిన సంజీవ్, పోడెం బాబు, ఈక విజయకుమార్‌లు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణులను అవమానపరిచే విధంగా కులగణన

కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత



నవతెలంగాణ-తొర్రూరు

కుల గణన సర్వేలో విశ్వబ్రాహ్మణ కుల నామాన్ని చేర్చాలని డిమాండ్ చేస్తూ మంగళవారం విశ్వబ్రాహ్మణులు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేలో విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గాన్ని అవమానపరిచే విధంగా కులం పేరు ప్రస్తావన లేకుండా సర్వే ఫామ్ లో కేవలం వృత్తులకు కోడ్ లు కేటాయించి వర్గీకరణ చేపట్టడం శోచనీయమని తొర్రూరు మండల విశ్వబ్రాహ్మణ సంఘీయులు వ్యతిరేకించారు. కుల ప్రాతిపదికన బీసీ-బీ సీరియల్ నెం.21లో విశ్వబ్రాహ్మణులుగా చేర్చి నటువంటి ప్రభుత్వం కులగణన సర్వేలో మాత్రం విశ్వబ్రాహ్మణ పదం తొలగించడం సమంజసం కాదన్నారు. కావున వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఇట్టి సర్వే ఫారంలో వృత్తి నామాలను తొలగించి విశ్వబ్రాహ్మణ అనే పదాన్ని చేర్చి ఒకే కోడ్‌ను కేటాయించాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశామని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో చెన్నోజు విజయకుమారాచార్యులు, గెల్లపల్లి సోమ సత్తయ్యాచార్యులు, కల్లూరి నాగేంద్రాచార్యులు, దేవరకొండ శ్రీనివాసాచార్యులు, తంగెళ్లపల్లి పూర్ణాచార్యులు, దేవరకొండ కృష్ణ ప్రసాద్, తంగెళ్ల పెళ్లి విష్ణు, మామిండ్ల పల్లి నగేష్, ముత్తోజు వినయకుమార్‌శర్మ పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించేవిధంగా కృషి చేయాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంకు వినతి



నవతెలంగాణ-గార్ల:

గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించే విధంగా, కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంకు మంగళవారం వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా ఆసంఘం జిల్లా అధ్యక్షులు బండ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న కార్మికులకు నెలానెలా వేతనాలు అందక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. 51వ జీవోను సవరించి, 60వ జీవో ప్రకారం వేతనాలు ఇచ్చే విధంగా,౨ ౦ండవ పీఆర్‌సీ పరిధిలోకి కార్మికులను తీసుకోవాలని, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో మండల అధ్యక్ష, కార్యదర్శులు పిడమర్తి దాస్, దస్తాగిరి, జి పి కార్మికులు ఉన్నారు.

దేశ రాజకీయాల్లో ప్రత్యామ్నాయం ఎర్రజెండానే..

బీజేపీ విధానాలు ఎండ కట్టాలి
కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి
సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్

దేశవ్యాప్తంగా బీజేపీ విధానాలతో ప్రజలు విసుగెత్తిపోయారని, దేశానికి దిశా నిర్దేశం చూపేది ఎర్రజెండాయేనని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య అన్నారు. సీపీఐ(ఎం) మహబూబాబాద్ పట్టణం 14వ మహాసభ మంగళవారం మహబూబాబాద్‌లో వత్య సంఘ భవన ఆవరణలో సూర్ణపు సావిత్రమ్మ వేల్పుల రమీల, కాసాని ఐలయ్య ప్రాంగణంలో నిర్వహించారు. దళిత సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయం నుండి వర్తక సంఘం భవనం వరకు సీపీఐ(ఎం) శ్రేణులు భారీ ప్రదర్శన నిర్వహించారు. సీపీఐ(ఎం) కార్యకర్తలు ఎర్ర దుస్తులు ధరించి కవాతు నిర్వహించారు. మహాసభల ప్రాంగణాన్ని ఎర్రజెండాలతో అలంకరించారు. మహాసభల ప్రాంగణం వద్ద ఏర్పాటుచేసిన సీపీఐ(ఎం) జెండాను సీనియర్ నాయకులు వెలిశాల బ్రహ్మచారి ఆవిష్కరించారు. ఈసందర్భంగా కుమ్మరి కుంట్ల నాగన్న, బానోతు వెంకన్న, చాగంటి భాగ్యమ్మ అధ్యక్షవర్గంగా నిర్వహించిన మహాసభలో జి.నాగయ్య మాట్లాడారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం ప్రజల్లో తీవ్ర అసంతృప్తి పెరిగిపోతుందన్నారు. బిజెపి పాలనలో దేశంలో పేదరికం, నిరుద్యోగం, మహిళలపై అత్యాచారాలు పెరిగిపోయాయన్నారు. కార్పొరేషన్ ఆస్తులు రోజురోజుకు పెరిగిపోతుండగా పేదలు మరింత నిరుపేదలుగా మారిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యవసర ధరలు పెరిగిపోయాయని ప్రజల కనీస కొనుగోలు శక్తి పూర్తిగా తగ్గిపోతుందన్నారు. విద్య, వైద్యం కొనుక్కుంటే తప్ప దొరకని పరిస్థితి నెలకొందన్నారు. దేశంలో బిజెపి మతోన్మాద విధానాల మూలంగా అరాచక పాలన కొనసాగుతుందని, మహిళలకు రక్షణ కరువైందన్నారు. కార్పొరేషన్ శక్తులు బిజెపికి అండదండగా నిలుస్తున్నామయన్నారు. రోజురోజుకీ కార్పొరేట్ శక్తులు పెరిగిపోవడం మూలంగా దేశ ప్రజలు రోజువారి కూలీలుగా మారిపోతున్నారన్నారు. విద్యావంతులైన నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగాలు లేక వలస పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిగ్రీలు, పీజీలు చేసిన యువత రోజువారి కూలీలుగా గడపని దుస్థితి దాపురించిందన్నారు. బిజెపి పార్టీ దేశానికి పట్టిన పీడ అని ఆ పార్టీ దేశానికి ప్రమాదకరమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలన్నారు. రైతాంగానికి పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని, కౌలు రైతులకు రైతుబంధు ఇవ్వాలన్నారు. పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని, అదే భూమిలో రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.ఐదు లక్షలు ఇచ్చి పది లక్షలతో ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు అన్ని వర్గాల ప్రజలకు ఉచిత విద్య, వైద్యం అమలు చేయాలని కోరారు

రాబోయే ఎన్నికల్లో మున్సిపాలిటీపై ఎర్రజెండా ఎగరవేయడమే లక్ష్యం
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మహబూబాబాద్ మున్సిపాలిటీపై ఎర్రజెండా ఎగరేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్క సీపీఐ(ఎం) పార్టీ కార్యకర్త పనిచేయాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఎర్రజెండా ఎగర వేయడం లక్ష్యంతో ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని నిర్దేశం చేశారు. మహబూబాబాద్ పట్టణం పేరుకు మున్సిపాలిటీ జిల్లా కేంద్రం అయినప్పటికీ అనేక సమస్యలకు నిలయాలుగా మారాయని, ఎక్కడ చూసినా సమస్యలు వలయంతో పేద బడుగు బహిన వర్గాల ప్రజలు కనీస వసతులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నప్పటికీ ఈ బూర్జువా రాజకీయ పార్టీలు అంటి ముట్టనట్టుగా వ్యవహరిస్తూ ఎక్కడ వేసిన గొంగడి



అక్కడే అన్న చందంగా ఉందన్నారు. పేద ప్రజల సమస్యలు అంటి ముట్టినట్లుగా వ్యవహరిస్తుందని, పేద ప్రజలకు కష్టజీవులకు అండగా నిలిచేది ఒక ఎర్ర జెండా నేనన్నారు అదేవిధంగా మహాసభలలో రాబోయే రోజుల్లో పేదలేసుకున్న గుడిసెలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని, ఇంటి నెంబర్లను కేటాయించాలని, ప్రతి ఇంటికి తాగునీరు అందించాలని, వీధి దీపాలు, కాలనీలలో పేరుకుపోతున్న పారిశుధ్య పనులను త్వరగా చేపట్టాలన్నారు. మున్సిపాలిటీలో విలీన గ్రామాలలో ఉపాధి హామీ పనులను కొనసాగించాలని, ఇంకా అనేక స్థానిక సమస్యలపై ఉద్యమ పోరాటాలు నిర్వహించడానికి సిద్ధం కావాలన్నారు. ఈమహాసభలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, పట్టణ కార్యదర్శి భానోతు సీతారాంనాయక్ నాయకులు గాడిపెల్లి ప్రమీల, రావుల రాజు హేమా నాయకుడు, అల్లి శ్రీనివాసరెడ్డి, చీపిరి యాకయ్య, గౌని వెంకన్న, ఎమగాని వెంకన్న, తోట శ్రీను, ఎస్‌కే తజ్జు, ఎర్ర శ్రీను, వాంకుడోతు రమాదేవిలు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టాలి



కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పి కొట్టాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో తొర్రూరు, పెద్దవంగర మండలాల కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచి సత్తా చాటాలన్నారు. కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి పట్టుకొమ్మలన్నారు. అబద్ధపు ప్రచారాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్న ప్రతిపక్ష పార్టీలకు దిమ్మతిరిగే సమాధానం ఇవ్వాలని,అందుకు ఆయా గ్రామాల్లో ఉన్న సోషల్ మీడియా కో-ఆర్డినేటర్లను ప్రోత్సహించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. గత ఎన్నికల్లో మహిళలు కీలక పాత్ర పోషించారని స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు గెలుపు పొందాలంటే మహిళలు కీలక పాత్ర పోషించాలన్నారు. నియోజకవర్గంలో యువతకు మంచి ప్రాధాన్యత ఉంటుందన్నారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీతో గెలిపించినట్లు స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈనెల20 వరకు జరిగే సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈసమావేశంలో టీపీసీసీ మాజీ సభ్యుడు కె.నిరంజన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి ముత్తినేని సోమేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యానాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మహిళా బ్లాక్ అధిక్షరాలు పింగిలి ఉష, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యూత్ నాయకులు, సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.



అంత్యక్రియలకు వెళ్లి వస్తూ.. మృత్యువు ఒడిలోకి..!

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు
ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం
అమర్‌సింగ్ తండాలో విషాదం

నవతెలంగాణ-పెద్దవంగర:

అంత్యక్రియలకు వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా తల్లి, కొడుకులు ఇద్దరు మృతి చెందారు. ఈఘటన మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల పరిధిలోని వడ్డెకొత్తపల్లి శివారులో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై క్రాంతి కిరణ్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గంట్లకుంట పరిధి అమర్‌సింగ్ తండాకు చెందిన జాటోతు వెంకన్న (48), తన తల్లి జాటోతు శాంతమ్మ (63) ఇరువురు తమ దగ్గరి బంధువు సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి మండలం, జలాల్‌పురం పరిధి జేత్యానాయక్ తండాకు చెందిన ధరావత్ చంద్రు నాయక్ మృతి చెందారు. తల్లి కొడుకులు ఇద్దరు కలిసి అంత్యక్రియలకు వెళ్లి, తిరిగి వస్తుండగా మార్గమధ్యలో ద్విచక్ర వాహనాన్ని తిరుమలగిరి వైపుగా వెళ్తున్న ఇన్నోవా కారు ఢీకొట్టింది. దీంతో ఇద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందారు. కాసేపట్లో ఇంటికి చేరుకోవాల్సిన తల్లి కొడుకులిద్దరు రోడ్డు ప్రమాదంలో ఒకేసారి మృత్యువు ఒడిలోకి చేరారు. దీంతో తండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబసభ్యులు, బంధువుల రోధనలు మిన్నంటాయి. సంఘటన స్థలాన్ని ఎస్సై పరిశీలించి కారు డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి
సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్
కలెక్టర్ ఆఫీసు ఎదుట వీవోఏల ధర్నా



నవతెలంగాణ-మహబూబాబాద్:

ఐకెపి వీవోఏలుగా పనిచేస్తున్న వారిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, వీవోఏలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లాలోని వివిధ మండలాల ఐకేపీ వీవోఏలు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఈధర్నాకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళ సాధికారత కోసం ప్రభుత్వ పథకాల అమలు కోసం శ్రమిస్తున్న ఐకేపీ వీవోఏలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం రూ.20 వేల వేతనాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వ కాలంలో సమ్మె చేస్తున్న సందర్భంగా వీఏలేలకు మద్దతి ఇచ్చి మేము అధికారంలోకి వస్తే మీ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా, సీతక్క మంత్రిగా ఉన్నారని అందుకోసం వెంటనే వీవోఏల సమస్యలను పరిష్కారించాలన్నారు. బకాయి ఉన్న స్త్రీ నిధి ఇన్సెంటివ్, గ్రామ సంఘం నుంచి ఇవ్వవలసిన రూ.3వేలు వెంటనే ఇవ్వాలని కోరారు. అర్హత కలిగిన వీవోఏలకు సీసీలుగా ప్రమోషన్ ఇవ్వాలని, సెర్ప్ ద్వారా గుర్తింపు కార్డులు, యూనిఫామ్, రూ.10 లక్షల ప్రమాద బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. ల్యాబ్ ట్యాబ్‌లను అందజేయాలని, పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని కోరారు. వీవోఏల సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్దఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. అనంతరం డీఆర్‌డీఏ పీడీకి వినతిపత్రం అందజేశారు. ఈధర్నా కార్యక్రమంలో తెలంగాణ ఐకేపీ ఉద్యోగుల సంఘం (సీఐటీయూ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెలిశాల సుధాకర్, జిల్లా అధ్యక్షులు నీలం కృష్ణవేణి, జిల్లా నాయకులు ఆకుల వసంత, గుగులోత్ హన్మంతు, అనిత, ఉమ, మంజుల, కృష్ణకుమారి, శ్రీను, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

గురువు విధులు నిర్వహిస్తున్న పాఠశాలకు ఎంఈవో తనిఖీ..

గురువును సన్మానించిన ఎంఈవో





నవతెలంగాణ-గూడూరు

ఊహించని అద్భుత ఘట్టం.. గురు వద్ద విద్యా బోధనలు నేర్చుకొని మండలానికి మండల విద్యాధికారిగా విధులు నిర్వహిస్తూ గురువు విధులు నిర్వహిస్తున్న పాఠశాలకు తనిఖీకి వెళ్లిన అద్భుత ఘట్టం మండలంలోని తీగలవేని మండల పరిషత్ పాఠశాలలో మంగళవారం చోటుచేసుకుంది. ఇటీవల మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన రవికుమార్ విధి నిర్వహణలో భాగంగా పాఠశాలల పర్యవేక్షణలో తన చిన్ననాటి ఉపాధ్యాయుడు నమ్మాళ్వార్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న తీగలవేణి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈసందర్భంగా విద్యార్థులతో విద్యాశాఖ అధికారి కొంతసేపు ముచ్చటించారు. కొన్ని ప్రశ్నలు అడిగి సమాధానాలు తీసుకున్నారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నమ్మాళ్వార్ స్పందిస్తూ తన శిష్యుడు ఎంఈఓగా తన పాఠశాలను సందర్శించడం తనకు చాలా ఆనందంగా ఉందని, అదేవిధంగా ఇప్పుడున్న విద్యార్థులు కూడా ఒక లక్ష్యంగా కష్టపడి తమ గమ్యాలను చేరాలన్నారు. ఎంఈఓ రవికుమార్ స్పందిస్తూ తన గురువుతో కలిసి ఈమండలంలో పనిచేయడం తనకు సంతోషంగా ఉందన్నారు. తన గురువుగారిని సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈకార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫారూఖ్, ఉపాధ్యాయులు ధర్మనాయక్, లక్ష్మయ్య, ఉదయ్‌కిరణ్, రేణుక, రాములు, ప్రవీణ్ పాల్గొన్నారు

కదలని వడ్ల రాశులు... ఆందోళనలో రైతులు..



నవతెలంగాణ- దంతాలపల్లి

రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంట కొనుగోలు కేంద్రాలకు తరలిస్తే లారీలు రాక ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రాంతాలలో మూలుగుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాలు వస్తే తడుస్తాయేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో 10 కొనుగోలు కేంద్రాలలో ధాన్యపు రాశులు వెలిశాయి. ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకువచ్చి రోజులు గడిచినా కాంటాలు పూర్తిస్థాయిలో నడవడం లేదని రైతులు మొత్తుకుంటున్నారు. అకాల వర్షాలు వచ్చి తడుస్తాయేమోనని భయపడుతున్నారు. లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి పంటలు పండిస్తే కొనే నాధుడే కరువయ్యాడని రైతులు గగ్గోలు పెడుతున్నారు. గతంలో మాదిరిగా కాకుండా ఒక్కొక్క కేంద్రంలో వేర్వేరుగా ఒక గ్రామంలో సన్నధాన్యాన్ని కొనుగోలు చేయాలని, మరో గ్రామంలో దొడ్డు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వం చెప్పినా కూడా ఇష్టం వచ్చినట్టు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు పండించిన పంటను ఎక్కడ అమ్మాలో అర్థం కాక మధ్య దళారులకే మొగ్గు చూపిస్తూ నష్టానికి అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మ్యాచర్ వస్తేనే కొనుగోలు
ఏఈఓ దీక్షిత్ కుమార్

కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని రైతులు మ్యాచర్ వచ్చే విధంగా తీసుకురావాలని ఏఈవో మురారి దీక్షిత్‌కుమార్ తెలిపారు. సాధ్యమైనంతవరకు మ్యాచర్ ఉన్న వడ్లను కొనుగోలు చేస్తున్నామని ఆయన తెలిపారు.

వరి కొనుగోలు కేంద్రం పరిశీలన

నవతెలంగాణ-బయ్యారం:

మండలంలోని బయ్యారం, కొత్తపేట వరి కొనుగోలు కేంద్రాలను మంగళవారం జాయింట్ కలెక్టర్ లెనిన్ వాస్తల్ తొప్పో సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచి, నియమ నిబంధనలు పాటించి రైతులకు ఇబ్బంది కలగకుండా వరి కొనుగోళ్లు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏవో రాంజీ నాయక్, మండల స్థాయి అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



మాతృస్వామ్య వ్యవస్థ నిర్మాణంతో మహిళల సమస్యల పరిష్కారం

నేదునూరి జ్యోతి, భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

నవతెలంగాణ-కురవి

ప్రకృతిలో మానవ సమాజంలో స్త్రీ సగభాగం కనుక ఆమెకు సమాజంలో సగభాగం హక్కులు, బాధ్యతలు పురుషునితో సమానంగా ఉండాలని నేదునూరి జ్యోతి తెలిపారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కౌన్సిల్ సమావేశం కురవి పార్టీ కార్యాలయంలో పద్మ అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథులుగా నేదునూరి జ్యోతి, ఏపూరి లతదేలు హాజరై మాట్లాడారు.. మాతృస్వామ్య వ్యవస్థ నిర్మాణం కొరకు, స్త్రీ విముక్తి పోరాటాలు విజయవంతం కావాలని, అందుకు మహిళ క్రియాశీల పోరాటాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు, స్త్రీలను లక్షాధికారి చేస్తానని చెప్తున్న పాలకులు ముందుగా మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేస్తూ మహిళా సాధికారికత వైపు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మద్యాన్ని నిషేధించి అశ్లీల సాహిత్యాన్ని సమాచార వ్యవస్థను అరికట్టి, స్త్రీకి రక్షణ కల్పించడం మరింత కఠినం చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మామిండ్ల సాంబలక్ష్మీ



కొరివి మండల కార్యదర్శి కరణం రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ ఫాతిమా యకమ్మ పద్మ, లక్ష్మి రాణి, మాలి, హలిమ, మాధవి, భాగ్యమ్మ, రాజన్న, ఉపేంద్ర, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

సుప్రీమ్ తీర్పు అమలుచేసి మాదిగలకు న్యాయం చేయాలి

• ఎంఎస్‌పి జాతీయ నేత మంద కుమార్

నవతెలంగాణ-గోవిందరావుపేట

రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్ట్ తీర్పును గౌరవించి అమలుచేసి మాదిగలకు న్యాయం చేయాలని ఎంఎస్‌పి జాతీయ నేత మంద కుమార్ అన్నారు. మంగళవారం మండలం లోని పస్రా గ్రామంలో ఎంఎస్‌పి మండల సమావేశం ములుగు జిల్లా అధ్యక్షుడు మడిపెల్లి శ్యాంబాబు అధ్యక్షతన జరిగింది. మంద కుమార్, వేల్పుల సూరన్న, బొడ్డు దయాకర్, ఎంఆర్‌పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొర్ర బిక్షపతి పాల్గొన్నారు. ముందుగా మంద కుమార్ మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం దేశంలోనే తెలంగాణ మొదటి ముఖ్యమంత్రిగా ఎస్సీల వర్గీకరణ ప్రకారం విద్య ఉద్యోగ రంగాలలో వర్గీకరణ అమలు చేసి మాదిగలకు న్యాయం చేస్తామని ప్రకటించి ఎస్సీల వర్గీకరణ లేకుండా డిఎస్‌సి టీచర్ ఉద్యోగాలు 11062 అమలు చేసి మాదిగలకు అన్యాయం చేశారని ఆరోపించారు. మంద కృష్ణ నాయకత్వం లో డిసెంబర్ 21న హైదరాబాద్‌లో మాదిగల ధర్మ యుద్ధ మహా సభ ను నిర్వహిస్తున్నామని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ ఎమ్మెస్పీ జాతీయ నాయకులు ఇరుగు పైడి, ఎమ్మార్పిఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు పుల్లూరి కర్ణాకర్, ఎంఎస్‌ఎఫ్ ములుగు జిల్లా అధ్యక్షుడు పేరాల బలరాం పాల్గొన్నారు. అనంతరం మండలం కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంఆర్‌పి ఎస్ మండల అధ్యక్షులుగా ఎనగదుల మొగులయ్య, ప్రధాన కార్యదర్శిగా బొచ్చు



అరవింద్, ఎంఎస్‌పి అధ్యక్షులుగా పాసుల భద్రయ్య, అధికార ప్రతినిధి. బుర్రి వెంకటేష్, ఎంఎస్‌ఎఫ్ అధ్యక్షులుగా పెండ్యాల విజయ్, ప్రధాన కార్యదర్శి గాంగరపు అశ్వనీ తేజ్, ఎంఆర్‌పీఎస్ జిల్లా కమిటీ సభ్యులు తొకల రాంబాబు, కొయ్యాడ శ్రీకాంత్ నద్దునూరి రతన్, మచికలపూడి రతన్, తదితరులు పాల్గొన్నారు.

యువత మత్తుపదార్థాలకు బానిస కావొద్దు

• జిల్లా సంక్షేమశాఖ అధికారి కూచన శిరీష

నవతెలంగాణ- ములుగు

యువత మత్తుపదార్థాలకు బానిస కావొద్దు అని జిల్లా సంక్షేమశాఖ అధికారి కూచన శిరీష అన్నారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం లేని సమాజ స్థాపన లక్ష్యంగా వరంగల్ నెహ్రూ యువ కేంద్రం, ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మంగళ వారం మాదకద్రవ్యాల నియంత్రణపై ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సెమినార్ హాల్లో వర్క్ షాప్ నిర్వహించారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ కవిత అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి శిరీష పాల్గొని మాట్లాడారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, గంజాయి డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు యువత అలవాటు పడకుండా ఆరోగ్యాన్ని ధృడంగా ఉంచుకోవాలని, దేశ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా నార్కోటిక్స్



సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా ఉండడానికి సూచనలు చేశారు. పిపిటి ప్రెజెంటేషన్‌తో యువతకి మాదక ద్రవ్యాలు తీసుకుంటే యువత, విద్యార్థుల జీవితంలో ఏలాంటి అనర్థాలు జరుగుతాయో వివరించారు. ప్రముఖ సైక్రియాటిస్టు నమ్రత మాట్లాడుతూ యువత ఎక్కువగా గంజాయి మత్తులో పడి జీవితాలను పాడు చేసుకుంటున్నారని, క్షణిక ఆనందం కోసం నిండు జీవితాన్ని బలి చేసుకోవద్దని సూచించారు. రిసోర్స్ పర్సన్ జంగిలి ఓంకార్ మాట్లాడుతూ ఎవరైనా మాదక ద్రవ్యాలు సేవిస్తూ కనిపిస్తే డయల్ 100కు గానీ, హెల్ప్ లైన్ నంబర్ 1933కు తెలియజేయాలని సూచించారు. అనంతరం యువతతో అధికారులు ప్రతిజ్ఞ చేపించి కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపల్లి మధు, అధ్యాపక బృందం డాక్టర్ ఎం అనిల్‌కుమార్, డాక్టర్ సీహెచ్ భాస్కర్, డాక్టర్ రాధిక, డాక్టర్ శిరీష, డాక్టర్ సరిత, డాక్టర్ ఉదయశ్రీ, తేజులత, డాక్టర్ పి నాగమణి, ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి కే లక్ష్మయ్య, రామారావు పాల్గొన్నారు.



'జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు'

నవతెలంగాణ- ములుగు

పుట్టినరోజు జరుపుకుంటున్న ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ కి హన్మకొండ తన నివాసంలో మంగళవారం రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ జన్మదిన వేడుకలు జరిపి సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సేవా కార్యక్రమాలు చేస్తూనే యువతలో స్ఫూర్తిని నింపి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష అభ్యర్థి ఇస్సార్ ఖాన్, మాజీ ఎంపీటీసీ తిరుపతి రెడ్డి, నల్లెల్ల భరత్ కుమార్, లక్కీ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

14 నుండి 20 వరకు గ్రంథాలయ వారోత్సవాలు

• జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు బానోతు రవిచందర్

నవతెలంగాణ -ములుగు

57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు గ్రంథాలయాలు విజ్ఞాన బండాగారమని జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు బానోతు రవిచందర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ... వారం రోజుల పాటు జరిగే వారోత్సవాలలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 14వ తేదీన ముఖ్య అతిథిచే వారోత్సవాల ప్రారంభం కార్యక్రమం, 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్‌ను స్మరించుకునే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. 17న విద్యార్థులకు వ్యాసరచన పోటీ, 18న వకృత్వ పోటీ, 19 మహిళా దినోత్సవంలో రంగోలి పోటీ, 20న ముగింపు కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాలలో విద్యార్థులు, మేధావులు అన్ని రంగాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

అధైర్య పడొవద్దు బీఆర్ఎస్ ఆదుకుంటుంది

• మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదుకర్

నవతెలంగాణ-మల్హర్‌రావు

అధైర్య పడొద్దు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన తాడిచెర్లలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన తమ్మిశెట్టి సత్యనారాయణ, బండారి నరసింహ రామయ్య, కామ శ్రీనివాస్ కుటుంబాలను పరామర్శించి మ తుల చిత్రపటాలకు నివాళులర్పించారు. అధైర్య పడొవద్దు బీఆర్ఎస్ అన్నివిధాలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గొనె శ్రీనివాసరావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ చెప్యాల రామారావు, మాజీ సర్పంచ్ బూడిద మల్లేష్, బీఆర్ఎస్ నాయకులు యాదగిరి రావు,రాజేశ్వర్ రావు,బూడిద సదయ్య, అక్బర్, మధు, కుమార్, బాలయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్రములో కోడేల అశోక్, శ్రీను తండ్రి కోడెల నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను మంగళవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అల్లం రవీందర్, మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్, ఆధ్వర్యంలో మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ముచినిపర్తి గ్రామానికి చెందిన కందికొండ పోచయ్య సదయ్య తండ్రి జంగలయ్య మరణించగా వారి ప్రార్థివ దేహానికీ నివాళులు అర్పించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బీఆర్ఎస్ మండల నాయకులు పిట్ట సురేష్ ఎరుకొండా రాజేందర్‌గౌడ్, దామెర రాజు, ఇంగిలి నరసింగరావు, దామెర సాంబయ్య, నోముల నాగరాజు, చిన్నల వెంకన్న, అన్నారపు రమణ, సముద్రాల కొమురయ్య కంకల రాజకొమురు, తదితరులు పాల్గొన్నారు.

గోవిందనాయక్, శ్రీనివాస్ పరామర్శ

నవతెలంగాణ - ములుగు

నర్సంపేట బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి కంటి ఆపరేషన్ అయిన విషయం విధితమే. ఈసందర్భంగా వారిని ములుగు గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవిందనాయక్, బీఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్ మంగళవారం పరామర్శించి యోగక్షేమాలను తెలుసుకున్నారు. వారి వెంట మహమ్మద్ గౌస్‌పల్లి మాజీ ఎంపీటీసీ జన్నరపు శ్రీనివాస్, మల్లంపల్లి గ్రామశాఖ అధ్యక్షులు చీదర సంతోష్, మొహమ్మద్, కార్యకర్తలు ఉన్నారు.

మంత్రి సీతక్క చొరవ చూపాలి

• దళితబంధు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోగిల మహేష్

నవతెలంగాణ- ములుగు

2వవిడత దళితబంధు పథకం ద్వారా ములుగు జిల్లాలో ఎంపికైన లబ్ధిదారులందరికీ ములుగు జిల్లా కలెక్టర్ అకౌంట్లో ఉన్న డబ్బులను వెంటనే లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసేలా పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క చొరవ చూపాలని దళితబంధు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోకిల మహేష్ కోరారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 11 నెలలుగా గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఎన్నో శాంతియుత ఉద్యమాల ద్వారా తమ ఆకాంక్షను రాష్ట్ర ప్రభుత్వానికి వినిపించామని అన్నారు. ఉపముఖ్యమంత్రి దళిత బంధు పథకాన్ని కొనసాగిస్తూ రూ.2000 కోట్లను పోటాన్ ఎకౌంట్ బడ్జెట్లో కేటాయించినట్లు తెలిపారు. మధిర నియోజకవర్గం లోని చింతకాని మండలానికి దళితబంధు నిధులు ఇటీవల విడుదల చేసినట్లు తెలిపారు. ములుగు నియోజకవర్గంలో దళిత బిడ్డలను ఆదుకునేలా చొరవ తీసుకోవాలని కోరారు. అలాగే అంబేద్కర్ పథకాన్ని కూడా ప్రారంభించి రాష్ట్రంలోని ప్రతి దళిత కుటుంబానికి రూ.12 లక్షలు అందించాలని కోరారు.

కొనసాగుతున్న సామాజిక ఆర్థిక సర్వే

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని సామాజిక ఆర్థిక సర్వే రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మొత్తం మండలంలోని 11వేల47 గృహాలు ఉండగా ఇప్పటివరకు 3842 సర్వే పూర్తయినట్లు ఎంపీడీవో వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు. మండలంలోని 18 గ్రామపంచా యతీలు ఉండగా 74 బ్లాక్ విభజించి సుమారు 150 మందికి ఒక ఎన్యుమటర్లు నియమించి ఈ సర్వే చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో ప్రతి ఇంటిని సర్వే చేయాలని తెలిపారు.

పిచ్చికుక్క దాడిలో నలుగురికి గాయాలు

నవతెలంగాణ-మంగపేట

పిచ్చికుక్క దాడి చేసిన ఘటనలో నలుగురికి గాయాలైన సంఘటన మంగళవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. సంఘటన వివరాలు ఎలా ఉన్నాయి. ఇంటి ముందర ఉన్న కోడం నర్సమ్మ కొండపర్తి ముత్తమ్మలపై పిచ్చికుక్క దాడిచేసి తీవ్రంగా గాయపరిచింది. మండలంలోని బోరు నరసాపురం, కొత్తపేటలో మరో ఇద్దరు మహిళలు కూడా పిచ్చికుక్క దాడిలో గాయపడినట్లు తెలిసింది. కాగా అధికారులు స్పందించి పిచ్చికుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. గత నెలలో పిచ్చికుక్క దాడిలో పది మంది గాయపడిన విషయం విదితమే.

విద్యుత్ అధికారుల పొలం బాట

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



మండలంలోని రంగాపురం విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో స్థానిక విద్యుత్ శాఖ ఏఈ ప్రమోద్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యుత్ అధికారులు పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా టెక్నికల్ డిఈ వెంకటేశం మాట్లాడుతూ మండలంలోని రైతులు స్థాటర్లు, ఫ్యూజులు స్టార్టర్ బాక్సులను భద్రంగా ఉంచుకోని భద్రత ప్రమాణాలను పా టించాలని అన్నారు. లోవోల్టేజ్ సమస్యలను నివారించడానికి కెపాసిటర్లను అమర్చుకోవాలని సూచించారు. వ్యవసాయ భూముల్లోని విద్యుత్ స్తంభాలు హై టెన్షన్ వైర్లను పరిశీలించి రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా, అం దించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఫోర్‌మెన్ యాదగిరి, లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌నాయక్, లైన్‌మెన్ అనిల్, ఏఎల్ఎం మహిపాల్, ఆన్ మ్యాన్డ్ వేముల కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల సర్వే

నవతెలంగాణ-మంగపేట



విద్యుత్ నష్టాలు ఎక్కువ అవుతుండడంతో అక్రమ విద్యుత్ కనెక్షన్లను గుర్తించేందుకు మంగళవారం మండల కేంద్రంలో విద్యుత్ అధికారులు పోల్ టు పోల్ సర్వే నిర్వహించారు. ఏటూర్‌నాగారం, ఎస్ వెంకటాపురం సబ్ డివిజన్ పరిధి ఇంజినీర్లు ఈ తనిఖీల్లో పాల్గొని 642 సాధారణ, 156 వా ణిజ్య పరమైన సర్వీసులను, 3 పరిశ్రమ కేటగిరి విద్యుత్ కనెక్షన్లను తనిఖీలు చేశారు. ఇందులో 12 మీటర్లు ఆగిపోయిన మీటర్లు మరో 9 కాలిపోయిన మీటర్లను గుర్తించినట్లు సబ్ డివిజనల్ ఇంజనీర్ వి సుధాకర్ తెలిపారు. మరో 11 విద్యుత్ చౌర్యం కేసులు కూడా గుర్తించనట్లు వెల్లడించాడు. బకా యిదారుల నుండి 1,24,000 రూపాయల బిల్లులు వసూలు చేసినట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం సబ్ డివిజన్, ఎస్ వెంకటా పురం సబ్ డివిజన్ పరిధి ఇంజనీర్లు, సబ్ ఇంజనీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

14 నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీలత

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఈనెల 14 నుండి 20 వరకు జిల్లా కేంద్రం లోని పైలెట్ కాలనీ జయశంకర్ బొమ్మ వద్ద సింగరేణి వర్క్ షాపు పక్కన జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని, విజయవంతం చేయాలని గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీలత సూచించారు. మంగళవారం ఆమె విలేకర్లతో మాట్లాడారు. కళాశాల,పాఠశాల విద్యార్థులకు, వ్యాసరచన, వకృత్వ చిత్రలేఖనం, రంగోళి, పాటలు పోటీలు నిర్వహిస్తామని అన్నారు. ఒక్కొక్క పోటీకి ఆరుగురికి తక్కువ కాకుండా విద్యార్థులను ఎంపిక చేసుకొని తమ కళాశాల, పాఠశాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రంతో పాల్గొనాలని అన్నారు. పోటీలకు గంటముందుగా తమ పేర్లను తప్పకుండా కార్యాలయములో నమోదు చేసుకోవాలని అన్నారు. విజేతలకు ప్రశంసా పత్రం, బహుమతులు ముగింపు కార్యక్రమంలో అందజేస్తారని తెలిపారు.

మండలంలో క్షుద్ర పూజల కలకలం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలో క్షుద్ర పూజల కలకలం రేపుతోంది. గతంలో ఎల్కేశ్వరం గ్రామంలో, రెండు రోజుల క్రితం కుదురుపల్లి గ్రామంలో తాజాగా మంగళవారం మహదేవపూర్ మండల కేంద్రంలో పెట్రోల్ బంక్ దగ్గర పోచిరెడ్డి ఇంటి వద్ద క్షుద్ర పూజలు చేశారు. ఈ దృశ్యాలు అక్కడి సీసీ కెమెరా లో చిక్కింది. ఇలాంటి క్షుద్ర పూజలు ప్రతి గ్రామంలో తరుచూ జరుగుతున్నాయి. కుదురుపల్లి గ్రామంలో క్షుద్ర పూజలు చేసుకున్న ఐదుగురు వ్యక్తులను పోలీసులు బైండోవర్ చేశారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ క్షుద్ర పూజలు చేయడం కలకలం రేపుతుంది. సంబంధిత అధికారులు ప్రజలకు అవగాహన కల్పించడంలో విఫలమవుతున్నట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు.

కలెక్టర్, అధికారులపై దాడి అమానుషం

• జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) సిహెచ్ మహేందర్ జి

నవతెలంగాణ - ములుగు

వికారాబాద్ జిల్లాలో సోమవారం జిల్లా కలెక్టర్, అధికారులపై కొంతమంది వ్యక్తులు దాడి చేయడం అమానుషమని, దాడి చేసిన వారిని గుర్తించి, కఠినంగా శిక్షించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సిహెచ్ మహేందర్ జి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు భూములను సేకరించడానికి రైతుల అభిప్రాయాలను తెలుసుకోవడం కోసం కలెక్టర్, మరికొందరు అధికారులు వెళ్లిన క్ర మంలో కొంతమంది ప్లాన్ ప్రకారం దాడి చేయడం



హేయమైన చర్య అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. దాడిని ఖండిస్తూ జిల్లాలోని రెవెన్యూ సిబ్బంది మంగళ వారం నల్ల బ్యా డ్జీలను



ధరించి నిరసన తెలుపుతూ విధులు నిర్వహించడం జరిగిందని, అధికా రులపై అరాచకారంగా ఎక్కడ దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులపై దాడి చేయడమే కాకుండా వాహనాలను ధ్వంసం చేయడం బాధాకరమని, ఏకంగా కలెక్టర్ పైన దాడి చేయడం తాను ఎన్నడూ చూడలేదని మహేందర్ జి ఆవేదన వ్యక్తం చేశారు.

బాలాజీ హాస్పిటల్‌పై చర్యలు తీసుకోవాలి


• డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

బాలాజీ హాస్పిటల్ పై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ అన్నారు. మంగళవారం శ్రీకాంత్ విలేకరులతో మాట్లాడుతూ... కొన్ని రోజులుగా డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బాలాజీ హాస్పిటల్‌పై చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి కలెక్టర్లకు వినతి పత్రాలు అందజేశామని, వారు సానుకూలంగా స్పందిం చారని, అయినా నేటి వరకు చర్యలు తీసుకోలేదని విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. లేదంటే జిల్లా వ్యాప్త పోరాటాలకు పిలుపునిస్తామని, అవసరమైతే రాష్ట్ర వ్యాప్త పిలుపుకు కూడా వెనకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భూక్యా నవీన్, యంగ్ ఉమెన్స్ జిల్లా కన్వీనర్ గడ్డం కవిత జిల్లా కమిటీ సభ్యులు స్వర్ణలత, సుజాత, స్వాతి, జ్ఞానేశ్వరి, అప్సర్, సుజాత పాల్గొన్నారు.

సిల్వర్ బ్రౌన్స్ మెడల్స్ సాధించిన 'వర్ధిని సేన'

నవతెలంగాణ-టేకుమట్ల



35 దేశాల ఎఫ్ఎస్‌కేఏ అంతర్జాతీయ కరాటే-2024 పోటీలు గోవాలో జ రిగాయి. అండర్-14 బాలిక విభాగంలో టేకుమట్ల మండలం పెద్దంపల్లి గ్రా మానికి చెందిన శాస్త్రాల సరితతిరుపతి దంపతుల కూతురు వర్ధిని సేనా పాల్గొని ప్రతిభ కనబర్చి సిల్వర్, బ్రౌన్స్ మెడల్స్ సాధించింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి కరాటే అకాడమీలో వర్ధిని సేన శిక్షణపొంది తన సత్తా నిరూపించింది. మళ్ళీ 2025లో పోర్చుగల్ దేశానికి ఎంపికైంది.దీంతో మంగళశారం ఆమె తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు ఆమెను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రానికి, దేశానికే ఇది గర్వకారణం అని కొనియాడారు.

మిడ్-డే మీల్స్ రేట్లు పెంచాలి: ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-మంగపేట


పెరిగిన ధరలకు అనుగుణంగా మిడ్-డే మీల్స్ వర్కర్లకు ఇవ్వాల్సిన డబ్బులను పెంచి ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ మండల శాఖ ఉపాధ్యక్షులు దేపాక నరేష్ ఎస్ కె రహీమ్ అన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళ వారం ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ కార్యా లయం కంప్యూటర్ ఆపరేటర్ శ్రీధర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మధ్యాహ్న భోజనానికి మెస్ చార్జీలు పెంచినట్లుగా ప్రభుత్వ పాఠశాలలోని మిడ్ డే మీల్స్ నిర్వహణకు కు పెరిగిన ధరలకు అనుగుణంగా రేట్లను పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా ఉపాధ్యాయులు పాఠశాలలకు రెగ్యులర్గా వస్తున్నారో లేదో విచారణ జరిపించాలని కోరారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్లు, ఫ్యాన్లు, ఫర్నిచర్ వంటి వసతులను కల్పించాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాతాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీను, హుస్సేన్, ఆర్ సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మంగపేట

యువనాయకుడు ములుగు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ పుట్టినరోజు వేడుకలను మంగళవారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు మైల జయరామ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. నమ్మిన పార్టీని వదిలిపెట్టకుండా మంత్రి సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ సూచనల మేరకు పనిచేస్తూ యువజన కాంగ్రెస్ ను బలోపేతం చేశాడని అన్నాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హీదాయ తుల్లా, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చదా మల్లయ్య,మండల బీసీ సెల్ అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుర్సం రమేష్, ప్రధాన కార్యదర్శులు చెట్టుపల్లి ముకుందం, బడిశా ఆదినారాయణ, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు బోడ జయరాజు, ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు రాజు, యూత్ బ్లాక్ వర్కింగ్ ప్రెసిడెంట్ కబ్బాక లక్ష్మన్, జిల్లా మండల యువజన కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



వారిపై చర్యలు తీసుకోవాలి

• చిన్నతూండ్ల మాజీ సర్పంచ్ మమతనర్సయ్య

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని చిన్నతూండ్ల గ్రామంలో ఇటీవల దాదాపు 50 వృక్షాలకు గొడ్డలితో కాట్లు పెట్టి చంపడానికి ప్రయత్నం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మాజీ సర్పంచ్ పులిగంటి మమతనర్సయ్య పంచాయతీ, అటవీశాఖ, ఆర్అండ్‌బి,రెవెన్యూ తదితర అధికారులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు చిన్నతూండ్ల గ్రామం అరేవాగు బ్రిడ్జి నుంచి పెద్దతూండ్ల గ్రామపరిధి సబ్ స్టేషన్ వరకు పంచాయితీరాజ్ తారు రోడ్డుకు ఇరువైపులా పదేళ్ల క్రితం లక్షలు వెచ్చించి అటవీశాఖ అధికారులు హరితహారంలో వందలాది మొక్కలు నాటారని అన్నారు. నేడు వృక్షాలుగా మారగా కొందరు గొడ్డలితో కాట్లు పెట్టారని తెలిపారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుక వెళ్లిన పట్టించుకోలేద న్నారు. ఈవిషయం బయ టకు పొక్కడంతో కాట్ల వద్ద బురద పూసిన ఆర్నెని అచ్యుత్‌రావు అనే వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని మంగళవారం కొయ్యూర్ పోలిస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. వారి వెంట గడ్డం లక్ష్మయ్య, పులిగంటి రాములు తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి ఫోన్ అందజేత

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఆధునిక టెక్నాలజీ సహాయంతో పోగొట్టుకున్న ఫోన్ కనిపెట్టి బాధితునికి అందజేసినట్టు పస్రా పోలీసులు తెలాపరు. మంగళవారం పస్రా పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ కమలాకర్ వివరాలు వెల్లడించారు. వరంగల్ కి చెందిన కందుకూరి వెంకటేశ్వర్లు రెండు నెలల కిందట వరంగల్ నుండి మేడారం బస్‌లో వస్తుండగా ఫోన్ పస్రాలో పోయింది. పోలీసు స్టేషన్‌లో దరఖాస్తు ఇవ్వగా స్టేషన్ ఆఫీసర్ స్పందించి సీఈఐఆర్ ఆప్ ఆపరేటర్ కానిస్టేబుల్ అశోక్‌తో వివరాలను సేకరించి లోకేషన్ ఆధారంగా ఫోన్ కనిపెట్టారు. అనంతరం భాధితుడికి అందజేశారు. ఎస్ఐ కమలాకర్ మాట్లాడుతూ ఫోన్ పోగొట్టుకుంటే పోలీసు స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు.

జనం మెచ్చిన లీడర్స్ మాజీ జెడ్పీటీసీ గుడాల అరుణశ్రీనివాస్

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలో బ్రాండ్ మార్క్ ను మాజీ జెడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్ ఏర్పరుచుకున్నారు. అభివృద్ధి తప్ప అనవసర విషయాల పై స్పందించని తీరు, నలుగురికి సహాయ సహకారాలు అందించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాడు. ఆపదలో ఉన్నవారికి సహాయ సహకారాలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. గుడాల అరుణ శ్రీనివాస్ ప్రస్తుతం ఈ పేరు తెలియని వారు, జిల్లాలోఉమ్మడి మహాదేవపూర్ మండలంలో ఎవరు ఉండరు. జెడ్పీటీసీగా పనిచేసిన సేవలతో కేవలం మండల స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న, వారు ఎంచుకున్న సేవా మార్గంలో ప్రస్తుతం జిల్లా స్థాయిలో పేరుగడించారు. పార్టీ ఏదైనా అధికారంలో ఎవరున్నా... మంచితనానికి మానవ త్వానికి ట్రేడ్ మార్క్ ఆ ఇరువురు దంపతులు అని మండల ప్రజలు పేర్కొంటున్నారు. కరోనా సమయంలో గానీ, తల్లిదండ్రులు లేని అనాధలకు గానీ, వారు చేసిన సేవలు మరువలేనివని పలువురు కొనియాడుతున్నారు.స్థానిక ఎన్నికలను త్వరగా నిర్వహిస్తే వారిని తిరిగి గెలిపించుకుంటామని పలువురు అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.



సుగంధ పంటల సాగుకు సాయం అందేలా చూడాలి

జాతీయ మిర్చి టాస్క్‌ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి

నవతెలంగాణ-మంగపేట

ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి సాగు చేస్తున్న ప్రధాన వాణిజ్య సుగంధ పంట మిర్చి సాగు రైతులను ఆదుకునేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో వివిధ పథకాల కింద నిధులు మంజూరు చేయాలని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. హైదరాబాదు రాజ్ భవన్ లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో మర్యాదపూర్వకంగా భేటీ అయి సన్మానించి సుగంధ



ద్రవ్యాల సాగుకు సంబంధించిన పుస్తకాన్ని బహుకరించినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ అందజేసిన నివేదిక ఆధారంగా ఎమ్మెస్ స్వామినాథన్ కమిటీ సూచనలను సైతం పరిగణలోకి తీసుకొని నిధులు మంజూరుకి చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ అనుబంధ రంగాలతో పాటు కులవృత్తులు గ్రామీణ లఘు పరిశ్రమలను ప్రోత్సహించేందుకు క్లస్టర్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. స్ఫూర్తి పథకానికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసేలా చూడాలని అన్నారు. ఆత్మ నిర్భర్ భారత్ పథకం ద్వారా పల్లెల్లో కుటీర పరిశ్రమలను పెద్ద ఎత్తున నెలకొల్పాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని కామర్స్, ఇండస్ట్రీ శాఖతో మాట్లాడి నిధులు సాధించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వెల్లడించాడు. ఈ కార్యక్రమంలో జాతీయ సుగంధ ద్రవ్యాల అభివృద్ధి సంస్థ స్పైసెస్ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ ఆర్ డాక్టర్ గాది లింగప్ప ,ఇతర అధికారులు పాల్గొన్నారు.

కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం బుగులోని వెంకన్న

రెండవ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన వెంకన్న స్వామి
రేపటి నుండి బుగులోని జాతర ప్రారంభం.
వెంకన్న స్వామి చెంతకు పోటెత్తనున్న సందర్శకులు
ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

నవతెలంగాణ రేగొండ

కోరిన కోర్కలు తీర్చే కొంగుబంగారంగా వెలుగొందుతున్న శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి, రెండవ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన వెంకటేశ్వర స్వామి జాతర రేపటినుండి ప్రారంభం కానునట్లు ఆలయ ఈవో బిల్ల శ్రీనివాస్ ఉత్సవ కమిటీ చైర్మన్ వెంకటస్వామి తెలిపారు. గండాలు కడతేర్చుట వెంకన్న అని భక్తజనం ప్రణమిల్లె సమయం ఆసన్నమైంది. బుగులోని వేంకటేశ్వర స్వామికి కోరిన కోర్కెలు నెరవేరితే తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకునే తరుణం రానే వచ్చింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రసిద్ధిగాంచిన బుగులోని వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు కార్తీకమాసం పునస్కరించుకొని ఈ నెల 14 నుంచి 18 వరకు అంగరంగ వైభవంగా కొనసాగనున్నాయి. ప్రతి ఏటా నవంబర్ మాసంలో కార్తీక పౌర?మికి అంగరంగ వైభవంగా ఐదు రోజుల పాటు జరిగే బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర ఎంతో ప్రసిద్ధి చెందింది. ఈ జాతరకు ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగానే కాకుండా రాష్ట్ర నలుమూలల నుండి సుమారు రెండు లక్షల నుండి నాలుగు లక్షల మంది హాజరై స్వామివారికి మొక్కులు తీర్చుకుంటారు.ఇందుకోసం ఆలయ అధికార యంత్రాంగం సకల ఏర్పాట్లు చేశారు.

జాతరకు ఏర్పాట్లు పూర్తి : జాతర కమిటీ చైర్మన్ వెంకటస్వామి



ఈనెల 14 నుంచి 18వరకు జరిగే బు గులోని జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. జాతరలో భక్తుల సౌకర్యార్థం విద్యుత్ , లైటింగ్ ,డెకరేషన్ ప్రత్యేక దర్శనం టికెట్ కౌంటర్ నుండి గర్భాలయం వరకు నీడ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం.

సందర్శకుల కోసం సకల సౌకర్యాలు : జాతర ఈవో బిల్లా శ్రీనివాస్



జాతర బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో జాతరకు వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేశాం. దేవాదాయ శాఖ నుండి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాం. పరకాల నుండి జాతర వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేశాం. జాతరకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామివారికి ముక్కులు చెల్లించవలసిందిగా తెలియజేశారు.





బుగులోని జాతర చరిత్ర

వెంకటేశ్వర స్వామి ఇద్దరు భార్యలైన పద్మావతి అలివేలు మంగతో కలిసి ఆకాశమార్గన విహరిస్తుండగా అలసట తీర్చుకుందాం అని పద్మావతి తిరుమల తిరుపతి కొండలపై విశ్రాంతికి ఉపక్రమిస్తారు. అక్కడి మహిళలు పాటలు పాడుతూ వడ్లు దంచుకుంటున్న క్రమంలో శబ్దాలకు నిద్ర పట్టని స్వామి వారు బుగులు భయం తో తిరుమలగిరి శివారులోని కొండపై కి వచ్చి విశ్రాంతి తీసుకొని వెళ్లారని నాటి చరిత్ర. దీంతో స్వామివారు నడయాడిన ప్రాంతంగా రెండో తిరుపతిగా ప్రసిద్ధిగాంచింది. స్వామి వారు గుట్టపై ఉన్నప్పుడు వారి ఆచూకీ తెలుసుకునేందుకు గొల్ల కురుమలు అక్కడికి వెళ్ళగా వారి గొర్రెలు, చల్ల ముంతలు, పశువులను స్వామి వారు న్యాయం చేశారని, మళ్లీ స్వామి వారిని కొలువ గొర్రెలు పశువులు చల్ల ముంతలు, యధా స్థానంలోకి వచ్చాయని గ్రామస్తులు చర్చించుకుంటారు. అందుకే అప్పటి నుంచి జాతర ఉత్సవాలు జరుగుతుంటాయి.

జాతరలో చూడదగ్గ ప్రదేశాలు ఇవే

బుగులోని వెంకటేశ్వర స్వామి జాతరకు వచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించే భక్తులకు జాతర ఆహ్లాదాన్ని ఇస్తుంది. చుట్టూ పచ్చని చెట్లు ఎత్తైన కొండలు భక్తులను అలరింపజేస్తాయి. బుగులొని కొండలను అనుకుని పాండవుల గుట్ట లు ఉంటాయి. పాండవుల గుట్ట అందాలు పర్యాటకులను అబ్బురపరుస్తాయి.కచ్చిరు బండలు ,గొంతెమ్మ సొరిక ,మేకల బండలు ,పాండవులు వెలిసిన ప్రాంతం ,గుట్టల వెనుక భాగం లో ద్వంస కుంట అందాలు పర్యాటకులను మంత్ర ముగ్దల్ని చేస్తాయి. పాండవుల గుట్టలో శని ఆదివారం రోజుల్లో అటవీ శాఖ, టూరిజం శాఖ ఆధ్వర్యంలో రాక్ క్లైంబింగ్ నిర్వహిస్తారు. ద్వంస కుంట ప్రాంతంలో నైట్ క్యాంప్ నిర్వహించెందుకు అటవీ శాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. దూర ప్రాంతల ప్రజకు ఇక్కడికి చేరుకునేందుకు భూపాలపల్లి , పరకాల నుండి ప్రత్యేక బస్సు సర్వీసులు, రేగొండ నుండి నిత్యం ఆటోలు ఉంటాయి.



విద్యుత్ శాఖ అధికారుల తనిఖీలు

నవతెలంగాణ-టేకుమట్ల

భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో విద్యుత్ పోల్ టు పోల్ తనిఖీలు మంగళవారం నిర్వహించారు. భూపాలపల్లి విద్యుత్ శాఖ డివిజన్ ఇంజనీర్ పాపిరెడ్డి, సబ్ డివిజనల్ ఇంజనీర్ సందీప్ టేకుమట్ల ఏఈ మణిదీప్ పర్యవేక్షణలో చిట్యాల సబ్ డివిజన్ పరిధి ఇంజనీర్ల సిబ్బంది పాల్గొన్నారు. తనిఖీలో విద్యుత్ సమస్యలు గుర్తించి కాలిపోయిన మీటర్లు, మొత్తం 218 మీటర్లకు సీల్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిట్యాల సబ్ డివిజన్ పరిధిలోని ఏఈ చంద్రశేఖర్, సబ్ ఇంజనీర్ శ్రీనివాస్, సంజయ్ సమంత పాల్గొన్నారు.



రహదార్లపై వరి ధాన్యం ఆరపోయొద్దు

ఎస్ఐ అచ్చ కమలాకర్ పసర పోలీస్ స్టేషన్

నవతెలంగాణ-గోవిందరావుపేట

జాతీయ మరియు గ్రామీణ అంతర్గత రహదారులపై రైతులు ధాన్యం ఆరబోయరాదని పసర పోలీస్ స్టేషన్ ఎస్ఐ అచ్చ కమలాకర్ అన్నారు. మంగళవారం మండలంలోని జాతీయ రహదారి, అంతర్గత రహదారుల వెంట ఉన్న రైతులకు అవగాహన కల్పించారు. వడ్లను రహదారుల పైనా ఆరపోయడం వల్లన వాహనదారుల కి ఇబ్బంది కలగడమే కాకండా ప్రమదాలు జరుగుతాయన్నారు. కొన్ని సందర్భాలలో ప్రాణ నష్టం కుడా జరగవచ్చు అన్నారు. పొలంలో కల్లాలు చేసుకొని వడ్లు ఆరాబోసుకోవాలని సూచించారు. రైతులు గమనించి పోలీసులకు సహకరించాలని అన్నారు.



సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవేందర్,
జిల్లా మహిళా అధ్యక్షురాలు కళ్యాణి

నవతెలంగాణ -తాడ్వాయి

పేదల ఆరోగ్యానికి సీఎం సహాయనిధి గొప్ప వరమని కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి అన్నారు. మంగళవారం మంత్రి సీతక్క ఆదేశాల మేరకు మండల కేంద్రంలో దాసుల ఉదయలక్ష్మి 60000, అరవింద్ 80000, దాసుల లక్ష్మీ 60000, చక్కెరల పద్మ 21 000, పులి రజిత 12,500, వివిధ గ్రామాల ఆరుగురు నిరుపేద రోగులకు మొత్తం 2లక్షల, 93వేల500 రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆపదలో ఆసుపత్రిలో చేరిన వారికి సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండి ముజఫర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు, బీరెల్లి మాజీ సర్పంచ్ బెజ్జూరి శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ యానాల సిద్ధి రెడ్డి, తాడ్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్, కుర్రి పోషాలు, కుక్కల ఉప్పలయ్య, కట్ల ఓదెలు, తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది సమయపాలన పాటించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లిల



వైద్యశాఖ అన్నివిభాగాల సిబ్బంది సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు, వైద్యులతో కలిసి ఆరోగ్య శాఖ సిబ్బంది సమయపాలన, బయో మెట్రిక్ హాజరు, వైద్య సేవలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సిబ్బంది ప్రతిరోజు తప్పనిసరిగా గూగుల్ టైం పాండ్ ఫోటోలను గ్రూపులో పెట్టాలని, వాటిని పరిశీలన చేస్తామని తెలిపారు. వైద్య సేవలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ వైద్య సేవల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంచాలని సూచించారు. గర్భిణీ స్త్రీలను ఫస్ట్ టైమ్ మినిస్టర్‌లో నమోదు చేయాలని, నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులల్లో ప్రసవాలు. జరిగేలా చూడాలని, సాధారణ ప్రసవాలు జరిగేలా వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. తల్లికి.కడుపుకోత మంచిది కాదని తప్పని సరి పరిస్థితుల్లో మాత్రమే ఆపరేషన్స్ చేయాలన్నారు.ఐఎమ్ఆర్, ఎంఎంఆర్ రేటును తగ్గించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు నూరు శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందించేందుకు, క్షయ వ్యాధి నివారణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్‌సిడి, డయాబెటిస్, హైపర్టెన్షన్ కేసులను గుర్తించి వారికి క్రమం తప్పకుండా వైద్య సేవలు అందిస్తూ ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. పాలియేటివ్ కేర్ లో చికిత్స పొందుతున్న పేషెంట్స్ ను నిరంతరం పర్యవేక్షిస్తూ వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపాలని సూచించారు. 104, 108 సేవలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్, జి జి హెచ్ మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ నవీన్ కుమార్, మెడికల్ కాలేజ్ సూపరిండెంట్, ఇతర అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 15 జిల్లాలో కేంద్ర మంత్రుల పర్యటన

పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేయాలి
జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నవతెలంగాణ - ములుగు



ఈనెల 15న ములుగు మండలం జాకారం ఎస్ఎస్సిటియు, వైటిసిలో జరిగే రాష్ట్ర స్థాయి జన్ జాతీయ గౌరవ్ దివస్ వేడుకలకు, కేంద్ర మంత్రుల రాక, పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వరరెడ్డి, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్జీతో కలసి జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ పథకం (డిఎ-జెజియుఎ)లో భాగంగా ఈనెల15 న రాష్ట్ర స్థాయి జన్ జాతీయ గౌరవ్ దివస్ వేడుకలు, గిరిజన స్వాతంత్ర్య సమరయోధులు బిర్సా ముండా జయంతి ఉత్సవాలలో పాల్గొనడానికి ములుగు మండలం లోని జాకారం ఎస్ఎస్సిటియు, వైటిసి (ట్రాన్సిట్ క్యాంపస్)లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథులుగా భారత ప్రభుత్వ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, భారత ప్రభుత్వ బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తో పాటు రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొననున్నారని పకడ్బందీగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టం ఆదేశించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర రెడ్డి తో కలసి ములుగు మండలం లోని జాకారం ఎస్ఎస్సిటియు, వైటిసి (ట్రాన్సిట్ క్యాంపస్)ను సందర్శించి అధికారులకు దిశ నిర్దేశించారు. ఆర్డీఓ వెంకటేష్, డిపిఓ దేవ్రాజ్, డిడి పోచం, ఏడిఓ దేశిరం, జిల్లా అధికారులు, తహసిల్దార్లు, పోలీసు అధికాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రెండవ రోజు కొనసాగుతున్న జోనల్ క్రీడలు

నవతెలంగాణ - ములుగు



సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల జాకారం లో రెండవ రోజు మంగళవారం జోనల్ క్రీడలు కొనసాగాయి.టెన్నికాయిడ్ అండర్ 14 విన్నర్స్ జాకారం రన్నర్ ఏటూరు నాగారం అండర్ 17 మంథని పై జాకారం గెలుపొందింది. అండర్ 19 సిర్పూర్ టౌన్ పై జాకారం గెలుపొందింది. చెస్ లో అండర్ 14 బెల్లంపల్లి, మంథని గెలుపొందింది. అండర్ 19 మంథని పై ఏటూరునాగారం గెలుపొందింది. క్యారం అండర్ 19 లోమంథని స్కూలు విజేతగా నిలిచింది. కోకో అండర్ 14 ఆట నందు జాకారం పై మంథని స్కూలు విజేతగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, వివిధ జిల్లాల డిసీఓలు బిక్షపతి, శ్రీనివాస్, యాదగిరి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. క్రీడాకారులకు డాక్టర్ సిహెచ్ రాములు మరియు వైద్య బృందం జాయిసీ రాచెల్,వెంకన్న,తిరుమల,నసీమ లు క్రీడాకారులకు మెడికల్ క్యాంపు నిర్వహించి క్రీడాకారులకు మంచి వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో జాకారం పాఠశాల ఉపాధ్యాయుల బృందం, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కలెక్టర్ పై దాడి హేయమైన చర్య

నవతెలంగాణ-మల్హర్ రావు



ఫార్మాసిటీ భూసేకరణ ప్రజాభిప్రాయం సేకరణ కోసం వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తోపాటు ఇతర అధికారులపై రైతులు దాడి చేయడం హేయమైన చర్య అని కాటారం తహశీల్దార్ నాగరాజు,మల్హర్ తహశీల్దార్ రవికుమార్ అన్నారు. కలెక్టర్ పై దాడిని తీవ్రంగా ఖండించారు. దాడికి నిరసనగా మంగళవారం తహశీల్దార్ కార్యాలయాల ముందు నల్ల బ్యాడ్జీలతో మధ్యాహ్న సమయంలో నిరసన చేపట్టారు. తహశీల్దార్‌లు మాట్లాడారు ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఏమైనా సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, కానీ భౌతిక దాడులు చేసి ఉద్యోగులను భయభ్రాంతులకు గురి చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పశువులకు ఉచిత చికిత్స

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలోని బుద్ధారం గ్రామంలో మంగళవారం పశువులకు ఉచిత గరకోశ వ్యాధుల చికిత్సలను పశు వైద్య అధికారి డాక్టర్ శ్రీకాం త్ రెడ్డి ఆధ్వర్యంలో క్యాంపు నిర్వహించారు. 72 గేదెలకు వైద్య పరీక్షలు చేసినట్లు తెలిపారు. కృత్రిమ గర్భదారణ ద్వారా మేలు జాతి దూడలను పుట్టించడం జరుగుతుందన్నారు.

వేగవంతంగా ఇంటింటి సర్వే

నవతెలంగాణ-గణపురం

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వేను పకడ్బందీగా వేగవంతంగా పూర్తి చేస్తున్నారు. మంగళవారం గ్రామాలలో ఎన్యుమరేటర్ లు హౌస్ లిస్టింగ్ సర్వే ప్రక్రియను ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తున్నారు. ఎలాంటి లోటుపాట్లు సర్వే చేస్తున్నారు.



అసంపూర్తిగానే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు

సీపీఐ(ఎం) టౌన్ కార్యదర్శి ఎండీ సద్దాం హుస్సేన్

నవతెలంగాణ - ములుగు

గత ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇల్లు కళ నెరవేర్చడం కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అసంపూర్ణంగా నిర్మాణస్యంగా మారిపోయాయని సీపీఐ(ఎం) టౌన్ కార్యదర్శి ఎండీ సద్దాం హుస్సేన్ అన్నారు. మంగళవారం తహసిల్దార్ విజయభాస్కర్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో పూర్తి చేయలేదన్నారు. యువత అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిపోయాయని అన్నారు. ఇండ్లు నిర్మాణం పూర్తి చేసి అర్హులైన నిరుపేదలకు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ కమిటీ సభ్యులు రత్నం ప్రవీణ్, జన్ను దేవేందర్, రాజ్ కుమార్ లు పాల్గొన్నారు.



పేదలకు ప్రభుత్వమే ఇల్లు కట్టించి ఇవ్వాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని నిరుపేదలందరికీ ప్రభుత్వం మే ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టించి ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పొదిల్ల చిట్టిబాబు డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో 163 వ జాతీయ రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మల్లారెడ్డి, చిట్టిబాబు మాట్లాడుతూ మండలంలోని పసర సుందరయ్య నగర్ 109 సర్వే నెంబర్లు లో 500 మంది నిరుపేదలు ఇల్లు నిర్మించుకుని జీవిస్తున్నారని తెలిపారు. వారికి ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని అన్నారు. ఇందిరమ్మ గృహాలు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. 109ఈ/అ సర్వే నెంబర్ పుల్యాల వసంత పేరుతో ఇచ్చిన అక్రమ పట్టాను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అప్పుడు ఉన్న కలెక్టర్ ఐటీడీఏ పీవో ప్రభుత్వ భూమి అని నిర్ధారించారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడా పారిశ్రామిక అభ్యర్థులకు వేలాది ఎగరాల భూమిని అప్పనంగా కట్టబెడుతూ ఉందని అన్నారు. వారు పరిశ్రమలు కట్టింది లేదు ఉద్యోగాలు ఇచ్చింది లేదని అన్నారు. మండల కేంద్రంలో దయ్యాలవాగు పరిసర ముంపు ప్రాంతాల వారికి ప్రభుత్వం భూమి కొనుగోలు పథకం కింద ఇల్లు కట్టించి ప్రత్యేక కాలనీ నిర్మించి ఇవ్వాలని కోరారు. ప్రాజెక్టు నగర్ తరచూ వరద ముంపుకు గురవుతుందని, అక్కడి ప్రజలకి ప్రభుత్వం సురక్షితమైన ప్రాంతంలో ప్రత్యేక కాలనీ నిర్మించి ఇవ్వాలని కోరారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్ఐ సతీష్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ,అంబాల మురళి, గొంది రాజేష్ ,గుండు రామస్వామి, కడారి నాగరాజు, గుండు లెనిన్, కాప కోటేశ్వరరావు, కందుల రాజేశ్వరి, మంచాల కవిత, గోపిశెట్టి ఐలయ్య, క షా?రావు ,అరుణ్, జీవన్, వల్లపు రాజు, మంచోజు బ్రహ్మాచారి, సంకినేని రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

మినీ స్టేడియంను పూర్తి చేయాలి

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండల కేంద్రానికి మంజూరైన మినీ స్టేడియం త్వరగా పూర్తి చేయాలని జిల్లా యువజన, క్రీడ శాఖ జిల్లా అధికారి లావుడ్య జయపాల్ కు వినతి పత్రాన్ని మంగళవారం ఏబివిపి ప్రాంత కార్య సమితి సభ్యుడు వేల్పుల రాజు కుమార్ వినతిపత్రం అందజేశారు. చిట్యాల మండలం క్రీడాకారులకు పుట్టినిల్లు ఎంతో మంది నీ కబడ్డీ ,వాలీబాల్ ,అథ్లెటిక్స్ లో తమ ప్రతిభ చూపారు అని అన్నారు. చిట్యాలకు మంజూరు అయిన మినీ స్టేడియం ను క్రీడాకారుకు అందుబాటులోకి తీసుకొచ్చి అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు.

అధికారులపై దాడి చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి

టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్‌కిషన్

నవతెలంగాణ-వరంగల్



వికారాబాద్ జిల్లాలో బొమ్మరసి పేట్ మండలము లాగ్ చెర్ల గ్రామాల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభ కార్యక్రమంలో ఫార్మా విలేజ్ కి సంబంధించిన ల్యాండ్ విషయంలో అక్కడి ప్రజలు జిల్లా కలెక్టర్‌పై ఇతర అధికారుల పై చేసిన దాడికి నిరసనగా వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమాన్ని టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా పక్షాన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్‌కిషన్ మాట్లాడుతూ సోమవారం జరిగిన అధికారులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఏది ఆదేశిస్తే దానికి అనుగుణంగా పనిచేయడం ప్రభుత్వ ఉద్యోగుల పని అని ప్రభుత్వ పథకాలను ప్రజలలో తీసుకెళ్తున్న బాధ్యత కూడా ప్రభుత్వ ఉద్యోగులదనని అటు వంటి వారిపై దాడి చేయడం సరి అయినది కాదన్నారు.కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, జిల్లా ఉపాధ్యక్షులు గద్దల రాజు, దుర్గారావు ఇంద్రసేనారెడ్డి, సహాయ కార్యదర్శిలు రామకష్ణ, రాజేశ్వరి, మధుచంద్ర నూతన ప్రసాద్ ,నాలుగో తరగతి ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.



హ్యాండ్‌బాల్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

అభినందించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

నవతెలంగాణ-ఆత్మకూరు

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు అండర్-14 హ్యాండ్‌బాల్ పోటీలో ప్రథమ, ద్వితీయ స్థానాలు గెలుచుకున్నారు. వీరిని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అభినందించారు. ఈ నెల 8,9,10వ తేదీల్లో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ క్రీడల్లో ఆత్మకూరు మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు ఎస్ సాత్విక్, పి రాణాప్రతాప్, సిహెచ్. అక్షయ ఎస్జిఎఫ్ఐ పోటీల్లో పాల్గొని క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి బాలుర విభాగంలో ప్రథమ స్థానం, బాలికల విభాగంలో రెండో స్థానం సాధించారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుల్లా నిర్మలాకుమారి, పిడి గ్రేసమ్మ ,ఉపాధ్యాయుల బృందం అభినందించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రవీణ్య, జిల్లా డీఈవో వాసంతీ విద్యార్థులను అభినందించారు.

శీతాకాలంలో జాగ్రత్తలు పాటించాలి

వైద్య అధికారి పి రవీందర్

నవతెలంగాణ-నల్లబెల్లి



రోజురోజుకు పగటి ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టడంతో చలి తీవ్రత పెరిగి అనేక రకాల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నందున చిన్న పిల్లలు, వద్దులు, అస్తమా వ్యాధిగ్రస్తులు శీతాకాల జాగ్రత్తలు పాటించాలని నల్లబెల్లి వైద్య అధికారి, ఎన్‌సిడి ప్రోగ్రాం ఆఫీసర్ పి రవీందర్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వ్యాధిగ్రస్తులకు శీతాకాల జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. శీతల పానీయాలకు దూరంగా ఉండాలని, చల్లటి పదార్థాలను తీసుకోకుండా వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలని, ఉదయం 10గంటల వరకు, సాయంత్రం ఐదు గంటల నుండి బయటకు వెళ్లొద్దని సూచించారు. ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే వైద్య అధికారులను సంప్రదించాలని అన్నారు.



విద్యార్థులకు వరి పంటపై అవగాహన

నవతెలంగాణ-చెన్నారావుపేట

పాఠశాల విద్యార్థులకు వరి పంటపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హైస్కూల్ విద్యార్థులకు వరి పంట పై క్షేత్రస్థాయి ప్రదర్శన కార్యక్రమాన్ని చేపట్టారు. సిద్ధార్థ పాఠశాలలోని ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థుల జీవశాస్త్రం పాఠ్యాంశంలో భాగంగా వరి పంటలో సిలింద్రియాలు, బ్యాక్టీరియాల ఉత్పత్తి, పంటకు తెగులు ఎలా సోకుతాయి, వాటి నివారణకు చర్యలు తదితర అంశాలను ఉపాధ్యాయురాలు కేతిడి గౌతమి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అండెం కరుణాకర్‌రెడ్డి, పిఈటి పొన్నం రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

పీజీ డాక్టర్‌పై అత్యాచారం చేసిన దోషులను శిక్షించాలి

ఐద్వా జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల

నవతెలంగాణ-వరంగల్

కలకత్తా ఆర్జికార్ హాస్పిటల్‌లో పీజీ డాక్టర్ అభయపై అత్యంత అమానవీయంగా పశుత్వంతో సామూహిక అత్యాచారం హత్యకు పాల్పడిన ఘటనపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపి దోషులను ఎనిమిది మందిని వెంటనే అరెస్టు చేసి కటినంగా శిక్షించాలని 5వ జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వ రామన్నపేట్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో 5వ జిల్లా ఉపాధ్యక్షులు రంగరాజు విజయ అధ్యక్షతన మానవహారం నిర్వహించారు. ఈ మానవహారం కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు బేటి బచావో బేటి పడావో, అభయ నిందితుల ను వెంటనే అరెస్టు చేయాలి, సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరపాలని పెద్ద ఎత్తున నటించారు యువతకు రక్షణ కల్పించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ మానవహారం కార్యక్రమానికి ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి నలిగంటి రత్నమాల పాల్గొని మాట్లాడారు.

మహిళను భారతమాతగా కొనియాడుతున్న భారతదేశంలో మహిళకు రక్షణ కరువైందన్నారు. పట్టపగలే మహిళలు రోడ్లపై స్వేచ్ఛగా నడిచే పరిస్థితి లేదన్నారు.



మహిళలు ఏ రంగంలో ఉన్న వారికి పని ప్రాంతాలలో లైంగిక వేధింపులు తీవ్రంగా పెరుగుతున్నాయన్నారు. పీజీ డాక్టర్ అభయ 18 గంటలు శ్రమించి అలసిపోయి నిద్రిస్తుండగా ఆసుపత్రి మేనేజ్మెంట్ తాము చేస్తున్న అక్రమాలను ప్రశ్నించిందని బయటపెట్టిందని కక్షతో అభయపై సామూహిక అత్యాచారానికి బరి తెగించారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు నల్ల రేణుక, కేశరాజు రాజేశ్వరి, కేస్ అక్కుబాయి, ఏ కోమల, పెద్దోజు ఇందిరా, మున్ని బేగం, స్వరూప, సుల్తానా, జుబేదాబేగం, విజయలక్ష్మి, బాల, అనసూర్య, పూలమ్మ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్‌లో సత్తా చాటిన విలియంకేరి విద్యార్థి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఇటీవల సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో జరిగిన 68వ తెలంగాణ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ హ్యాండ్ బాల్ పోటిలలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి లో అత్యుత్తమ ప్రతిభ కనపరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎన్నిక అయిన హన్మకొండ లోని విలియం కేరి బాప్టిస్ట్ హై స్కూల్ విద్యార్థి జి.దేవనాయక్ రాష్ట్ర స్థాయిలో జిల్లా జట్టుకి వైస్ కెప్టెన్ గా తన వంతు పూర్తి బాధ్యత నిర్వర్తించి వరంగల్ జట్టు ప్రథమ స్థానంలో నిలిచేలా చేసాడు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయుడు పోతుల ప్రవీణ్ కుమార్‌ని విద్యార్థిని పాఠశాల ఇంఛార్జ్ కె.విద్యాకర్, ప్రిన్సిపల్ టి.ఎం.ప్రభాకర్ అభినందించారు. పాఠశాల ఇంఛార్జ్ మాట్లాడుతు ఈ రోజుల్లో క్రీడలే ఆరోగ్యానికి పునాది అని, క్రీడల పట్ల ఆసక్తి ఉన్న ప్రతి ఒక్క విద్యార్థికి ఉచిత విద్యతో పాటూ




అన్ని రంగాల్లో ప్రోత్సాహిస్తు వారికి కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బందం పాల్గొన్నారు.

అక్రమ పట్టా చేసుకున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

తన తండ్రికి చెందిన 30గుంటల భూమిని అమ్మకున్నప్పటికీ మరో రైతు వద్ద నుండి తమ భూమిని కొనుగోలు చేసినట్టు బినామీ కాగితాలు సృష్టించి సర్వే నెంబర్లను దిద్దుకొని పట్టా చేసుకున్న రైతుపై అధికారులు చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని రైతు చిట్టిరెడ్డి రజనీకర్‌రెడ్డి వేడు కున్నారు. బాధిత రైతు కథనం ప్రకారం... పత్తిపాక గ్రామానికి చెందిన తన తండ్రి చిట్టిరెడ్డి బుచ్చిరెడ్డికి 8 ఎక రాల భూమి ఉండగా విక్ర యించా రని, మిగిలిన 30గుంటల భూమి ఉంచుకోగా, అదే గ్రామానికి చెందిన చిట్టిరెడ్డి రాజిరెడ్డి ఆ భూమిపై కన్నేసి జక్కిరెడ్డి వద్ద నుండి భూమి కొనుగోలు చేసినట్లు బినామీ కాగితాలు సృష్టించి సర్వేనెంబర్ 532/ఏను 532/బిగా



దిద్దుకొని పట్టా చేసుకున్నాడని ఆరో పించారు. దీంతో 2018లో ఆర్డీవోకు ఫిర్యాదు చేయడమే కాక, కోర్టులో కేసు వేసినట్లు తెలిపారు. రాజిరెడ్డి హను మకొండలో ఉంటున్న తన ఇంటికి వచ్చి చంపుతానని బెదిరించ డంతో సుబేదారి పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయగా అతనిపై కేసు నమోదు అయినట్లు తెలిపారు. తాను మరో ఇద్దరు స్నేహితులతో కలిసి మూడంతస్తుల భవన నిర్మాణం చేపట్టగా రోడ్డును ఆక్రమించానని, కొందరి సహకారంతో మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేయగా ఏలాంటి విచారణ లేకుండా తనకు సంబంధించిన మెట్లు గదులను కూల్చివేసినట్లు తెలిపారు. ఇదే విషయమై తాను మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేయడంతో పాటు సుబేదారి పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. 2024లో పత్తిపాక వ్యవసాయ భూమిపై తనకు అను కూలంగా డిగ్రీ రావడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో సంప్రదించి తన భూమిలో హద్దురాళ్లు వేసుకున్నట్లు తెలిపారు. రాజి రెడ్డి తన హద్దురాళ్లను కూలగొట్టడంతో పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలి పారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అతనిపై చర్య తీసుకుని తనకు న్యాయం చేయాలని కోరారు.



కథల పోటీల్లో 'దీపిక'కు బహుమతి

నవతెలంగాణ-కాశిబుగ్గ

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాదులో జరిగిన కథ, వచనాకవిత, పద్యకవిత, చిత్రలేఖన పోటీలలో నగరంలోని మాసుమ్ అలీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పరవస్తు దీపిక కథల పోటీలలో ప్రత్యేక ప్రశంస బహుమతి పొందారు. ఈసందర్భంగా మంగళవారం మాసూం అలీ పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ స్వామి మాట్లాడుతూ తెలంగాణ సరస్వత పరిషత్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని అబిట్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు అన్ని విభాగాలను పాల్గొనగా దీపికకు ప్రత్యేక ప్రశంస బహుమతి లభించిందన్నారు. ఈ సందర్భంగా దీపికను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ స్వామితో పాటు ఉపాధ్యాయులు జయ బాలారెడ్డి, కనకయ్య, కమలాకర్, బిక్షపతి, శ్రీధరాచార్యులు, దేవేందర్, మోహన్, భాస్కర్, జోసెఫ్ లు అభినందించారు.

అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి

మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్

ప్రాధాన్యత క్రమంలో అభివద్ధి పనులను శరవేగంగా పూర్తి చేయాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో మంగళవారం ఇంజనీరింగ్ అధికారులతో సాధారణ నిధులు, ఫ్లడ్ డ్యామేజ్, గ్రీన్ ఫండ్స్, ఎస్సి సబ్ ప్లాన్ తో పాటు ఇతర నిధుల కింద నియోజకవర్గాల వారిగా వివిధ అభివద్ధి పనుల పురోగతిపై కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి నగర మేయర్ సమీక్షించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లా డుతూ వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, జిడబ్ల్యూఎంసీ పరిధిలోని వర్ధన్నపేట, పరకాల నియోజకవర్గాలలోని విలీన గ్రామాల అభివద్ధి, మౌలిక సదుపాయాల కల్పన నిమిత్తం ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో జరిగిన సమావేశంలో కోరిన జంక్షన్ల అభివృద్ధి, స్మశాన వాటికల ఏర్పాటు, రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణం తదితర అభివృద్ధి పనుల ప్రగతిని సమీక్షించి ప్రాధాన్యత క్రమంలో ఆయా అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, సీ ఎంహెచ్‌ఓ డా. రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి
టీపీటీఎఫ్ జనగామ జిల్లా కౌన్సిల్ డిమాండ్
టీపీటీఎఫ్ జనగామ జిల్లా కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-జనగామకలెక్టరేట్



ఉపాధ్యాయ సమస్యలతో పాటు విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని టీపీటీఎఫ్ పూర్వ అధ్యక్షులు ఏ.నరసింహారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. స్థానిక టీపీటీఎఫ్ ఉమాపతి భవన్‌లో మంగళవారం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జనగామ జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా టీపీటీఎఫ్ పూర్వ అధ్యక్షులు ఎ.నరసింహారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్‌లు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఈ కుబేర్ లో పెండింగ్‌లో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయుల బిల్లులు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.శ్రీనివాస్ వ్యవహరించారు. జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ ఎస్ఎస్ రాజు, ఉపాధ్యక్షులుగా ఇమ్మడి అశోక్, వై.వజ్రయ్య, డి.శారద, యాద శ్రీనివాస్, ఎ.రాజారెడ్డి, సీహెచ్.సత్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎం.డి.అంకుశావళి, కార్యదర్శులుగా యూ.శ్రీహరి, కె.శ్రీరామ్, ఎం.కవిత, ఎం.లక్ష్మణజీ, బి.వెంకన్న, పి.వెంకన్న, ఎం.శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిలర్‌గా కుర్రేముల యాదగిరి, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా ఎస్.శేషగిరిరావు, అకాడమిక్ సెల్ కన్వీనర్‌గా జె.రాజేందర్, జీవోల కమిటీ కన్వీనర్‌గా బి.సురేందర్, మీడియా కమిటీ కన్వీనర్‌గా ఎం.ప్రభాకర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఆర్థిక రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షులుగా నరేష్ నియామకం

నవతెలంగాణ-జఫర్ గడ్

తెలంగాణ పేదల ఆర్థిక రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షులుగా మరుపట్ల నరేష్‌ను నియమించినట్లు ఆసంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సింగారం ప్రేమ్ కుమార్ మంగళవారం మండల కేంద్రంలో ప్రకటన విడుదల చేశారు. మండలంలోని కోనాయిచలం గ్రామానికి చెందిన మరుపట్ల నరేష్‌ను తెలంగాణ పేదల ఆర్థిక రాజ్యాధికారం జిల్లా అధ్యక్షులుగా నియమించడం జరిగింది. మరుపట్ల నరేష్ సేవా కార్యక్రమాలను గుర్తించి నియమించినట్లు తెలియజేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ..

నవతెలంగాణ-నర్మెట్ట

సీఎం రేవంత్ రెడ్డి పేదల పక్షాన పెన్నిదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కిరణ్ కుమార్ అన్నారు. నర్మెట్ట మండలంలోని పలు గ్రామా లలో నిరుపేదలకు మంగళవారం సీఎం రిలీఫ్ ఫండ్ రూ.లక్ష రూపాయల చెక్కులను లబ్ధిదారులైన గంగం వీరారెడ్డి, సుంకరి కవిత, పింగిలి రాములమ్మ లకు మంజూరైన చెక్కులను అమ్మాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ అందజేశారు. ఈకార్యక్రమములో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పండ్ల బాలనరసయ్య, మాజీ ఎంపీటీసీ బైరగోని సురేందర్, మాజీ ఉపసర్పంచ్ బైరగోని లక్ష్మయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బర్రె బస్వారెడ్డి, బైరి యాదగిరి, ఇర్రి కృష్ణారెడ్డి, వలాద్రి మధుసూదన్‌రెడ్డి, చెక్కిళ్ల వెంకటేశ్వర్లు, గంగం ప్రభాకర్‌రెడ్డి, బైరగోని కరుణాకర్, బైరగోని స్వామి, కుంటి ఆంజనేయులు, ఇర్రి రాజిరెడ్డి, కుర్రి సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ నాయకులు బోలగం రాజు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.


ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షునిగా పిన్నింటి అరుణ్ ఎన్నిక

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) మండల అధ్యక్షులుగా మండలంలోని రంగరాయగూడెం గ్రామానికి చెందిన పిన్నింటి అరుణ్‌ను నియమించినట్లు ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన అరుణ్ మాట్లాడుతూ మాదిగ ఉపకులమైన చిందుకులానికి చెందిన తనకు ఈబాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందన్నారు. మాదిగ, మాదిగ ఉపకులాలను చైతన్యపరుస్తూ, విద్యార్థి ఫెడరేషన్‌ను ముందువరుసలో ఉంచుతానన్నారు. సహకరించిన సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

మృతదేహంతో జాతీయ రహదారిపై ధర్నా

నవతెలంగాణ-లింగాలఘనపురం



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మహిళ రాములమ్మ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ కుటుంబ సభ్యులు ధర్నా చేసిన సంఘటన మంగళవారం మండలంలోని నెల్లుట్ల గ్రామ శివారులో ఆర్టీసీ కాలనీ వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై మృతదేహంతో ధర్నా నిర్వహించారు. సంఘటన స్థలానికి ఏసీపీ పార్థసారథి, ఎస్సై శ్రవణ్‌కుమార్‌లు చేరుకున్నారు. కుటుంబ సభ్యులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

ఘనంగా సింగపురం ఇందిర జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్:

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ సింగపురం ఇందిర జన్మదిన వేడుకలు స్టేషన్‌ఘన్‌పూర్, రఘునాథపల్లి, చిల్పూర్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయా మండల పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. స్థానికంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో, బస్టాండ్ వద్ద, బాలికల వసతి గృహంలో పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ మేకల వరలక్ష్మి, మాజీ ఎంపీటీసీ సింగపురం దయాకర్, ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ సింగపురం నాగయ్య, వెంకటయ్య, కాసాని బొందయ్య, కోరుకొప్పుల మహేందర్‌గౌడ్, కుందూరి శ్రీనివాస్‌రెడ్డి, వడ్లూరి మౌనిక, రఘునాథపల్లి మండల అధ్యక్షులు కోళ్ల రవిగౌడ్, మాజీ ఎంపీటీసీలు పెర్నే ఉషారవి, అల్లిబిల్లి క్రిష్ణ, రచ్చ సోమనాథ్, నాగ బండి సంతోష్, గాదె మహేందర్‌రెడ్డి, నారగోని పద్మ చింత జ్యోత్స్న, సింగపురం రాజు, సరిత, గుగులోతు కొమురెల్లి, మేకల మల్లేశం, రాములు, పార్టీ శ్రేణులు, పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



మండలంలోని విశ్వనాథపూర్, ఇతర గ్రామాల్లో మంగళవారం తహశీల్దార్ వెంకటేశ్వర్లు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు వివరాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రైతులందరూ కూడా ఓపికతో సీరియల్ ప్రకారం ధాన్యం విక్రయించాలన్నారు. వరి ధాన్యంలో తేమ శాతం 17 కన్నా మించి ఉండకూడదని ఆయన రైతులకు సూచించారు. ఆయన వెంట ఆర్ఐ సతీష్, క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి ఈశ్వరి, కేంద్రం నిర్వాహకులు ఐత సంతోష్, సంధ్య, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబం సర్వేకు సహకరించాలి
కాంగ్రెస్ మర్రిపెడ పట్టణ నాయకులు వెంకన్న

నవతెలంగాణ -మరిపెడ:



తెలంగాణ రాష్ట్రంలో ఆర్థిక అసమానతలు తొలగిపోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగానే కుటుంబ సమగ్ర సర్వే నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ మరిపెడ పట్టణ ఎనిమిదవ వార్డు నాయకులు వెంకన్న నాయక్ అన్నారు. మంగళవారం ఆయన మరిపెడ మున్సిపాలిటీలోని ఎనిమిదో వార్డులో సమగ్ర సర్వేపై వార్డు వాసులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలోనే పేదలకు సంక్షేమం చేకూరుతుందని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ నాయకత్వంలో డోర్నకల్‌లో పేదలకు సంక్షేమం సకాలంలో అందుతుందన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేయాలి



ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు
కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యాన్ని కొనుగోళ్ల చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో నిర్లక్ష్యంగా వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో సంబంధిత అధికారులతో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతుల నుండి ధాన్యం సేకరించాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా కేంద్రాలను నిర్వహించాలని, నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, సన్న రకాలు, దొడ్డు రకాలకు వేర్వేరు కేంద్రాలను ప్రభుత్వ సూచనల ప్రకారం ఏర్పాటు చేయడం జరిగిందని, అన్ని కేంద్రాలలో మౌళిక వసతులు కల్పిస్తున్నామని, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పూర్తి అవగాహన కల్పిస్తూ ధాన్యాన్ని మ్యాచ్యూర్, వచ్చిన తర్వాత కేంద్రాలకు తీసుకు వచ్చే విధంగా వారికి సూచించాలని, అనంతరం టోకెన్స్ ఇవ్వాలని తెలిపారు, కేంద్రాలలో సరిపడా గన్నీ సంచులు, టార్పాలిన్స్, ప్యాడి క్లీనర్స్, సంబంధిత ఎలక్ట్రానిక్ అన్ని పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని, నేరుగా రైతునే కొనుగోలు కేంద్రాలకు రావాలని ఆన్‌లైన్ విధానం ద్వారా రైతు యొక్క వివరాలు నమోదు చేసి ధాన్యం కొనుగోలు చేయాలన్నారు, ప్రతిరోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీలు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని షెడ్యూల్ ప్రకారం వెంటవెంటనే తరలించాలని, రవాణా సదుపాయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఎంత ధాన్యం వచ్చింది ఎంత కొనుగోలు చేశామో వాటి యొక్క వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు, వ్యవసాయ శాఖ, రెవెన్యూ పౌరసరఫరాల శాఖ, డీఆర్డీఓ, ఐకెపి, సహకార శాఖ, గిరిజన కార్పొరేషన్, హార్టికల్చర్ విభాగాలు సమన్వయంతో కలిసి పనిచేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సజావుగా నిర్వహించాలని సూచించారు, ఈసమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, డీఆర్‌డీవో మధుసూదన్‌రాజు, డీసీవో వెంకటేశ్వర్లు, డీఎస్ఓ ప్రేమ్‌కుమార్, సివిల్ సప్లై కృష్ణవేణి, వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, మార్కెటింగ్ శాఖ అధికారి, హార్టికల్చర్ ఏడి మరియాన్న, తొర్రూరు మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, తహసీల్దార్లు, ఏఈవోలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్‌పై దాడిని నిరసిస్తూ రెవెన్యూ ఉద్యోగుల ధర్నా..





నవతెలంగాణ-గార్ల:

వికారాబాద్ జిల్లా కలెక్టర్, ఇతర ఉద్యోగులపై దాడి చేసిన నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిప్యూటి తహశీల్దారు సుధాకర్ కోరారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతర ఉద్యోగస్తులపై జరిగిన దాడిని ఖండిస్తూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట రెవెన్యూ ఉద్యోగులు మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు పునరా వృతం కాకుండా ప్రభుత్వం పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ బి.రామకృష్ణ, రెవెన్యూ ఉద్యోగులు ప్రవీణ్, సౌందర్య, సిబ్బంది తదితరులు ఉన్నారు.

పెద్దవంగర:

జిల్లా మెజిస్ట్రేట్ గా అత్యున్నత పోస్టులో ఉన్న జిల్లా కలెక్టర్ పైన దాడి హేయమైన చర్య అని తహశీల్దార్ వీరగంటి మహేందర్ అన్నారు. కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులపై జరిగిన దాడిని ఖండిస్తూ, మంగళవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట రెవిన్యూ సిబ్బంది నల్ల బ్యాడ్జీ ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ భూక్యా లష్కర్, సీనియర్ అసిస్టెంట్ నరేంద్ర రాజు, జూనియర్ అసిస్టెంట్ శ్రీష, ఎస్‌కే.పర్వీన్, జమున, యాకుబ్‌పాషా, తరుణి, స్వరూప, యాకయ్య, మైబూబ్ పాషా, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు:

వికారాబాద్ జిల్లా లో భూసేకరణకు కొరకు రైతులతో సమావేశానికి వచ్చిన జిల్లా కలెక్టర్, రెవెన్యూ ఉద్యోగులపై జరిగిన సంఘటనకు నిరసనగా మంగళవారం గూడూరు మండలం తహసీల్దార్ కార్యాలయం నందు తహసీల్దార్ శ్వేతా ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ కోమల, గిరిధావర్లు మల్లయ్య, శభానాభాను, తెలంగాణ రికార్డ్ అసిస్టెంట్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బెజ్జం భరత్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ రమ, సమ్మయ్య, నారాయణ, సర్వేయర్ రాజు, రికార్డ్ అసిస్టెంట్ మహేష్, చరణ్ కార్యాలయ సిబ్బంది సమ్మయ్య, వీరస్వామి, నాగరాజు, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ శాఖలో వాహనాల వేలం

నవతెలంగాణ-గూడూరు

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ గూడూరు నందు వివిధ కేసులలో సీజ్ చేయబడిన వాహనాలకు వేలంపాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ భిక్షపతి తెలిపారు. మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారి కిరణ్ సమక్షంలో బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈవాహనాలు వివిధ కేసులలో అనగా నల్ల బెల్లం, నాటు సారాయి రవాణా కేసులలో పట్టుబడినటువంటి ఒక అశోక్ లేలాండ్ మినీ గూడ్స్, ఒక టాటా మాంజాకార్, మిగతా ద్విచక్ర వాహనాలు కలవని, వేలంలో పాల్గొనదలచిన వారు స్వతహాగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ గూడూరు నందు ఉంచబడినటువంటి వాహనాలను చూసి, బహిరంగ వేలంలో పాల్గొనాలని తెలిపారు.అలాగే అశోక్ లేలండ్ మినీ గూడ్స్ కి వేలంలో పాల్గొనే వారు రూ.50 వేలు, ద్విచక్ర వాహనాలకు వేలంలో పాల్గొనే వారు రూ.20 వేలు, ఈఎండీగా, ఒక్కొక్క వాహనానికి విడివిడిగా గురువారం ఉదయం 10 గంటల లోపు చెల్లించి వేలంలో పాల్గొనాలని తెలిపారు

విద్యార్థులకు సైబర్‌నేరాలపై అవగాహన



నవతెలంగాణ-మరిపెడ

ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశానుసారంగా అడిషనల్ ఎస్పీ చెన్నయ్య ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ ఎల్లంపేట హైస్కూల్ మహబూబాబాద్ నందు షీటీం, భరోసా, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ సైబర్‌నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో షీ టీం ఎస్సై సునంధ మాట్లాడుతూ బాలికల భద్రత షీ టీం లక్ష్యమని తెలిపారు. పాఠశాలలో కాని, బయట కానీ, ఎక్కడైనా ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురిచేసినా, వేధించి ఇబ్బంది కలిగించినా, ఇబ్బందికరంగా మాట్లాడినా తమకు ఫిర్యాదు చేయాలని, విద్యార్థినిలు చిన్న విషయాలకు ఆవేదనలకు గురికాకూడదన్నారు .మంచి ఆలోచనలతో చదువుకోవాలని సూచించారు. మహిళలపై కాని విద్యార్థినిలపై కానీ వేధింపులు జరిగినట్లయితే మా షీ టీం వాట్సాప్ నెంబర్ 8712656935 నాకు సమాచారం అందించాలని తెలిపారు. మహిళలు విద్యార్థినిలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి బెదిరింపులకు భయపడవద్దని భరోసా కల్పించారు. సైబర్ నేరాల బారిన పడినా అధైర్య పడకుండా వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్1930 ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈఅవగాహన కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు భాస్కర్‌రావు, అధ్యాపకులు, షీ టీం సిబ్బంది పార్వతి, రమేష్, మరిపెడ పోలీస్ స్టాఫ్ హెడ్ కానిస్టేబుల్ ఉమామహేశ్వర్‌రావు, కానిస్టేబుల్ రమేష్, శ్రీను, భరోసా సపోర్ట్ పర్సన్ బేబీ తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థులకు పతకాలు

నవతెలంగాణ-మహబూబాబాద్



హైదరాబాద్ లోని హస్తినాపురం భవిష్య ఇంటర్నేషనల్ స్కూల్ లో జరిగిన 2వ స్టేట్ లెవల్ కరాటే(ఉషు) చాంపియన్ షిప్ టోర్నమెంట్ లో మహబూబాబాద్ జిల్లాకు చెందిన వుషు సిస్టర్స్ అకాడమీ లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు తవులు క్రీడలో చిర్రగోని తేజ్‌ధీర్ దావుషు విభాగంలో బంగారు పతకం సాధించగా ఫ్లెక్సిబిల్ సాఫ్ట్ వేపన్ అంశంలో శ్రీరామ్ ఉదయశ్రీ వెండి పతకం, మదిహ ఫిర్‌దౌస్ సాంషౌ విభాగంలో వెండి పతకాలు సాధించారు. మొత్తం ఐదుగురు క్రీడాకారులు మహబూబాబాద్ జిల్లా నుండి పోటీలో పాల్గొనగా ముగ్గురు పతకాలు సాధించడం గమనార్హం.

గిరిజన జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి
గిరిజన జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామునాయక్

నవతెలంగాణ-తొర్రూరు



గిరిజన జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు కృషి చేయాలని ట్రైబల్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లావుడ్య రామునాయక్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు తేజావత్ రవినాయక్ లు అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ట్రైబల్ జర్నలిస్టు అసోసియేషన్ ముఖ్య సమావేశం జిల్లా కార్యదర్శి యాదగిరినాయక్ అధ్యక్షతన నిర్వహించారు. అనేక ఒత్తిళ్లను ఎదుర్కొంటూ వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వాలు గుర్తించి ఆదుకోవాలని కోరారు. నివేశన స్థలాలు, ఇళ్ల నిర్మాణం, హెల్త్‌కార్డుల వంటివి వెంటనే అందజేయాలని కోరారు. గత ప్రభుత్వం అందించిన హెల్త్ కార్డులు కూడ ఆస్పత్రుల్లో ఆమోదించడం లేదన్నారు. సమాజ అభివృద్ధిలో గిరిజన జర్నలిస్టులు కీలకంగా వ్యవహరిస్తున్నారని, అణగారిన వర్గాల గొంతుకను వినిపిస్తున్నారని స్పష్టం చేశారు. జర్నలిస్టులకు వృత్తి నైపుణ్యాలు పెంపొందించేందుకు అసోసియేషన్ కృషి చేస్తుందన్నారు. ఈసమావేశంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు జాటోతు బాలాజీనాయక్, డివిజన్ ఉపాధ్యక్షులు గుగులోత్ రవినాయక్, నాయకులు లింగా నాయక్, రాజేందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..

నవతెలంగాణ-ఇనుగుర్తి



ఇనుగుర్తి మండలం లో పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ ఆదేశానుసారం ఇనుగుర్తి టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాతర బోయిన సతీష్ రూ.56 వేలు గంజి వసంత రూ.33 వేల చెక్కులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిన్నాలకట్టయ్య, టౌన్ ఉపాధ్యక్షుడు దేవులపల్లి వెంకన్న, కుంచాల రమేష్, కొంతం రాములు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి
టీజీవో జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ రఫీ

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని టీజీవో జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ రఫీ కోరారు. నూతనంగా ఎన్నికైన మహబూబాబాద్ జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం కార్యవర్గం మంగళవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్‌కేకన్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా అటవీ శాఖ అధికారి బత్తుల విశాల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.మురళీధర్, జిల్లా ట్రెజరీ అధికారి సత్యనారాయణ, జిల్లా వెటర్నరీ అధికారి డాక్టర్ కిరణ్‌కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారి కష్ణవేణిలను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి శాలువాతో సన్మానించారు. జరిగింది. ఈకార్యక్రమంలో టీజీఓ కార్యదర్శి కొప్పు ప్రసాద్, ఉపాధ్యక్షులు వేముల సురేష్, హరిప్రసాద్, ట్రెజరర్ డాక్టర్ బి.రాజశేఖర్, జాయింట్ సెక్రెటరీ డాక్టర్ నరేష్, సదానందం, ఆర్గనైజింగ్ సెక్రటరీ సోమ్లా, పబ్లిసిటీ సెక్రటరీ పి.రాజేంద్రప్రసాద్. ఆఫీస్ సెక్రటరీ గణేష్, ఈసి మెంబర్స్ శ్రీనివాస్, అప్సర్ పాషా, మీర్జా బేగ్, వీరన్న జోత్స్న తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి

నవతెలంగాణ-గార్ల:

విద్యుత్ ఘాతంతో పాడి గేదె మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది. మండల కేంద్రంలోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన బాధిత రైతు ప్రేమ్ తెలిపిన వివరాల ప్రకారం స్థానిక ప్రభుత్వ హస్పటల్ వెనుక భాగంలో పాడి గేదే మేతకు వెళ్లగా సమీపంలో ఉన్న ట్రాన్స్‌పార్మర్‌కు తగిలి అక్కడి కక్కడే మృతి చెందిందని తెలిపారు. పాడిగేదె విలువ రూ.70 వేలకు పైగా ఉంటుందని, ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.

ఓటు హక్కు ప్రాముఖ్యత తెలుసుకోవాలి

నవతెలంగాణ-మరిపెడ



భావి భారత పౌరులుగా ఎదిగే విద్యార్థులు ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలుసుకోవాలని సెయింట్ అగస్టీన్స్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని సిస్టర్ ధీన అన్నారు. మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మరిపెడ మండలంలోని సెయింట్ అగస్టీన్స్ పాఠశాల విద్యార్థులకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించి విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఓటు హక్కు వినియోగంపై చైతన్యం కల్పించేందుకు సెయింట్ అగస్టీన్స్ పాఠశాల నుంచి మరిపెడ కార్గిల్ సెంటర్ వరకు విద్యార్థుల ప్రదర్శన కొనసాగింది. ఈ క్రమంలో కార్గిల్ సెంటర్‌లో విద్యార్థులు నృత్య ప్రదర్శన చేశారు. ప్లకార్డులతో ఓటు హక్కు వినియోగం, యువతకు చైతన్యం కలిగించే నినాదాలు రాశారు. రహదారి వెంట నినాదాలు చేస్తూ ముందుకు కదిలారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సిస్టర్ ధీన మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు మూలాధారమని, ఓటు హక్కు వినియోగంపై ప్రభుత్వాలు నిలబడతాయన్నారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూల స్తంభమని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని వివరించారు. ర్యాలీ విజయవంతం చేయడానికి సహకరించిన పోలీసు సిబ్బ ందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయిని సిస్టర్ ఫ్రాన్సీ, ఉపాధ్యాయులు నిబిన్, జపమాల, పూజ ధనమ్మ షాహిదా, విజయ, రవి, సుమన్, బోధనేతర సిబ్బంది రాజు, శ్రీను పాఠశాల విద్యార్థి సంఘం అధ్యక్షుడు చరణ్, శ్రీజ, పలువురు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఓటర్ పోలింగ్‌పై అవగాహన

నవతెలంగాణ-కొత్తగూడ

ఓటర్ అవగాహన కార్యక్రమంలో భాగంగా డీఈఓ ఆదేశానుసారంతో స్థానిక ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ మోడల్ స్పోర్ట్స్ స్కూల్ బాలుర నందు ఓటర్ అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులందరూ ఓటర్స్ గానూ కొందరు పోలీస్ గార్డ్స్‌గానూ, కొందరు ప్రెసిడింగ్ ఆఫీసర్స్, పోలింగ్ ఆఫీసర్స్, పోలింగ్ ఏజెంట్లు అందరూ వాళ్ల వాళ్ల బాధ్యతలు నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని స్థానిక ఏటిడిఓ భాస్కర్ పరిశీలించారు. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.సారయ్య కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓట్లపై అవగాహన కలిగి ఉండాలని, రహస్య ఓటింగ్ విధానం యొక్క ప్రాముఖ్యతను గూర్చి వివరించారు. ఈకార్యక్రమాన్ని దిగ్విజయం చేయుట కోసం పాఠశాల వార్డెన్ జంపయ్య, ఉపాధ్యాయులు రేగా పాపయ్య, వాసం వీరస్వామి, వెంకటయ్య, సుబ్బారావు, సరస్వతి, రాజమ్మ, దేవేందర్, మంగీలాల్, ప్రభాకర్, సీతమ్మ కొమ్మక్క, విజయలక్ష్మి, విజయ, స్వరూపలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఓటు హక్కుపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-బయ్యారం:

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం ఓటుహక్కు పై అవగాహన సదస్సునిర్వహించారు. ఈకార్యక్రమంలో కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ కుమార్‌స్వామి మాట్లాడుతూ ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలి, ఓటరుగా మనం చేయాల్సిన కర్తవ్యం ఏమిటి, దాని ప్రాముఖ్యత గురించి విద్యార్థినివిద్యార్థులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో కె.సంతోష్, అధ్యాపకులు, విద్యార్థినివిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్‌గా ఐలయ్య ఎన్నిక

నవతెలంగాణ-పెద్దవంగర:

టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్‌గా సోమారపు ఐలయ్య, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శిగా పెండ్లి రవీందర్‌రెడ్డిలు ఎన్నికైనట్లు ఆసంఘం మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్ తెలిపారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఐలయ్య 25 ఏళ్లుగా మండల, జిల్లా స్థాయి నాయకత్వంలో పనిచేస్తూ సంఘం బలోపేతానికి విశేష సేవలు అందించారని తెలిపారు. ఆయనతో పాటు రవీందర్‌రెడ్డి అందించిన సేవలను గుర్తించిన సంఘం వారికి సముచిత స్థానం కల్పించిందన్నారు. ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు. రాష్ట్ర, జిల్లా కమిటీలో పెద్దవంగర మండలానికి అవకాశం కల్పించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా కిషన్ నాయక్ ఎన్నిక

నవతెలంగాణ-బయ్యారం:

టీపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా సంఘం ఎన్నికల్లో మండల కేంద్రానికి చెందిన గుగులోత్ కిషన్ నాయక్‌ను జిల్లా కార్యదర్శిగా ఎన్నిక చేసినట్లు ఆయన తెలిపారు. ఈఎన్నిక పట్ల మండలంలోని పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు ఉపేందర్, గోవర్ధన్, సుధాకర్, శ్రీలత, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-తొర్రూరు

వికారాబాద్‌జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ రెవెన్యూ సిబ్బందిపై జరిగీన దాడికి బాధ్యులైన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని తొర్రూర్ రెవెన్యూ సిబ్బంది కోరారు. దాడికి నిరసనగా మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ నరసయ్య, వీఆర్ఏలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జీపీ వర్కర్ చరణ్‌కు న్యాయం చేయాలి

నవతెలంగాణ-తొర్రూరు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలోని చింతల తండాలో చరణ్ అనే మల్టీపర్స్ పర్పస్ వర్కర్ విధి నిర్వహణలో ఉండగా 11 కేవీ కరెంట్ వైర్ తగిలి మరణించడం జరిగిందని ఆ కుటుంబానికి తగు న్యాయం చేసి ఆదుకోవాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం తొర్రూరులో జరిగిన గ్రామపంచాయతీ వర్కర్స్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై రవి ప్రసంగించారు. చింతల తండాలో మరణించిన చరణ్‌కు రాష్ట్ర ప్రభుత్వం రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇచ్చి రూ.10 లక్షలు ఇన్సూరెన్స్ ద్వారా సహాయం చేసి ఆ కుటుంబానికి ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు పాడియా బీకు, మండల అధ్యక్షులు గుండాల సోమనర్సయ్య, మండల కార్యదర్శి బుచ్చిలింగం, కోశాధికారి తండా లింగమూర్తి, మండల నాయకులు యాకయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.